# క్రాంతి

## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| 5 రాష్ట్రాలఎన్నికలు ......... | 7 |
| కేంద్ర బడ్జెట్ ......... | 11 |
| మార్చి 8 ......... | 15 |
| పి.ఎఫ్.ఎల్.పి ఇంటర్వ్యూ ......... | 19 |
| ఫిలిప్పైన్స్‌కు సంఘీభావం ......... | 22 |
| సెంటర్-అర్ధభూస్వామ్యం ......... | 24 |
| ఐ.సి.ఎస్.పి.డబ్ల్యు.ఐ నివేదిక ......... | 31 |
| మధ్య రీజియన్ రిపోర్టు ......... | 38 |



సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి, తెలంగాణ,ఎ.ఓ.బి కమిటీల అధికార పత్రిక

సంపుటి: 47 సంచిక: 1 జనవరి - మార్చి 2022 వెల: పది రూపాయలు


# యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడమే కార్మికవర్గ కర్తవ్యం

## 'నయా జారు- నయా నాజీ' లను ఓడించి

## కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపనకై నడుం బిగించండి

## ప్రపంచ సోషలిస్టు విప్లవానికి దారులు సుగమం చేద్దాం

గడచిన కొద్ది మాసాలుగా సామ్రాజ్యవాది, ప్రపంచ ప్రజల నంబర్ వన్ శత్రువు అమెరికా, దాని అదుపు ఆజ్ఞాలలో నడుచుకునే పశ్చిమ సామ్రాజ్యవాదులు వారి నాటో సైన్యం మరియు సామ్రాజ్యవాద రష్యా మధ్య తీవ్రమవుతున్న ఉద్రిక్తలు ఎట్టకేలకు యుద్ధం రూపంలో బద్దలైనాయి. యుద్ధ పిపాసి అమెరికా రష్యాతో గతంలో కుదుర్చుకున్న పలు ఒప్పందాలను బుట్టదాఖలా చేసూ




ఉక్రెయిన్ పై రష్యా దాడి - కీవ్‌లో భీతావహ దృశ్యాలు

తన నాటోను రష్యా అంచుల వరకు విస్తరించి ఉక్రెయిన్‌ను ఈయూలో, నాటోలో సభ్యదేశంగా చేర్చుకునే ప్రక్రియను వేగవంతం చేసి పథకం ప్రకారం ఉద్రిక్తతలకు తెర లేపింది. పర్యవసానంగా, నయా జారు రష్యా తాను మాత్రమే కేవలం 24 గంటల ముందు మాత్రమే గుర్తించిన జాతి రాజ్యాల రక్షణ పేరుతో, ఉక్రెయిన్ పై 'స్పెషల్ మిలిటరీ ఆపరేషన్' (దురాక్రమణ యుద్ధం) ప్రారంభించింది.

భూ, జల, వాయు సేనల్ని వినియోగించి ఒకేసారి ముప్పేట దాడి చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరం పై హెలీకాప్టర్లు బాంబులు కురిపిస్తున్నాయి. 11 నగరాలు, 11 ఎయిర్ బేసుల్లో మొత్తం 83 రక్షణ సంస్థలు ధ్వంసం అయ్యాయి. రాజధాని కీవ్, చెర్నోబిల్ అణుకేంద్రం రష్యా స్వాధీనంలోకి వెళ్ళాయి. రష్యా చేసిన దాడిలో ఉక్రెయిన్ మౌలిక ఉపాధి రంగం, ముఖ్యంగా రక్షణ సంస్థలు పెద్దఎత్తున ధ్వంసం అయ్యాయి. మొదటి దాడిలోనే వందల మంది ఉక్రేనియన్ పౌరులు, కొద్ది మంది రష్యన్లూ చనిపోయారు. ఉక్రెయిన్ వీధుల్లో అమెరికా అందించిన ఆయుధాలు ధరించిన ప్రజలు వీధి పోరాటాలు చేస్తున్నారు. యుద్ధం వద్దంటూ రష్యాలో, యూరప్ నగరాలలో, ప్రపంచమంతటా ప్రజలు ప్రదర్శనలు చేస్తున్నారు. రష్యాలో యుద్ధానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నవారిని వేలాది మందిని అరెస్టులు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికి 35 లక్షలకు పైగా ఉక్రేయిన్ పౌరులు నిర్వాశితులు అయ్యారు. ఉక్రెయిన్ ప్రభుత్వం పురుషులు దేశం విడిచి వెళ్ళ వద్దని ఆంక్షలు విధించింది. ప్రజలకు నాటో దేశాలు సరఫరా చేసిన ఆయుధాలు ఇచ్చి అందరినీ యుద్ధంలోకి దింపుతోంది. అమెరికా, జర్మనీలు ఇచ్చిన ఆయుధాలతో, ప్రోత్సాహంతో ఉక్రెయిన్ రష్యా సైన్యాలతో తలపడుతోంది. దేశంలో ఆహారం, నీటి కొరత కారణంగా ప్రజలు మృత్యువాత పడుతున్నారు. ఉక్రెయిన్‌పై జరుపుతున్న యుద్ధం ఉక్రెయిన్ దేశాన్ని అన్ని విధాల విధ్వంసం వైపు నెడుతుంటే ఉక్రెయిన్ పాలకులు (నయా నాజీలు) అమెరికా సహ పశ్చిమ సామ్రాజ్యవాదుల నుండి మరిన్ని యుద్ధ టాంకులను, ఆధునిక ఆయుధాలను, అందించాలంటూ రష్యాపై ఆంక్షలను తీవ్రం చేయాలంటూ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన చివరి ఉపన్యాసం 7 మార్చ్ నాడు కోరాడు. మరోవైపు తమ బలగాలను రంగంలోకి దింపమంటూనే అమెరికా అదనంగా వేలాది సైనికులను రష్యా సరిహద్దులలోకి పంపుతూ రష్యాను రెచ్చగొడుతూ ఆంక్షలను ఏనాటికానాడు మరింత తీవ్రతరం, కఠినతరం చేస్తూ రష్యా ప్రజలను పరీక్షకు పెడుతున్నారు.

అమెరికా నుండి జావలిన్ యాంటీ టాంక్ మిస్సైల్స్, స్టింగర్ యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ మిస్సైల్స్, ఎం-141 సింగిల్ షాట్ షోల్డర్ లాంచెడ్ రాకెట్స్, ఎం-500 షాట్ గన్స్, ఎంకె-19 గ్రెనేడ్ లాంచర్స్, ఎం-134 మినీ గన్స్ మొత్తం 20 కోట్ల డాలర్ల విలువ చేసే ఆయుధాలు చాలా ముందుగానే ఉక్రెయిన్‌కు చేరాయి. బ్రిటన్ షార్ట్ రేంజి యాంటీ టాంక్ మిస్సైల్స్‌ను సరఫరా చేయటంతో పాటు శిక్షణ యివ్వడానికి సిబ్బందిని కూడా పంపింది. డెన్మార్క్, స్పెయిన్, ఫ్రాన్స్, నెదర్‌లాండ్స్ సహా నాటో సభ్య దేశాలు యుద్ధ విమానాలను, యుద్ధ నౌకలను పంపాయి. మిలటరీ షిప్‌లు, జెట్ విమానాలు, ఎఫ్-16 ఫైటర్స్, ఎఫ్-35 ఫైటర్స్, విరివిగా సైనిక సామగ్రి సరఫరా చేసారు. ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా పోలాండ్‌కు, జర్మనీ రుమేనియాకు సైన్యాలను పంపాయి. ఉక్రెయిన్‌కు వున్న 2 లక్షల 50 వేల సైనికులతో పాటు ఉక్రెయిన్ ప్రజలు నాటో దేశాలు యిచ్చిన ఆయుధాలతో రష్యన్ దురాక్రమణదారులతో తలపడుతున్నారు.

ఉక్రెయిన్ పై రష్యా దాడి మొదలైన వెంటనే ప్రపంచ క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారల్‌కు రూ. 150 పెరిగాయి. యుద్ధ పరిస్థితుల్లో మరింతగా పెరుగుతాయి. ఈ కారణంగా ప్రపంచ దేశాలన్నింటిలోనూ పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లతో పాటు అన్ని సరుకుల ధరలు పెరిగాయి. ప్రపంచమంతా స్టాక్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. ఉక్రెయిన్‌లో చిక్కుకుని పోయిన విదేశీయుల సమస్య యుద్ధం పట్ల ఆయా దేశాల వైఖరిని బట్టి కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో వివిధ దేశాల కరెన్సీ విలువలు (డాలర్‌తో మారకపు విలువ) తలకిందులవుతున్నాయి. రష్యన్ రూబుల్ విలువ ఘోరంగా పతనమైంది. ఎగుమతి, దిగుమతుల్లో అస్థవ్యస్థత నెలకొంటున్నది.

రష్యాపై ఆంక్షలు విధిస్తూ అమెరికా, నాటో దేశాలు వ్యూహాత్మక పథకాలు రూపొందిస్తున్నాయి. జీ-7 దేశాలు సమావేశం జరిపి రష్యాను ఆర్థికంగా దిగ్బంధించడానికి మరిన్ని ఆంక్షలు విధించేందుకు పూనుకున్నాయి. ఆయా దేశాల బ్యాంకుల్లో రష్యాకి చెందిన సంపదలను స్థంభింపజేస్తున్నారు. సహజవాయువు, పెట్రోల్ పైపు లైన్(నార్డ్ స్ట్రీమ్-2) ను జర్మనీ నిలిపివేసింది.

ఐక్యరాజ్య సమితి అత్యవసర సమావేశం నిర్వహించి ఉక్రెయిన్ పై రష్యా దాడిని నిలిపివేయాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీన్ని రష్యా వీటో చేయగా చైనా, భారత్, యునైటెట్ అరబ్ ఎమిరేట్స్ (యు.ఎ.ఇ) మూడు దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఉక్రెయిన్ పై రష్యా దాడి చేసిన తర్వాత కూడా దాన్ని ఖండించకుండా చర్చల ద్వారా సమస్యని పరిష్కరించాలని సూచన చేయటం భారత దేశ ద్వంద్వ వైఖరిని వెల్లడిచేస్తుంది.

**నేటి ఉక్రెయిన్ సంక్షోభానికి దారి తీసిన పరిస్థితులు**

యూరప్ దేశాల్లో ఉక్రెయిన్ భూ విస్తీర్ణం రీత్యా రష్యా తరువాత రెండవ పెద్దదేశం. జనాభా రీత్యా 4 కోట్ల 36 లక్షలుతో 8వ దేశంగా వుంది. దీనికి బెలారస్, మాల్‌డొవా, హంగేరీ, స్లోవేకియా, పోలెండ్, రుమేనియాలు సరిహద్దులుగా వున్నాయి. మిగిలిన యురప్ దేశాలతో పాటు టర్కీతో నల్ల సముద్ర తీరం ద్వారా సరిహద్దుల్ని కలిగి వుంది. ఉక్రెయిన్‌లో వున్న 77% ప్రజలు ఉక్రెయిన్ జాతి మూలాలను కలిగి వున్నారు. తూర్పు ప్రాంతాల్లో వున్న 17% ప్రజలు రష్యన్ జాతి మూలాలకు చెందినవారు. 1917 జూన్ 23న ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా అవతరించడంతో పాటు 1922లో ఏర్పడిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ సోవియట్ రిపబ్లిక్స్

(యు.ఎస్.ఎస్.ఆర్)లో సంస్థాపక సభ్యురాలయ్యింది. ఉక్రెయిన్ దేశం ఖనిజాలు, సహజ వనరులతో సంపన్నమైనది. ప్రధానంగా యురేనియం, బొగ్గు, ఇనుప ఖనిజము, సహజ వాయువు, మాంగనీస్, ఉప్పు, చమురు, గంధకం, కలప, పాదరసం విరివిగా లభ్యం అవుతాయి. సోవియట్ యూనియన్‌లో భాగమైన ఉక్రెయిన్ 1991లో 'సోవియట్ యూనియన్' విచ్ఛిన్నమై అందులోని 15 రిపబ్లిక్‌లు స్వతంత్ర దేశాలుగా విడిపోయిన నేపథ్యంలో ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా అవతరించింది. సోవియట్ యూనియన్‌లో వున్న రష్యా, బెలారస్, ఉక్రెయిన్ మూడుపెద్ద రిపబ్లిక్‌లు స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి. మరి కొన్ని (8) రిపబ్లిక్‌లు కూడా స్వంతంత్ర్యాన్ని ప్రకటించుకుని కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ (సీ.ఐ.ఎస్)ని ఏర్పరుచుకున్నాయి. రివిజనిస్టు కృశ్చేవ్ పాలనా కాలంలో రష్యాకి చెందిన క్రిమియాను ఉక్రెయిన్‌లో కలిపారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్)ను కాదని రష్యాకి అనుకూలంగా వ్యవహరించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు విక్టర్ ఎన్‌కోవిచ్‌కి వ్యతిరేకంగా 2014లో అమెరికా ఉక్రెయిన్‌లోని నాజీ శక్తుల సహకారంతో తిరుగుబాటు చేయించి అతన్ని అధికారం నుండి తొలగించింది. ప్రజలపై పెనుభారాన్ని మోపే సంస్కరణలను అతడు వ్యతిరేకించడమే కాకుండా ఐఎమ్ఎఫ్‌తో చర్చలు నిలిపి వేసాడు. 2014లో ఉక్రెయిన్ అధ్యక్షుడు విక్టర్, యూరప్‌తో సంబంధాలు తెంచుకుని రష్యాతో సంబంధాలను బలపరుచుకోవాలనడంతో దేశంలో అంతర్యుద్ధం ప్రారంభమైంది. దానితో విక్టర్ పదవి నుండి వైదొలగాల్సి వచ్చింది. ఆగ్రహించిన అమెరికా తనకి అనుకూలమైన జెలెన్స్కీతో ఉక్రెయిన్‌లో ప్రభుత్వాన్ని ఏర్పరించింది. ఐఎమ్ఎఫ్ 27 బిలియన్ డాలర్ల రుణాన్ని యిచ్చి ఆ దేశాన్ని తన గుప్పిట పెట్టుకుంది.

సామ్రాజ్యవాది అమెరికా దుందుడుకు చర్యలతో గంగవెర్రులెత్తిన రష్యా తన రక్షణ సాకుతో 2014లోనే క్రిమియాపై దాడి చేసి ఆక్రమించుకుంది. ఈ దురాక్రమణ దాడి ఫలితంగా ప్రజ్వరిల్లిన హింసాకాండతో రష్యా పై ఉక్రెయిన్ ప్రజలలో గూడుకట్టుకొని వున్న వ్యతిరేకత మరింత పెరిగింది. ఈయూ దేశాల పట్ల మొగ్గు పెరిగి 2024లో యూరోపియన్ యూనియన్ (ఈయూ)లో చేరడానికి (సభ్యత్వానికి) ధరఖాస్తూ చేసుకుంటామని ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. అలాగే నాటోలో చేరాలనే కోరికనూ వ్యక్తం చేసింది. ఉక్రెయిన్ నాటోలో చేరితే రష్యాకు పెను ప్రమాదం పొంచి వుంటుందనీ సహజంగానే రష్యా బెంబేలు పడుతోంది.

రష్యాని వ్యతిరేకించే అమెరికా అనుకూల పశ్చిమ దేశాలు, వాటికి వంత పాడే కుబేరుల మీడియా తూర్పు ఉక్రెయిన్‌లో రష్యన్ జాతి మూలాలు వున్న ప్రజలపై జరిగిన మానవ హక్కుల హననాన్ని అణచిపెట్టాయి. పశ్చిమ ఉక్రెయిన్ నిరంతరము రాజకీయంగా ఆధిక్యతను చాటుకుంటూ జాతి నిర్మూలనకు ఒడిగడుతుండడం, 2014లో తూర్పు ఉక్రెయిన్ భూభాగంలోని అధికశాతం (60%) రష్యన్లు వున్న ప్రాంతాలను డొనెట్స్క్, లుగాన్స్క్‌లను అటానమస్ ప్రాంతాలుగా గుర్తించినప్పటికీ దానిని ఆచరణలో బుట్టదాఖలా చేస్తుండడం, వరుస దాడుల ఫలితంగా ఆ ప్రాంతాలు మాస్కో మద్దతుతో ఉక్రెయిన్ నుండి విడిపోతామనడం తెలిసిందే.

**రష్యాని చుట్టుముట్టుతున్న నాటో**

నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) 1949 ఏప్రిల్ 4న వాషింగ్టన్ డీ.సీ.లో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నాయకత్వంలో పశ్చిమ యూరప్ దేశాలైన బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, ఐస్‌లాండ్, ఇటలీ, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, యునైటెడ్ కింగ్‌డమ్‌లతో కలిపి మొత్తం 12 సంస్థాపక సభ్య దేశాలు సోవియట్ కూటమికి వ్యతిరేకంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కమ్యూనిస్టు ప్రమాద బూచీతో ఈ సైనిక కూటమిని ఏర్పాటు చేసుకున్నాయి. దీనితో అనివార్యంగా యూఎస్ఎస్ఆర్ నాయకత్వంతో వార్సా కూటమి ఏర్పడింది. 1991లో 'సోవియట్ యూనియన్' విచ్ఛిన్నమైన తరువాత, వార్సా కూటమికి కాలం చెల్లిపోవడంతో ప్రచ్ఛన్న యుద్ధ వాతారణం సద్దుమణిగినప్పటికీ తమ ప్రపంచాధిపత్యానికి అగ్రరాజ్యం అమెరికా నాటో వునికిలో వుండడం అనివార్యమని తేల్చి చెప్పింది. 1991లో రష్యా అధ్యక్షుడు గోర్బచేవ్ నాయకత్వంలో నాటోతో జరిపిన చర్చలలో భాగంగా తీసుకున్న నిర్ణయాలలో రష్యా బలహీనపడిందనీ **"నాటో బలగాలు తూర్పు వైపుగా విస్తరించకూడదు"** అన్నదే అత్యంత కీలకమైనది. దీనికి నాటో ఆమోదం తెలిపింది. కానీ దానికి నాటో ఏనాడూ కట్టుబడి లేదు. 1997లోనే గత వార్సా కూటమికి చెందిన హంగరి, చెక్ రిపబ్లిక్, పోలెండ్ మూడు దేశాలను నాటోలో చేరడానికి చర్చలకి రమ్మని అమెరికా తన వ్యూహంలో భాగంగానే ఆహ్వానించి నిప్పుల కుంపటి రాజేసింది. దానితో అవి మూడూ నాటోలో చేరాయి. తరువాత రుమేనియాని కూడా కలుపుకుంది. ఒకప్పుడు సోవియట్ యూనియన్‌లో భాగమైన మరికొన్ని దేశాలు, గతంలో రష్యాతో కలిసివున్న ఇతర దేశాలు కూడా నాటోలో చేరడంతో అది అమెరికా నాయకత్వంలోని 30 దేశాల సైనికి కూటమిగా అవతరించింది. ఇది సామ్రాజ్యవాద అమెరికా ప్రపంచాధిపత్య వ్యూహానికి కీలకమైనది. ఇటీవలే అఫ్ఘనిస్తాన్ నుండి తన సైన్యాలను ఉపసంహరించుకునే వరకు ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, ఉగ్రవాద నిర్మూలన పేర్లతో అమెరికా జరుపుతు వచ్చిన అన్ని దురాక్రమణ యుద్ధాలలో దీని పాత్ర కీలకమైనది.

ఉక్రెయిన్ నాటోలో చేరితే మాస్కోకు 500కి.మీ వరకు నాటో బలం విస్తరిస్తుంది. అమెరికా క్షిపణులను ఉక్రెయిన్‌లో మోహరిస్తే రష్యాకు అత్యంత ప్రమాదం. దీనితో రష్యాకు నల్లసముద్రం మీద ఉన్న ఆధిపత్యానికి గండిపడుతుంది. అమెరికా ఇప్పటికే ఉక్రెయిన్ సైన్యాలకు శిక్షణ, ఆయుధాలతోపాటు నాటో సైన్యాలను వివిధరూపాలలో అందిస్తూనే ఉంది.

ఉక్రెయిన్‌లోని తూర్పు రీజియన్‌లో రష్యా జాతి ప్రజలు అధిక సంఖ్యలో వున్నారు. వీరు స్వతంత్ర ప్రాంతాలుగా గుర్తింపు కోసం సాయుధ తిరుగుబాట్లు చేస్తున్నారు. వీరిపై ఉక్రెయిన్ సైన్యం అణచివేత చర్యలు చేపడుతున్నది. రష్యా సహాయంతో వీరు ఉ

క్రెయిన్ సైన్యాలను తిప్పి కొడుతున్నారు. 2014లో ఉక్రెయిన్ ఈ సైన్యాలను వెనక్కి నెట్టింది. దీనిపై ఇరు వర్గాల మధ్య బెలారస్‌లోని మిన్స్క్‌లో ఒక ఒప్పందం కుదిరింది. ఉక్రెయిన్ మిన్స్క్ ఒప్పందాన్ని అమలు చేయకుండా మళ్లీ ఆ ప్రాంతాలపై దాడి చేయడంతో తిరుగుబాటు దారులు ఉక్రెయిన్ సైన్యాలను ఓడించారు. దీంతో ఫ్రాన్స్, జర్మనీలు కలుగజేసుకుని రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య మిన్స్క్-2 ఒప్పందాన్ని కుదిర్చాయి. డొనెట్స్క్, లుగాన్స్క్‌లను అటానమస్ రీజియన్‌లుగా గుర్తిస్తూ, వారికి అక్కడ స్వయం పాలన ఏర్పరచుకునే అధికారాన్ని కల్పిస్తూ మిన్స్క్-2 ఒప్పందం జరిగింది. అయితే నాటో దేశాల సహాయంతో ఉక్రెయిన్ ఈ ప్రాంతాల స్వయం ప్రతిపత్తిని అడ్డుకోవటం పరిపాటైంది. మరోవైపు నాటోలో చేరాలని ఉక్రెయిన్ నిర్ణయించుకుంది. దీంతో ప్రస్తుత యుద్ధం ప్రారంభమయ్యింది.

డొన్‌బాస్ ప్రాంతంలో కాల్పుల విరమణ, మిన్స్క్-2 ఒప్పందం (2014-15) జరిగినప్పటి నుండి అనేక ఉల్లంఘనలు జరిగాయి. అ ఒక్క సం॥లోనే 8,000ల సార్లు ఉల్లంఘనలు జరిగాయని ఎక్కువగా ఉక్రెయిన్ వైపు నుండి జరిగాయని నియంత్రణ సంస్థలు చెబుతున్నాయి. అమెరికా మిలటరీ నిపుణులు యిచ్చిన సలహాలు, ఆయుధాలతో డొనెట్స్క్, లుగాన్స్క్ ప్రాంతాల పై నిరంతరాయంగా దాడులు జరిగాయి. అమెరికా తన వ్యూహం ప్రకారమే ప్రపంచంలో జరుగుతున్న భూ-రాజకీయ సమీకరణల నేపథ్యంతో రష్యాను చుట్టుముట్టడమే ప్రస్తుత లక్ష్యంగా పెట్టుకుంది. ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోవడం, అందులో భాగంగానే యూరప్ దేశాలు రష్యాతో చేసుకున్న ఒప్పందాలను (గ్యాస్ పైపు లైన్‌తో సహా) రద్దు చేయాలని వాటిని ఒత్తిడి చేయడం అమెరికా తన వ్యూహాన్ననుసరించి చేపడుతున్న ఇతర చర్యలు.

రష్యా అనేక సార్లు మిన్స్క్-2 ఒప్పందాన్ని అమలు చేయాలని, తిరిగి చర్చలు జరిపి కొత్త రక్షణ ఒప్పందాలు ఏర్పాటు చేసుకోవాలని ఐక్య రాజ్య సమితిలోనూ అమెరికా, యూరప్ దేశాలను డిమాండ్ చేసినప్పటికి ఫలితం లేకపోయింది. 2021 డిసెంబర్ నుండి రష్యా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక బలగాలను మొహరిస్తూ ప్రత్యక్షంగానే చర్చలకు ప్రతిపాదన చేసింది. అమెరికా ప్రోద్బలంతో ఉక్రెయిన్ ప్రభుత్వం చర్చల ప్రతిపాదనను నిర్లక్ష్యం చేసి డొన్‌బాస్ ప్రాంతంపై దాడులు ముమ్మరం చేసింది.

2022 ఫిబ్రవరి 21న డొనెట్స్క్, లుగాన్స్క్‌లలో పౌర నిర్మాణాలు- పవర్ ప్లాంట్‌లు, నీటి వ్యవస్థలు, స్కూల్ బిల్డింగ్‌ల పైన 1500ల ఆర్టిలరీ ఫైరింగ్స్ జరిపాయి. ఈ రకమైన చర్యల కారణంగా 8 సం॥ల కాలంలో 14,000 మంది రష్యన్ జాతి ప్రజలు చనిపోయారు. రష్యన్‌ల జనాభా ఘర్షణల కారణంగా గత ఎనిమిదేళ్లలో 22 శాతం నుండి 17శాతానికి తగ్గిపోయింది. ఈ రకమైన చర్యలు డొనెట్స్క్, లుగాన్స్క్ ప్రాంతాలు ఉక్రెయిన్ నుండి విడిపోవడానికి, రష్యా గుర్తింపు పొందడానికి నెట్టబడ్డాయి. ఫిబ్రవరి 22న రష్యా వాటిని ప్రజా రిపబ్లిక్‌లుగా గుర్తించి వెంటనే ఉక్రెయిన్ దాడులను ఎదుర్కోడానికి శాంతి పరిరక్షణ దళాలను పంపింది. దాంతో పాటు 'స్పెషల్ మిలటరీ ఆపరేషన్' ప్రారంభించింది. విడిపోయే హక్కుతో సహ జాతుల స్వయం నిర్ణయాధికారం కోసం పోరాడుతున్న ప్రజా రిపబ్లిక్‌ల రక్షణ కోసమే తన స్పెషల్ మిలటరీ ఆపరేషన్ అని చెప్పినప్పటికీ సామ్రాజ్యవాద రష్యాకు తన వ్యూహాత్మక ప్రయోజనాలే ప్రధానం.

శాంతి పరిరక్షణ పేరుతో 1970లో అగ్రరాజ్య అధిపత్య పోటీలో భాగంగా 'సోవియట్ యూనియన్' అఫ్ఘానిస్తాన్‌పై దురాక్రమణ దాడికి పాల్పడింది. 2వ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా వియత్నాం, ఇరాక్ లాంటి అనేక దేశాల పై దురాక్రమణ యుద్ధాలు చేసింది. సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాల్లో యిప్పటికే 3 కోట్లకు పైగా మంది ప్రజలు చనిపోయారు. శాంతి, ప్రజాస్వామ్యంల పరిరక్షణ, ఉగ్రవాద నిర్మూలన సామ్రాజ్యవాదుల దురాక్రమణ యుద్ధాలలో అలవాటైన పర్యాయవాచకాలు. ఉక్రెయిన్‌లో నెలకొన్న సంక్షోభాన్ని పరిశీలించినట్లయితే బహు ధృవ సామ్రాజ్యవాద ప్రపంచ పునర్విభజనకు పావులు కదుపుతూ వ్యూహాత్మకంగా బలగాలను మొహరిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం అందులో భాగమే. ఉక్రెయిన్ తమ చేతిలో వుంటే రష్యా రక్షణ పరిధి పెరుగుతుంది. అదే నాటో చేతుల్లోకి వెళితే రష్యా పై దాడి చేసి దెబ్బతీయడానికి అమెరికాకు వుపయోగపడుతుంది. ఉక్రెయిన్ సంక్షోభ అంతిమ పరిష్కారాలు స్పష్టమే. ఆయుధాల వ్యాపార పందేరంలో అపార లాభాలు గడించడం, ప్రపంచ మార్కెట్ పై కంట్రోల్ సాధించడం, రష్యాని ఒంటరిని చేసి యూరప్‌ను మొత్తాన్ని తన గుప్పిట పెట్టుకోవడం ద్వారా అమెరికా చైనాను నియంత్రిస్తూ ఆర్థికంగా, రాజకీయంగా ప్రపంచ నెం.1 స్థానాన్ని కాపాడుకోవడం చేస్తున్నది.

అమెరికా, నాటో సామ్రాజ్యవాద దేశాల అనుకూల ఉక్రెయిన్ ప్రభుత్వం డొన్‌బాస్ ప్రాంత ప్రజల పై చేసే జాత్యహంకార దాడులను యావత్తు ప్రపంచ ప్రజలు ఖండించాలి. ఉక్రెయిన్ పై రష్యా దురామ్రణ దాడుల్ని ఖండించాలి. ఉక్రెయిన్ ప్రజలు రెండు సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ నయా నాజీ జలన్‌స్కీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి. సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా కార్మిక వర్గ నాయకత్వంలో అంతర్యుద్ధాన్ని నడపడం ద్వారా ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని నిలబెట్టాలి. ప్రపంచ ప్రజలు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్రెయిన్ ప్రజలకు అన్ని విధాల సహకరించాలి.

**ఆర్థికంగా, మిలిటరీ పరంగా బలపడిన రష్యా**

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమయిన తర్వాత 2 దశాబ్దాల పాటు ఆర్థికంగా క్రమంగా బలహీనపడినా ప్రస్తుత దశాబ్దంలో ఆర్థికంగా సాపేక్షికంగా బలపడ్డంతో పాటు మిలిటరీ రంగంలో తన ఆధిక్యతను కొనసాగిస్తూ అనేక దేశాలకు ఆయుధాలను సరఫరా చేస్తూ ప్రపంచ మార్కెట్లో పోటీ కొనసాగిస్తున్నది. గతంతో పోల్చుకున్నప్పుడు రష్యా నేడు ఆర్థికంగా, మిలిటరీ పరంగా బలపడింది.

2021లో ఐఎమ్ఎఫ్ అంచనా– ప్రపంచ జీడీపీ లెక్కల ప్రకారం సామ్రాజ్యవాద రష్యా ఆర్థికంగా 11వ స్థానంలో వుంది. మిలటరీపరంగా ప్రపంచంలో అమెరికా తరువాత చైనాతో సరిసమానంగా వుంది. అణ్వాయుధాల్లో అమెరికాతో సమానంగాను వుంది. మిలటరీ సాంకేతిక పరిశోధనలు, హైపర్ సోనిక్ ఆయుధాల తయారీలో ముందు పీఠిన వుంది.

రష్యా యూరప్‌కు చమురు, ధాన్యం, కలప, బొగ్గు, ఖనిజాలు ఎగుమతి చేస్తున్నది. ఇతర దేశాలతో పోల్చినప్పుడు రష్యాలో రుణాలు జీడీపీలో 14% మాత్రమే. అదే భారత దేశంలో 40%, అమెరికాలో 120% వున్నాయి. రష్యా ఆదాయ వనరుల్లో ప్రధాన వనరుగా వున్న చమురు ఉత్పత్తి 1999లో 12 బిలియన్ డాలర్లు వుంటే 2008 నాటికి అది 597 బిలియన్ డాలర్లకు పెరిగింది. అది ఇప్పుడు  మరింతగా పెరిగింది. రష్యాలో 1999లో నిరుద్యోగం 12.4% వుంటే 2014 నాటికి 5.4%నికి తగ్గింది.

మార్చి 8 తేదీ నాటికి 20,11,312 మంది ఉక్రెయిన్ ప్రజలు శరణార్ధులు అయ్యారని యుఎన్ శరణార్ధుల విభాగం చీఫ్ ఫిలిప్పో గ్రాండీ చెప్పారు. పోలండ్‌కు 12 లక్షల మంది, హంగరీకి 2 లక్షల మంది, స్లోవేకియాకి 1 లక్షా 50 వేల మంది, ఇంకా ఇతర చోట్లకు వెళ్లారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత యూరప్‌లో యింత పెద్ద సంఖ్యలో శరణార్ధులు కావడం యిదే మొదటిసారి. మార్చి 20 నాటికి ఆ సంఖ్య 35 లక్షలకు చేరింది. మార్చి 2వ వారం చివరిలో రష్యా మరోసారి దాడిచేసి పశ్చిమ ఉక్రేయిన్ శిక్షణా శిబిరంలో 35 మందిని చంపి, 134 మందిని గాయపరిచింది. మార్చి 20న రష్యా జరిపిన హైపర్ సోనిక్ మిస్సైల్ దాడిలో స్కూల్‌లో రక్షణ పొందుతున్న ప్రజలు 130 మంది చనిపోగా 400 మందికి పైగా గాయపడ్డారు. ఇంకా పలు పట్టణాలలో అనేక పౌర నివాసాలపై బాంబులు కురుస్తున్నాయి. తుదకు మసీదులు, చర్చిలు, ఆస్పత్రులు కూడ బాంబు దాడులకు గురవుతున్నాయి.

ఉక్రెయిన్‌పై దాడి తర్వాత రష్యా నుండి అమెరికాకు వచ్చే దిగుమతులపై, ఆర్థిక లావాదేవీలపై, చమురు సరఫరాలపై అమెరికా ఆంక్షలు విధించింది. చమురు విషయంలో రష్యా పై ఆధారపడుతున్న యూరప్ దేశాలు రష్యా పై ఆంక్షలు విధించడానికి అంగీకరించడం లేదు. యూరప్‌లో చమురు సంక్షోభం తలెత్తకుండా గల్ఫ్ దేశాలు ఆదుకునేలా అమెరికా చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. సౌదీ అరేబియా ఆధిపత్యంలో వున్న ఒపెక్ దేశాలు తమతో రష్యాని కలుపుకుని ఒపెక్ ప్లస్‌గా మారి పెట్రోలియం ధరల పై పూర్తి పట్టు సాధించాయి. కాబట్టి, మరో ప్రత్యామ్నాయం లేక రష్యా చమురు పై ఆంక్షలు విధించడానికి నాటో దేశాలకు సాధ్యం కావటం లేదు.

రష్యాకి వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దతు యిచ్చే దేశాల్లో ఫ్రాన్స్, జర్మనీ కీలకం. వాటికి పెట్రో వుత్పత్తులు అధిక శాతం రష్యా నుండే సరఫరా అవుతాయి. ఇవి మల్టీనేషనల్ ప్రయోజనాలతో ముడిపడి వుండడంతో రష్యాకి వ్యతిరేకంగా అవి ప్రత్యక్ష యుద్ధంలోకి దిగడంలేదు. అందులో భాగంగానే ఉక్రెయిన్‌లోకి 10,000 సైన్యాన్ని పంపుతున్నట్లు చేసిన ప్రకటనను రష్యా దాడి మొదలైన తొలి గంటలోనే నాటో వెనక్కి తీసుకుంది. అయితే, యువి అమెరికాతో పాటు భారీ ఎత్తున ఆయుధాలను అమ్ముకున్నాయి. దొరికినంత రాబట్టుకుని ఉక్రెయిన్ పాలకులను ప్రోత్సహించి యుద్ధంలోకి దించి నమ్మకద్రోహానికి తలపడ్డాయి. ఉక్రెయిన్ పాలకులతో సహా వీరంతా ఉక్రెయిన్ ప్రజలకి ద్రోహం చేసిన వారే. రష్యా దురాక్రమణకు పావులు కదిపి ప్రత్యక్ష యుద్ధానికి కారకులైన వీరంతా ఉక్రెయిన్ దేశ స్వాతంత్రానికి, ప్రజల సార్వభౌమత్వానికి విఘాతం కలిగించే వారే. రష్యా శక్తిని తక్కువ అంచనా వేసిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జలన్‌స్కీ ఇప్పుడు అమెరికా, యూరప్‌లు తనను ఇరకాటంలోకి నెట్టాయని అర్థం చేసుకుంటున్నాడు. నాటో బలగాలు రష్యన్ సేనలతో యుద్ధం చేస్తాయని నమ్మిన ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు జలెన్‌స్కీకి నాటో చేసిన మోసం అర్థమైంది. ఇక ఇప్పుడు నాటోలో చేరనని ప్రకటించాడు. 9 మార్చ్ నాటికి తాను ఈయూలో కానీ నాటోలో చేరబోవడం లేదనీ, జాతి రాజ్యాల విషయంలో తాను చర్చలకు సిద్ధమని జెలెన్‌స్కీ బహిరంగ ప్రకటన విడుదల చేశాడు. మరోవైపు రష్యా ఆక్రమించిన మా భూభాగాలు తిరిగి మా కైవశం కావడానికి ఈ యుద్ధం ఎంత కాలం కొనసాగినా తప్పదని అమెరికా పశ్చిమ దేశాల అండతో ప్రకటనలు గుప్పిస్తున్నాడు.  రష్యా దురాక్రమణ యుద్ధం తర్వాత నేడు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరల ఐఎమ్ఎఫ్ మద్దతు కోరాడు. ప్రపంచీకరణలో భాగంగా నూతన ఆర్థిక సంస్కరణలకు బలై, తనను తను అమ్ముకున్నా అప్పులు తీర్చలేని దుస్థితికి దిగజారిన గ్రీసుకు పట్టిన గతే ఉక్రెయిన్‌కి పట్టబోతుందని చరిత్ర హెచ్చరిస్తోంది.

ఈ యుద్ధం సామ్రాజ్యవాద శిబిరాల మధ్య ఏర్పడిన ఆధిపత్య విస్తరణవాద వ్యూహంలో భాగం. సామ్రాజ్యవాదుల 'శాంతి పరిరక్షణ' ఒక నాటకం. సామ్రాజ్యవాద శక్తులు 'శాంతి పరిరక్షణ' పేరుతో ఉక్రెయిన్ ప్రజలను, వారి మాతృభూమిని బలి తీసుకుంటున్నారు. రష్యా చేస్తున్న యుద్ధం కారణంగా రష్యన్ కరెన్సీ సంక్షోభంలో పడింది. డాలర్‌తో దాని విలువ పడిపోయి 80 నుండి 96 రూబుల్స్‌కి ఒక డాలర్‌గా దిగజారింది. ఆర్థిక ఆంక్షల కారణంగా చమురు అమ్మకాలు, ఎగుమతులు తగ్గడంతో చమురు అమ్మకాల పై 27 శాతం రాయితీ యివ్వడానికి రష్యా సిద్ధపడింది. ఇది రాబోయే కాలంలో రష్యా ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభానికి, యుద్ధం కొనసాగుతుండడంతో దేశంలోని ప్రజలు మరిన్ని కష్టనష్టాలకు గురికాక తప్పదు.

ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం పెరిగిన క్లిష్ట పరిస్థితుల్లో ఉక్రెయిన్ యుద్ధం వచ్చిందని అది ప్రపంచ మాంద్యంలోకి దారితీస్తుందని, ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డేవిడ్ మాల్‌పాస్ భవిష్యవాణి చెప్పాడు. చమురు, ఆహార ధాన్యాల ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులైన రష్యా, ఉక్రెయిన్ దేశాలు యుద్ధానికి

తలపడటంతో చమురు, ఆహార ధరలు పెరిగి పేదలను, పేద దేశాలను మరింత కష్టాల్లోకి నెడుతున్నాయి.

రష్యా అధ్యక్షుడు పుతిన్ యుద్ధోన్మాదంతో చేస్తున్న దురాక్రమణ దాడులకు వ్యతిరేకంగా రష్యాలోని ప్రజలు మహా నగరాలన్నిటా (50 పట్టణాలలో) నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. అలాగే అమెరికా, యూరప్, ప్రపంచమంతటా రష్యా దాడిని, అమెరికా, నాటో దేశాల కుట్రలను ఖండిస్తూ ప్రదర్శనలు చేస్తున్నారు. ఉక్రెయిన్ నించి 2014లో క్రిమియాను, ఇప్పుడు డాన్‌బాస్‌లోని కొన్ని భూభాగాలను ఆక్రమించిన రష్యా చర్యలను ప్రపంచమంతా ఖండిస్తోంది. సామ్రాజ్యవాద వతనంతోనే యుద్ధాలు లేని భవిష్యత్తు ఆవిష్కరించబడుతుందని ప్రపంచ ప్రజలు తేల్చి చెపుతున్నారు. లెనిన్ చెప్పిన, ఆచరించిన సైద్ధాంతిక వెలుగులో దీనిని అంతర్జాతీయ కార్మిక వర్గం దీన్ని ఉక్రెయిన్‌ను ముందుపెట్టి కొనసాగిస్తున్న సామ్రాజ్యవాద యుద్ధంగా గుర్తిస్తున్నారు. పెట్టుబడిదారీ సంక్షోభ పరిస్థితుల్ని, సామ్రాజ్యవాద యుద్ధ స్వభావాన్ని అర్థం చేసుకుని ఒకే మాటగా ఉక్రెయిన్ ప్రజలకు మద్దతు తెలపడం, సామ్రజ్యవాద యుద్ధాన్ని ఓడించాలనడం పెరిగిన ప్రజల చైతన్యాన్ని తెలియజేస్తుంది.

భారతదేశంలో రూపాయి విలువ (డాలర్‌తో) క్రమంగా క్షీణిస్తోంది. కోవిడ్ అనంతరం మరోసారి దేశ ఆర్థిక రంగం తీవ్ర వత్తిడికి గురవుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ప్రపంచ చమురు మార్కెట్‌లో రష్యాది ప్రధాన పాత్ర కావడంతో ముఖ్యంగా ముడి చమురు విషయంలో రష్యా దిగుమతులే అనేక దేశాలకు కీలకం కావడంతో చమురు బ్యారెల్ ధర 70 నుండి 150 (రెండింతలు) డాలర్లకు పెరిగింది. రాబోయే కాలంలో ఇది ఇంకా నాలుగింతలు కూడా కావచ్చు. చమురు కోసం 85 శాతం దిగుమతుల పై ఆధారపడిన భారతదేశంలో పెద్ద సంక్షోభమే రానుంది. మన దేశంలోని ఆయుధాలలో అత్యధిక శాతం రష్యా దిగుమతులే. మన దేశంలోని సింగరేణికి యుద్ధం మూలంగా ఉక్రెయిన్ నుండి అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థాలు అందడం లేదు. దిగుమతుల పై ఆధారపడుతున్న మనకు పెరిగిన గ్లోబల్ మార్కెట్ ధరల కారణంగా మన ఆర్థిక వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇప్పటికే రూపాయి కరెన్సీ విలువ దిగజారడం, మన స్టాక్ ఎక్స్చేంజ్ సూచి పతనం కావడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్లడం, దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి స్టాగ్‌ఫ్లేషన్ భయాలు ఆవహిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధం అనేక దేశాలను అనేక రకాలుగా ప్రభావితం చేస్తోంది.

ప్రపంచ ఆర్థిక సంక్షోభం తీవ్రతరమై ప్రపంచంలోని మౌలిక వైరుధ్యాలు తీవ్రతర మవుతున్నాయి. ప్రస్తుత సందర్భంలో ఉక్రెయిన్‌ను పావుగా ఉపయోగించుకుని రష్యాను కార్నర్ చేయడానికి, బలహీనపర్చడానికి అమెరికా, యూరప్‌లలోని సామ్రాజ్యవాద శక్తులు పథకాలు రచించాయి. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయటంతో మీడియాని ఉపయోగించుకుని రష్యాని ఒంటరి చేయడానికి ప్రయత్నించింది. ఆర్థిక ఆంక్షలు విధించి రష్యాను ఆర్థికంగా బలహీన పరచడానికి చూస్తోంది. ఉక్రెయిన్ యుద్ధ సందర్భంగా అమెరికా సహా నాటో సామ్రాజ్యవాద దేశాలు ఆయుధాలు అమ్ముకుని ఆర్థికంగా బలపడ్డాయి. రష్యా ఉక్రెయిన్ పై దురాక్రమణ జరిపి ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంపై కంట్రోల్ సాధించింది. ఉక్రెయిన్ ప్రజలు యుద్ధ బీభత్సానికి గురయ్యి సర్వం కోల్పోయారు.

ఇప్పుడు యింత జరిగాక మార్చి 7న బెలారస్‌లో రష్యా, ఉక్రెయిన్ రాయబారులు మూడవసారి సమావేశమయ్యారు. అక్కడ రష్యా నాలుగు డిమాండ్‌లను ప్రకటించింది. 1. తూర్పు ప్రాంతంలో ఉక్రెయిన్ సైనిక చర్యని ఆపివేయాలి. 2. తటస్థంగా వుండేలా రాజ్యాంగాన్ని మార్చాలి. 3. క్రిమియాను రష్యాలో భాగంగా చూడాలి. 4. డొనెట్స్క్, లుగాన్స్క్‌లను స్వతంత్ర భూభాగాలుగా గుర్తించాలి. తక్షణం యుద్ధం ఆపాలంటే నయా జారుల షరతులు అంగీకరించాల్సిందే. ఇది నవ నాజీలకు అంగీకారం కాదు. వీటిలో ఎక్కడా ప్రజాభిప్రాయ ప్రస్తావనే లేదు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మార్చ్ చివరిలో కూడా అమెరికా, నాటో దేశాల నుండి మరిన్ని ఆయుధాలు సరఫరా చేయమని కోరుతున్నాడు. ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు.

భారత దేశం ఒకపక్క అమెరికా నేతృత్వంలోని క్వాడ్ లాంటి మిలిటరీ కూటమిలో వుంటూ మరోవైపు రష్యా సహాయంతో మిస్సైల్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటోంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్య సమితిలో చేసిన తీర్మానంపై సంతకం పెట్టనప్పటికీ నిజాయితీగా శాంతి ప్రయత్నాలకు పూనుకోవడం లేదు. అమెరికాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. అందరితో పీటముడి సంబంధాలుండడం తన అర్థ వలస స్వభావాన్ని చాటుతుంది.

సామ్రాజ్యవాదులు ఉక్రెయిన్‌ను బలిపెడుతూ ప్రపంచ ప్రజలపై రుద్దుతున్న యుద్ధాన్ని వ్యతిరేకించడం, రష్యా ఉక్రెయిన్‌పై తక్షణం దాడి నిలిపివేసి, తూర్పు ప్రాంతాల నుండి తన సైన్యాలను అది ప్రకటించినట్టే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయడం, ఉక్రెయిన్ ప్రభుత్వం మిన్స్క్-2 ఒప్పందాన్ని వెంటనే అమలు చేయడం, ఉక్రెయిన్‌ను ఈయూలో కానీ నాటోలో చేర్చుకోవడాన్ని నిలిపివేయాలి. ఉక్రెయిన్ చుట్టూ మోహరించిన నాటో బలగాలను నిర్బంధంగా ఉపసంహరించుకోవాలి.

సామ్రాజ్యవాద యుద్ధ రాజకీయాలలో పావుగా మారిన ఉక్రెయిన్‌ను కాపాడుకోవడం, ఉక్రెయిన్ ప్రజలకి అండగా నిలబడి కార్మికవర్గ నాయకత్వంలో జరిగే సామ్రాజ్యవాద వ్యతిరేక అంతర్యుద్ధానికి అండగా నిలబడదాం. కార్మికవర్గ నాయకత్వంలో ఉక్రెయిన్ విముక్తిని సాధించి, ప్రజా రిపబ్లిక్‌ను స్థాపించేందుకు సంఘీభావం ప్రకటిద్దాం. సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించి, ప్రపంచ సోషలిస్టు విప్లవానికి మార్గం సుగమం చేద్దాం. ❍

**సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మారుద్దాం ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని సాధిద్దాం**

5 రాష్ట్రాల అసెంబ్లీఎన్నికలు

# ప్రజల సమస్యలు పట్టించుకోని ఎన్నికలలో హిందుత్వం గెలుపు
# ప్రజల ప్రజాస్వామ్యానికి నూతన ప్రజాస్వామిక విప్లవమే పరిష్కారం
## పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీ పార్టీ గెలుపు
## నాలుగు రాష్ట్రాల్లో మతోన్మాద బిజెపికి మళ్ళీ అధికారం

5 రాష్ట్రాలు – ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపుర్, గోవాలలో ఫిబ్రవరి 10 నుండి మార్చ్ 7 వరకు విధానసభల ఎన్నికలు జరపాలని కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్‌లో 7 దశల్లో, మణిపుర్‌లో 2 దశల్లో, మిగిలిన మూడు రాష్ట్రాల్లో ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. అధికారంలో వున్న బీ.జే.పీ. ప్రచారానికి అనుకూలంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. మార్చ్ 10న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.

ఐదు రాష్ట్రాల్లోని మూడింటిలో బీజేపీ మెజారిటీ సాధించింది. గోవాలో హంగ్ ఏర్పడినప్పటికీ స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో మళ్లీ అధికారాన్ని దక్కించుకుంది. పంజాబ్‌లో అధికారంలో వున్న కాంగ్రెస్‌ను ఓడించి, ఆమ్ ఆద్మీ పార్టీ మెజారిటీని సాధించి ప్రభుత్వాల విస్తరణలో భాగంగా తొలిసారి పంజాబ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పరిచింది.

ఈ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక అసెంబ్లీ నియోజక వర్గాలున్న ఉత్తర ప్రదేశ్‌లో బీ.జే.పీ. తిరిగి అధికారంలోకి రావడం పై రాజకీయ విశ్లేషకుల దృష్టి కేంద్రీకృతమైంది.

ఉత్తర ప్రదేశ్ (యూ.పీ.) భారత దేశంలోనే పెద్ద రాష్ట్రం. 23కోట్ల 49 వేల జనాభాతో అత్యధిక పార్లమెంటు స్థానాలు–80, అసెంబ్లీ స్థానాలు–403 కలిగి దేశ ఎన్నికల రాజకీయాలలో కీలకంగా ఉంటున్నది. దీనితో సహజంగానే చాలా మంది ప్రధానమంత్రుల ఎన్నికలలో ఈ రాష్ట్రం ఒక ముఖ్య పాత్ర పోషిస్తూ వస్తోంది. ఇక్కడే అయోధ్యలో, మూడు దశాబ్దాల క్రితం హిందుత్వ శక్తులు చారిత్రక బాబ్రీ మసీదు కూల్చివేతకు పూనుకుని ఇటీవలే రామమందిర్ నిర్మాణం చేపట్టింది. ఇపుడు వారణాసీలో కొత్తగా కాశీ కారిడార్ నిర్మిస్తున్నారు. వాటి ప్రభావం మెజార్టీ హిందూ ఓటర్లపై పడుతుందనే హిందుత్వ శక్తుల నమ్మకం. యూపీ గణాంకాల ప్రకారం 79 శాతం హైందవ మత ఓటర్లు, 19 శాతం ముస్లిం ఓటర్లున్నారు. కులాల ప్రకారం చూస్తే ఓ.బీ.సీ.లు 44 శాతం, దళితులు 20 శాతం, బ్రాహ్మణులు 10 శాతం, ముస్లింలు 19 శాతం ఉన్నారు.

1990లకు ముందు కాంగ్రెస్ పదేళ్ళు పాలించిన తర్వాత బీ.జే.పీ., ఎస్.పీ., బీ.ఎస్.పీ.లు 30 ఏళ్ళు పాలించాయి. గత ఎన్నికలలో బీ.జే.పీ. 312 స్థానాలను గెలుచుకుంది. ఫలితంగా, 2017 నుండి యోగీపాలన నడుస్తున్నది. లవ్ జిహాద్, మత మార్పిడి వ్యతిరేక చట్టం, మేం 80; వాళ్లు 20ల వరకు యోగీ అనేకం చేశాడు. మాబ్ లించింగ్‌లో అగ్రస్థానం ఈయనకే దక్కుతుంది. మన దేశంలో గుజరాత్ తదుపరి ఉత్తర ప్రదేశ్‌ను హిందుత్వ ప్రయోగశాలగా మారుస్తున్నదీయనే. 2021 మార్చి 31 నాటికి యూ.పీ. రాష్ట్ర ప్రభుత్వ రుణభారం $6\frac{1}{2}$ లక్షల కోట్లు (40%) దాటింది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 40 శాతం పేదరికం ఉన్నది. గంగ, యమున మహానదులున్న రాష్ట్రంలో ఆర్థిక వృద్ధి రేటు 2016–17లో 11.4% ఉండగా అది క్రమంగా తగ్గిపోయి 6.4% దగ్గరకు చేరింది. అంటే అఖిలేష్ హయాంలో 6.5 శాతంగా వున్న వృద్ధి రేటు యోగీ కాలానికి 1.5 వృద్ధికి దిగింది. తలసరి ఆదాయం దేశ సగటు కన్నా తక్కువ. నిరుద్యోగిత రేటు దేశంలోనే యూపీలోనే అత్యధికం. వలసలు అత్యధికంగా 1కోటి 20 లక్షలు వున్న రాష్ట్రం యూపీ. విద్య, వైద్యంలకు బడ్జెట్‌లలో కేటాయింపులు తక్కువే. ప్రజల ఆరోగ్య పరిస్థితులు అంతంత మాత్రమే. శిశు మరణాల రేటు 60 శాతంకు చేరుకుంది. ఈ పరిస్థితి నుండి గట్టెక్కడం ఎవరు గెలిచినా ఇప్పుడే సాధ్యం కాదు.

ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాధ్ నాయకత్వంలో బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చింది. యోగి పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత, లంచగొండి తనం, కరోనా మరణాల మహా విషాదం, రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, దెబ్బతిన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పంటలు నాశనం చేస్తున్న గోవుల మందల సమస్య మొదలైన ప్రజల యిబ్బందులు, హాత్రాస్ సహ అనేక మంది మహిళలపై అత్యాచారాలు, హత్యలు లాంటి ఘటనలు, దళితులు, మైనారిటీల పై వివక్ష మున్నగు అంశాలు యోగి ప్రభుత్వ ఓటమికి కారణమవుతాయని ఎన్నికల విశ్లేషకులు ఊహించారు. ప్రధానంగా లఖింపుర్ ఖీరీలో రైతుల హత్యలు, దానిపై సిట్ రిపోర్టు బీజేపీకి వ్యతిరేకంగా రైతు ఓట్లు పడేలా చేస్తాయనుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్లలోకి మలచుకునే దక్షత లోపించిన ప్రతిపక్షాలు అంతిమంగా బీజేపీనే గెలిపించాయి.

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఓటు బ్యాంకు గత ఏడేండ్లుగా (2014–2022) నిలకడగా 41.6 వుంటున్నది. కాగా ఈసారి మెజార్టీ ముస్లింలు మాత్రం బీజేపీని తిరిగి గద్దెనెక్కనివ్వకూడదనీ ఎస్.పీ పక్షం మొగ్గు చూపారు. దానితో 32 శాతం ఓట్లు దాని ఖాతాలోకి చేరాయి. సోషల్ ఇంజనీరింగ్ అంటూ బ్రాహ్మణ దళిత నేత్రిగా అవతారమెత్తిన మాయావతి స్వయంకృత అపరాధాలతో (బీఎస్‌పీ) 12.8 కి పడిపోగా, ఆర్‌జేడీకి 3.2 శాతం, కాంగ్రెస్‌కు

2.38 శాతం ఓట్లు వచ్చాయి. మిగిలిన అనేక చిన్నా, చితక పార్టీల కన్నా నోటాకే ఎక్కువ శాతం ఓట్లు (0.68%) పడ్డాయి. ఈ లెక్కలు తేల్చేదేమంటే బీజేపీకి గల ఓటు బ్యాంకుకు దీటైనా తీరులో ఇతరులు ఓట్లను రాబట్టలేకపోతే దాని ఓటమి గురించి ఎన్ని కసరత్తులు చేసినా ఫలితముండదు. వాళ్ల హిందుత్వ విధానాలపైన గానీ, ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలపై కానీ ఏ రాజకీయ పార్టీ ఎన్నికల వేళ గట్టిగా నోరు విప్పిందే లేదు.

5 ఏళ్ళ యోగీ పాలనలో గోరక్షణ, పేదదళితులు, ముస్లింలపై దాడులు, రాజ్యం ప్రాపకం పొందిన రౌడీ మూకల దౌర్జన్యాలు, కుల దురహంకార హత్యలు, అత్యాచారాలు, బూటకపు ఎదురుకాల్పులతో, యు.పీ.లో శాంతి భద్రతలు కొరవడ్డాయి. కరోనాని నియంత్రించటంలో, రోగులకు వైద్యం అందించటంలో యు.పీ. ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. గంగానదిలో వందల శవాలు కొట్టుకొచ్చి గుట్టలు పడటం తెలిసిందే. 2017 ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతుల రుణమాఫీ జరగ లేదు. చెరుకు రైతుల బకాయిలు చెల్లించలేదు. వీటిపై ఏ ప్రతిపక్ష నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి నిజాయితీగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలతో పంచుకున్నదే లేదు. పార్లమెంటరీ పార్టీల నైజం అర్థమైన ఫలితంగానే శాహీన్‌బాగ్‌లో, రైతాంగ ఉద్యమంలో వారిని దరి చేరనీయలేదు. యోగిపై స్వపక్షం, అనేక ఫిర్యాదులు చేసినా, ఒత్తిళ్ళు వచ్చినా యోగిని మార్చేందుకు అధిష్టానం సిద్ధపడలేదు. యోగీని మించిన నాయకుడు కాషాయ పొదిలో లేరన్నది మరోమారు తేలిపోయింది.

సమాజ్‌వాదీ పార్టీకి ముస్లింలు పెద్ద అండగా నిలిచారు. దానితో అది గతంతో పోల్చినప్పుడు గట్టి పోటీ యిచ్చి ఎక్కువ సీట్లు సంపాదించగలిగింది. బీజేపీ ఈసారి కూడ ఒక్క ముస్లిం అభ్యర్థికైనా తన జాబితాలో చోటివ్వలేదు. దాని కూటమి నుండి ఒక్క ముస్లిం అభ్యర్థి ఎన్నక కాలేదు. అంటే అది ఎంత సెక్యూలరో సులభంగానే అర్థం చేసుకోవచ్చు. ఈ పరిణామాలు బీజేపీ మెజారిటీని తగ్గించగలిగాయి. గుజరాత్ నమూనా వికాస్ బోర్డును ఎత్తిపట్టేవారు ప్రభుత్వం సమకూర్చిన గ్యాస్ సిలిండర్లు, బ్యాంకు ఖాతాలు, మరుగుదొడ్లు, నీటి కనెక్షన్లు వంటి సౌకర్యాలు, యోగికి ఓట్లు కురిపించడంలో సహకరించాయంటున్నారు. రైతుల ఆగ్రహాన్ని చల్లార్చడానికి సాగు చట్టాలను క్షమాపణలతో మోదీ వెనక్కి తీసుకోవడం, పతనమవుతున్న మోగిని చాలావరకు పక్కన పెడుతూ స్వయాన మోదీయే ఎన్నికల రథ సారథి కావడంతో పాటు వారి కుల, మత రాజకీయాలతో భావోద్వేగాలు రెచ్చగొట్టడం, అందులో భాగంగా 80:20 ఫార్ములాను కొనసాగించడం, కార్పొరేట్ వర్గాలు సమకూర్చిన ధనబలం, కేసరియా బ్రిగేడ్ అందించిన కండబలం ఉపయోగించడం, ఎన్నికల సందర్భంగా హిందుత్వ దిగ్గజాలు మోదీ, షా, నడ్డా, రాజనాథ్ సింగ్‌లు ప్రత్యేకంగా కేంద్రీకరించడంతో చావు తప్పి కన్ను లొట్టపోయిన చందంగా సీట్లు తగ్గినా (312 నుంచి 255కు) రెండవ విడుత అధికారాన్ని దక్కించుకోగలిగారు.

ప్రియాంక గాంధీ వాద్రా యు.పి ఎన్నికల్లో బాధ్యత తీసుకుని క్షేత్ర స్థాయిలో చక్కర్లు కొట్టినా మునిగిపోతున్న నావకు ఓటరు మహాశయులు ఓట్లు వేయలేదు. కేవలం 3 శాతం ఓట్లు కూడా రాలేదు. యు.పీ రాజకీయాల్లో కీలక భూమికను నిర్వహించి, అక్కడ నుండే ఎన్నికై దేశ రాజకీయాలను శాసించిన గాంధీ కుటుంబ వారసత్వంలోని కాంగ్రెస్ పార్టీ అనేక అంతఃకలహాలతో సతమతమవుతూ అనేక రాష్ట్రాలలో మాదిరిగానే ఈనాడు యు.పీ రాజకీయాలలోనూ చతికిలబడింది.

తుదకు మోదీనే మొనగాడుగా కీర్తించే దుస్థితికి చేరింది. దేశ భారత ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద ఆర్థిక విధానాలను తలకెత్తుకోవడం, ప్రత్యేకించి యూపీలో హైందవ దురభిమానంతో రాంమందిర్ నిర్మాణం వరకు చేపట్టిన చర్యలు దాని పతనంలో మొదటి వరుసలో నిలుస్తాయి. ఇవాళ మోదీ–యోగీలకు ఊతమిస్తున్నవి అవే విధానాలు.

ఈ ఎన్నికల ఫలితాలతో యూపీలో బీజేపీ అధికారం స్థిరపడుతుందనీ 2024 పార్లమెంటు ఎన్నికలలో హిందుత్వ గెలుపుకు మార్గం సుగమం అవుతుందనీ మోదీ తన ఎత్తుగడ పారిన కైపులో ప్రకటించాడు. నిజానికి మిగితా పార్లమెంటరీ పార్టీలు ఈ ఓటమిని ఏమేరకు ఒక గట్టి సవాలుగా స్వీకరిస్తాయనేదే ఆయన ప్రకటనలోని అంతరార్థం. రణరంగంలోకి రాకముందే శత్రువుచే ఓటమిని అంగీకరింపచేయాలనే యుద్ధనీతి మోదీది. రానున్న రెండేళ్లు ఈ రాజకీయాలతోనే అన్ని పక్షాలు కాలాన్ని హరించివేస్తాయి. నయా ఉదారవాద ఆర్థిక విధానాలను అనుసరిస్తున్న మన దేశంలో ప్రజల సమస్యలకు, ఎన్నికల ప్రచారానికి పెద్దగా లంకె వుండదనీ యూపీ ఎన్నికలు మరోమారు రూఢిచేశాయి.

యు.పీ. లో అనుసరించిన విభజన రాజకీయాలు, డబుల్ ఇంజన్ 'వికాస్' ప్రచార ప్రభావం ఎన్నికలు జరుగుతున్న మిగిలిన రాష్ట్రాల్లో కూడా ప్రభావం చూపేలా బీ.జే.పీ. తమ విద్వేష ప్రసంగాల ద్వారా ప్రయత్నించింది. సోషల్ మీడియాని కూడా ఉపయోగించుకుంటూ విభజన రాజకీయాలకు పాల్పడింది. స్వయం సేవక్ సంఘ్ తన కుహనా దేశభక్తి, జాతీయ ఉన్మాదంతో ప్రజల్ని రెచ్చగొట్టి చీల్చడానికి బరితెగించింది. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కరించకుండా అవినీతిమయంగా మారిన పాలక వర్గాలు ఆకలి, అసమానతలు, అవినీతి, అధిక ధరలు, అత్యాచారాలు, నిరుద్యోగం, కరోనా మరణాలు, ఆత్మహత్యలులాంటి జీవన్మరణ సమస్యల్ని, ప్రజల సంక్షేమాన్ని, శ్రేయస్సును పట్టించుకోవాలన్న కనీస బాధ్యత ఏ రాజకీయ పార్టీకి లేదు. అన్నీ ఒకే తాను ముక్కలు కావడంతో గెలుపు లక్ష్యంతో చేసే ప్రచారంలో కులం, మతం, ధనబలం, కండబలంకు తోడు ఇపుడు హిందుత్వ శక్తుల అబద్ధాలతో నిండిన వాచాలత్వం తోడవుతుంది. పార్టీల బదలాయింపులు పెద్దగా పనిచేయవనీ నిన్నటి బెంగాల్ ఎన్నికలు, వర్తమాన యూపీ ఎన్నికలు మరో విడుత స్పష్టం చేశాయి.

పంజాబు ఎన్నికల్లో బీజేపీకి ఏ గతి పట్టనున్నదో ముందే తెలిసి అది నామమాత్రంగా పోటీ చేసింది. అది రైతు వుద్యమం

పట్ల అనుసరించిన దుష్ట వైఖరితో శిరోమణీ అకాలీదళ్ 2 దశాబ్దాలుగా బీ.జే.పీ.తో కొనసాగుతున్న పొత్తుని తెంపేసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీ.జే.పీ. పట్ల వ్యతిరేకత పెరగటం కూడా ఒక కారణంగా వుంది. బీజేపీ చెబుతున్న జాతీయ భద్రత, మత రాజకీయాల కన్నా ఈ సారి రైతు ఉద్యమ ప్రభావమే ప్రధానంగా పనిచేసింది. ప్రధాని పంజాబ్ పర్యటనలో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం సరైన రక్షణ కల్పించలేదన్న పసలేని చర్చను మోదీ ముందుకు తెచ్చినా ఓట్లు రాలలేదు. సిక్కు ప్రజలను ఆకట్టుకునే పథకంలో భాగంగా ప్రధాని మోదీ సిక్కు మత గురువు గురుగోవింద్ సింగ్ కుమారులు అమరులైన డిసెంబర్ 26ను 'బాల్ వీర్ దివస్' జరుపుకోవాలని ప్రకటించినా పని చేయలేదు.

పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ 2017 ఎన్నికల్లో 77 స్థానాల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది. కానీ అక్కడ ప్రారంభం నుండి పార్టీలో అంతఃకలహాలు కొనసాగుతూ చివరిదశలో ముదిరి ముఖ్యమంత్రి మార్పుకు దారితీశాయి. కొత్త ముఖ్యమంత్రి పీఠమెక్కినా చన్నీ-సిద్ధూల మధ్య కలహాలు సద్దుమణగలేదు. మాజీ ముఖ్యమంత్రి అమరేందర్‌సింగ్ నాయకత్వంలోని కొత్త పార్టీ బీ.జే.పీ.కి మద్దతు యిచ్చి అధికార దాహాన్ని బయటపెట్టుకుంది. ఈ పెద్ద పార్టీలు ఎన్ని కసరత్తులు చేసినా రైతు ఉద్యమానికి తొలినుండి అండగా నిలిచిన ఆప్ ఆశించిన ఫలితాలు సాధించడంలో సఫలమైంది.

పంజాబ్ రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ఓడిపోయి కేవలం 18 సీట్లకే పరిమితం కావడం కాంగ్రెస్ పార్టీ స్వయంకృతాపరాధమే. పంజాబ్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, మూడు వ్యవసాయ చట్టాలకి వ్యతిరేకంగా బలంగా పోరాడిన రైతాంగం, ప్రజలకు బీజేపీ పాలన పట్ల వ్యతిరేకత వుండటం, కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడంతో అలా ఏర్పడిన ఖాళీని ఆప్ పార్టీ సరిగా సద్వినియోగం చేసుకుని అత్యధిక మెజారిటీతో గెలిచింది. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ సింగ్ మాన్‌ను ముందుగానే ప్రకటించడంతో పాటు మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు, యువతకు ఉద్యోగాలు, ప్రజలకు ఉచిత కరెంటు (300 యూనిట్‌లు), మాదకద్రవ్యాలను అరికట్టడం, దిల్లీలో తమ పాలనలో లాగా విద్యా, వైద్య రంగాలకు తగినన్ని నిధులు కేటాయించడం వంటి హామీల ప్రణాళికతో ఆ పార్టీ యువతీ, యువకులను, రైతాంగాన్ని, వివిధ సెక్షన్ల ప్రజలను ఆకట్టుకోగలిగింది. రైతు నాయకుల ఉపన్యాసాలలో పాత నాయకత్వాన్ని ఓడించి, కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఉద్బోధించడం ప్రభావం చూపింది. ఆ ధాటీకి పాత, కొత్త ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు రాజకీయంగా కొత్త వాళ్ళ చేతిలో ఓటమిపాలు కావడం గమనార్హం.

పంజాబ్‌లో ఆప్ కి 42 శాతం ఓట్లు, 92 సీట్లు వచ్చాయి. గతం కన్నా 72 సీట్లు పెరిగాయి. కాంగ్రెస్‌కు 23 శాతం ఓట్లు, 18 సీట్లు వచ్చాయి. 59 సీట్లు తగ్గాయి. అకాలీదళ్ పార్టీ కి 18.4 శాతం ఓట్లు, 4 సీట్లు వచ్చాయి. 11 సీట్లు తగ్గాయి. బీజేపీకి 6.6 శాతం ఓట్లు, 2 సీట్లు వచ్చాయి. గతం కంటే 1 సీటు తక్కువ. 2007-2017 వరకు పదేళ్ల పాటు అకాలీదళ్‌తో కలిసి అధికారం పంచుకున్న బీజేపీకి గత ఎన్నికల్లో చేదు అనుభవం వచ్చింది. అధికార కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు బీజేపీకి కాక ఆప్‌కి పడ్డాయి. బీజేపీ కాంగ్రెస్‌ల పై కోపంతో గాలి సహజంగానే రైతుల పక్షాన నిలిచిన ఆప్ వైపు మళ్లింది.

మణిపుర్‌లో ఓట్ల శాతం చూసినట్లయితే బీజేపీకి 37.83 శాతం ఓట్లు, 32 సీట్లు వచ్చాయి. గతం కంటే 11 సీట్లు ఎక్కువ వచ్చాయి. కాంగ్రెస్‌కు ఓట్లు 16.83 శాతం, 5 సీట్లు వచ్చాయి. గతంతో పోలిస్తే 23 సీట్లు కోల్పోయింది. నాగా పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) కి 17.29 శాతం ఓట్లు, 5 సీట్లు వచ్చాయి. 2017లో కాంగ్రెస్‌కి 28 సీట్లు వచ్చాయి. బీజేపీకి 21 సీట్లు మాత్రమే వచ్చాయి. అయినప్పటికీ తిమ్మిని బమ్మి చేయడంలో ఆరితేరిన హిందుత్వ శక్తులు ఇతర పార్టీలతో జట్టుకట్టి బీరేన్‌సింగ్ ముఖ్యమంత్రిగా బీజేపీ ప్రభుత్వంను ఏర్పాటు చేశాయి. ఇప్పుడు మెజారిటీ సాధించడంతో బీరేన్‌సింగ్ ముఖ్యమంత్రిగా బీజేపీ ఒంటరిగానే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. మణిపుర్‌లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అదే అభివృద్ధిగా చెబుతూ స్థానిక ప్రజల సమస్యలని పట్టించుకోలేదు. అయినప్పటికీ అంతకన్నా ఘనుడు లేడన్న దుస్థితిలో ఓటర్లు బీజేపీనే మళ్లీ ఎన్నుకున్నారు.

గోవాలో అతిపెద్ద పార్టీగా బీజేపీ 20 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్‌కు 12 సీట్లు లభించాయి. బీజేపీకి 33.31 శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 23.46 శాతం ఓట్లు వచ్చాయి. గోవాలో బీజేపీ 3వ సారి అధికారంలోకి (ఇతరులను కలుపుకుని) వచ్చింది. 2017లో కాంగ్రెస్‌కి 17 సీట్లు వచ్చినా గానీ, 13 సీట్లు వచ్చిన బీజేపీ ఇతరులతో (10 సీట్లు) కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గోవాలో ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మరోసారి గెలిచాడు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాల కారణంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఉపయోగించుకోలేక పోయింది. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీల మధ్య ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయింది. ఇది బీజేపీకి ఉప యోగపడింది.

ఉత్తరాఖండ్‌లో బీజేపీకి 47 సీట్లు, కాంగ్రెస్‌కు 19 సీట్లు, బీఎస్‌పీకి 2 సీట్లు, స్వతంత్రులకి 2 సీట్లు వచ్చాయి. బీజేపీకి 44.3 శాతం, కాంగ్రెస్‌కు 37.9 శాతం ఓట్లు వచ్చాయి. పదేపదే సిఎమ్‌లను మార్చటం, ప్రభుత్వ వ్యతిరేకత సహా పలు అంశాలు బీజేపీకి ప్రతికూలంగా పని చేయటంతో ఈసారి గతంలో లాగ ఘన విజయం రాలేదు. ఉత్తరాఖండ్‌లో బీజేపీ గెలిచినా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థాను ఓడిపోయాడు. అయినాగాని బిజేపీ నాయకత్వం అతడికే అట్టహాసంగా తిరిగి ముఖ్యమంత్రిగా పట్టం కట్టింది. ఆప్ 'ఉచిత' హామీలు ఎన్ని చేసినా ఒక్క సీటు కూడా దక్కలేదు. ప్రజల మౌలిక సమస్యలపై దృష్టి పెట్టకుండా సైనిక అవసరాలకు, ఆధ్యాత్మిక పర్యటనలకు- చార్‌థాంకు రోడ్, రుషీకేష్‌కు రైలు మార్గాలు, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌ల

*

పునర్నిర్మాణంలకు – అధిక ప్రాధాన్యత నిచ్చి అదే ఆ ప్రాంత అభివృద్ధి గా బీజేపీ చాటుకుంటున్నది.

ఇప్పుడు జరిగిన 5 రాష్ట్రాలలో ఎన్నికలు దేశ రాజకీయాల మీద ప్రభావం చూపుతాయన్న విస్తృత ప్రచారంతో మీడియా పెద్ద హల్‌చల్ సృష్టించింది. బూటకపు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో వుండే హడావిడే అంత. సామ్రాజ్యవాద అనుకూల, భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల మధ్య జరిగే అధికార కుమ్ములాటలో ఎన్నికల వేళ ఓటర్లను బరిలోకి దింపి ఏవో ఆశలు చూపి, ఏదో బ్రహ్మాండం జరుగుతోందన్న భ్రమకు లోను చేస్తారు. పాలక వర్గాల మధ్య, దోపిడీ వర్గ పార్టీల మధ్య, వారి వర్గ రాజకీయాలలో ఏవో విభేదాలున్నట్లు మాయ చేస్తారు. తీరా గెలిచాక నిర్ణయాలలో ఇద్దరూ ఒక్కటే. సామ్రాజ్యవాదుల, దేశ బడా కార్పొరేట్ల కనుసన్నలలో ప్రభుత్వాలను నడుపుతూ దేశ సంపదను, ప్రజల శ్రమశక్తిని దోచుకుపోవడంలో తోడు దొంగలే. ప్రజల్ని దోపిడీ చేస్తూ ఫాసిస్టు నిర్బంధాన్ని అమలు చేస్తారు.

75 ఏళ్ల 'స్వతంత్ర' భారతంలో ఈ ఎన్నికలు, ప్రభుత్వాలు, చట్టాలు దోపిడీ వర్గాలకే సేవ చేసాయి. యు.పీలో బీజేపీ ఓడితే 2024 ఎన్నికల మీద, రాష్ట్రపతి ఎన్నిక మీద, కశ్మీర్ 370 చట్టం రద్దు లాంటి అనేక అంశాల మీద దాని ప్రభావం ఉంటుందని చేసిన ఊహాగానాలన్నీ యిప్పుడు సద్దు మణిగిపోయాయి. ఇప్పుడిక బీజేపీని మించిన శక్తి భూమి మీదనే లేదనే ప్రచారం మొదలు పెట్టారు. ప్రజలను, ప్రజా పోరాటాలను విస్మరించి, భవిష్యత్ పట్ల విశ్వాసాన్ని కోల్పోయిన వాళ్లు మరిన్ని భయాల్ని వ్యాపింప జేస్తూ, బీజేపీకి దాని వెనుక వున్న హిందుత్వ శక్తులకు దాసోహం అంటున్నారు.

ప్రజలు సమస్యల సుడిగుండంలో వున్నారు. పోరాటాల ద్వారానే వారు ఈ పరిస్థితులను అధిగమిస్తారు. ఆ పోరాటాలకు కార్మికవర్గ నాయకత్వం అనివార్యం. ఈ పరిస్థితులు అదే డిమాండ్ చేస్తున్నవి. తద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవ రాకీయాలతో ప్రజలు చైతన్యవంతమై దోపిడీ పీడనలు లేని నూతన సమాజాన్ని నిర్మిస్తారు. దండకారణ్యం, బిహార్, ఝార్ఖండ్ తదితర మావోయిస్టు ఉద్యమ ప్రాంతాల ప్రజలు ఆ మార్గాన పోరాటాలు నిర్మిస్తున్నారు. *విప్లవ ప్రజా కమిటీల* నిర్మాణం ద్వార నూతన మార్గాన్ని ఆవిష్కరిస్తున్నారు.

**ప్రజల మౌలిక సమస్యలకు**

**పార్లమెంటరీ ఎన్నికలు పరిష్కారం కాదు.**

**నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గమే సరైన పరిష్కారం.** ❍

---

*(21 వ పేజీ తరువాయి.....)*

సిరియాలో స్థానభ్రంశంకు గురైనారు. బసర్ అల్–అసాద్ ప్రభుత్వాన్ని తొలగించడానికి అమెరికా మిలటరీ సలహాదారులను నియమించి, సాయుధ తిరుగుబాటు గ్రూపులకు నిధులను అందించింది. తీవ్రమైన సాయుధ ఘర్షణల కారణంగా, పౌరులను లక్ష్యంగా అమెరికా విచక్షణా రహితంగా చేసిన బాంబింగ్స్ కారణంగా వాళ్లు పెద్దయెత్తున ఖాళీ చేయబడ్డారు.

గత 4 దశాబ్దాలుగా సామ్రాజ్యవాద దాడులు, అఫ్ఘానిస్తాన్ దేశంలోకి దీర్ఘకాల చొరబాటు కారణంగా ప్రపంచంలోనే బలవంతపు స్థానభ్రంశానికి నిరంతరంగా గురైన వారున్నారు. ఇప్పటికీ 6 మిలియన్ల నిరాశ్రయులున్నారు. అందులో 2.6 మిలియన్ల మంది శరణార్థులుగాను, 3.5 మిలియన్ల మంది ఐడిపీఎస్‌లుగాను ఉన్నారు. రెండు దశాబ్దాల అమెరికా దురాక్రమణ, తీవ్రవాదంపై యుద్ధం పేరుతో అఫ్ఘానిస్తాన్‌లో జరిగిన యుద్ధం ఫలితంగా పెద్దయెత్తున నిరాశ్రయులైనారు. తాలిబన్లు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకున్న ఆగస్టు 2021తో ప్రత్యక్ష ఆక్రమణ పూర్తైనప్పటికీ, ఆ తర్వాత కూడా అనేక మిలియన్ల మంది శరణార్థులు ఇప్పటికి తమ సమూహాల దగ్గరకు రాలేదు. ఇప్పటికీ స్థానికులను నిర్వాసితం చేయడం కొనసాగుతున్నది.

వెనిజులాకు కూడా 4.1 మిలియన్ల మంది శరణార్థులున్నారు. సరియైన ధృవీకరణ పత్రాలు లేని పెద్ద సంఖ్యలోని శరణార్థులను మినహాయిస్తే, ఎవరు వెళ్లినా దానికి కారణం దేశాన్ని ఆర్థిక దిగ్బంధనాలతో, అనుమతుల నిరాకరణతో అమెరికా సృష్టించిన సంక్షోభమే. ఆ దుష్ట పథకాల కారణంగా ఆహారం, మందులు, ప్రాథమిక అవసరాల కొరత ఏర్పడిన ఫలితంగా పెద్ద స్థాయిలో ద్రవ్యోల్బణం ఏర్పడింది.

2021 మొదటి 9 నెలల్లో 47,762 మంది వెనిజులా నిరాశ్రయులను సరైన డాక్యుమెంట్లు లేవనే కారణంతో అమెరికా ప్రభుత్వం అరెస్టుచేసి, ఖైదు చేసింది. అమెరికా 2017లో దేశాన్ని గుర్తించి, ప్రోత్సహించిన అంతర్యుద్ధం ఫలితంగా దక్షిణ సూడాన్‌లో 2.3 మిలియన్ల శరణార్థులు, 1.87 మిలియన్ల నిరాశ్రయులు ఉన్నారు. అమెరికా తయారుచేసి, నిధులు అందజేసిన సాయుధ తిరుగుబాటు గ్రూపులు 2003 నుండి దేశాన్ని విభజించడానికి, సాయుధ తిరుగుబాటు ద్వారా ఆధిపత్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఆ గ్రూపులు 30 తిరుగుబాటు గ్రూపులుగా మారిన ఫలితంగా నిత్యం, దేశంలో హింస, సాయుధ ఘర్షణలు కొనసాగుతున్నాయి.

2022లో ఉక్రెయిన్ పై రష్యా దాడి సందర్భంగా ఉప్పటికే 30 లక్షల మంది శరణార్థులుగా మారారు.

సామ్రాజ్యవాదాన్ని ఓడించకుండా విస్థాపన సమస్యను పరిష్కరించలేం.

ప్రపంచ సోషలిస్టు విప్లవమే పరిష్కారం.

❍


# ప్రజల సంక్షేమం పట్టని కేంద్ర బడ్జెట్ 2022-23
# అమృతకాల్ బడ్జెట్ కాదు మృతకాల్ బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన నూతన బడ్జెట్ 2022-23 అన్ని సెక్షన్ల ప్రజలను నిరాశకు గురిచేసింది. 25 సం।।ల భవిష్యత్ ప్రణాళికతో అమృత్‌కాల్ బడ్జెట్ అని ఎంత సొంత డబ్బా కొట్టుకున్నా లెక్కల్లో మాత్రం అన్నీ కోతలే కనబడుతున్నాయి. 39.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం 27.53 లక్షల కోట్లు మాత్రమే రాబడి వుంది. మిగిలిన 12 లక్షల కోట్ల రూ।। (23శాతం) అప్పులు చేయాల్సిందే లేదా ఆస్తులు తెగనమ్మాల్సిందే. ఇప్పటికే చేసిన అప్పులు, వడ్డీలు కోసం 11 లక్షల కోట్ల రూ।। (20శాతంకు మించి) ఈ బడ్జెట్ నుండి చెల్లింపులు వున్నాయి. ఖర్చుల్లో 20 శాతానికి పైగా వడ్డీలు, అప్పుల చెల్లింపులకే పోతుంది. ద్రవ్యలోటును 6.4 శాతంగా మదింపు వేశారు. మోది అధికారంలోకి వచ్చిన నాటికి దేశం అప్పు 62 వేల కోట్ల రూ।।లు, అది నేటికి 1 లక్ష 36 వేల కోట్లకు పెరిగింది. పాత, కొత్త అప్పులు, వడ్డీలు వాటి చెల్లింపుల కోసం కొత్తగా చేసే అప్పులు కలిసి రాబోయే భవిష్యత్తు బడ్జెట్‌లో ‘అమృత్‌కాల్’ ఎంత గొప్పగా వుంటుందో వూహించడం కష్టం కాదు.

**2022-23 బడ్జెట్ సమగ్ర స్వరూపం:**

| వివరం<br>రూ. కోట్లలో | 2021-22<br>(బ.అం) | 2021-22<br>(స.అం) | 2022-23<br>అంచనాలు |
|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు | 17,88,424 | 20,78,936 | 22,04.422 |
| ఎ) పన్ను ఆదాయం | 15,45,396 | 17,65,145 | 19,34,771 |
| బి) పన్నేతర ఆదాయం | 2,43,028 | 3,13,791 | 2,69,651 |
| 2. మూలధన వసూళ్లు | 16,94,812 | 16,91,064 | 17,40,487 |
| ఎ) రుణ వసూళ్లు | 13,000 | 21,975 | 14,291 |
| బి) ఇతర వసూళ్లు | 1,75,000 | 78,000 | 65,000 |
| సి) రుణాలు | 15,06,812 | 15,91,089 | 16,61,196 |
| 3. మొత్తం వసూళ్లు | 34,83,236 | 37,70,000 | 39,44,909 |
| 4) పథకాలకు వ్యయం | 29,29,000 | 31,67,289 | 31,94,663 |
| 5) పథకేతర వ్యయం | 5,54,236 | 6,02,711 | 7,50,246 |
| 6) మొత్తం వ్యయం | 34,83,236 | 37,70,000 | 39,44,909 |
| 7) రెవెన్యూ లోటు | 11,40,576 | 10,88352 | 9,90,241 |
| 8) ద్రవ్య లోటు | 15,06,812 | 15,91,089 | 16,61,196 |
| 2022-23 సంవత్సరానికి బడ్జెట్ మొత్తం వ్యయం రూ.39,44,909 | | | |

మిగతా బడ్జెట్‌ల మాదిరిగానే ఈసారి కూడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పన్నుపై సర్‌చార్జ్ 5 శాతం (12 నుంచి 7 శాతానికి) తగ్గించింది. ఉద్యోగులు చెల్లించే పన్ను విషయంలో మాత్రం ఎటువంటి మార్పు చేయలేదు. జీ.ఎస్.టీ.ని 18శాతం నుండి తగ్గించాలన్న విజ్ఞప్తిని వినలేదు. మధ్యతరగతి ఉద్యోగులు కోరుకున్న ఇన్‌కంటాక్స్ రాయితీ పరిమితిని పెంచలేదు. జీవిత భీమా ప్రీమియంలకు ప్రత్యేక ఆదాయ పన్ను రాయితీలు గురించి పట్టించుకోలేదు.




ఆవిధంగా ప్రజల నుండి పిండుకునే పన్నులకు ఏ రాయితీలు లేవు. **టేబుల్**

ఈ బడ్జెట్ అవసరాలకు 65,000 కోట్ల రూ।। కోసం ఎయిర్ ఇండియాతో పాటు మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మాలని నిర్ణయించారు. ఈ బడ్జెట్ అంతా ప్రజల గోళ్ళు వూడగొట్టి పన్నులు వసూలు చేయటం, ప్రజల ఆస్తుల్ని అమ్మటం, దొరికిన కాడికి దేశ, విదేశీ కార్పొరేట్ల నుండి, బ్యాంకుల నుండి అప్పులు తెచ్చి దేశ ఆర్థిక పరిస్థితిని గుల్ల చేయటంగానే వుంది.

బడ్జెట్ ఖర్చుల ప్రతిపాదనలలోకి వెళితే...

ఎలక్ట్రానిక్, డిజిటల్ రంగాలకు, హైవేలు, రైల్వేల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో అధిక మొత్తాల కేటాయింపు ఉంది. గోదావరి, కృష్ణ, కావేరి నదుల అనుసంధానానికి ప్రతిపాదన కూడా ఇందులో ఒకటి.

దేశ రక్షణకు 5.25 లక్షల కోట్లు, హెూంశాఖకు 1,85,776 కోట్లు. కేంద్ర పథకాలకు 16.24లక్షల కోట్ల రూ॥ కేటాయించారు. జీతభత్యాలకు, పింఛన్లకు 6.92 లక్షల కోట్లు, ఇతరత్రా కేంద్రం చేసే ఖర్చులు 11.33 లక్షల కోట్లు. రాష్ట్రాలకి బదలాయింపులు 4.96 లక్షల కోట్లు. గత ఏడాదికి మించి ఈ ఏడాది జాతీయ రహదారులు, రోడ్లు, రవాణాకు 1.18లక్షల కోట్ల నుండి 1.99లక్షల కోట్లకు పెంచారు.

ప్రాధాన్యతా రంగాలకు మొండి చేయి చూపిన నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌ను బూస్టర్ బడ్జెట్ అని కీర్తించింది. దేశాభివృద్ధికి యిది బ్లూప్రింట్ అని కూడా అన్నది. ఈ బడ్జెట్‌లోని 4 ప్రధాన సూత్రాలు 1. ప్రధాని గతి శక్తి యోజన, 2. పారదర్శకమైన సమీకృతాభివృద్ధి, 3. అభివృద్ధి ఆధారిత పెట్టుబడులు, 4. పరిశ్రమలకు ఆర్థిక వూతం. వీటినే లక్ష్యాలుగా ఆమె ప్రకటించింది. 25 వేల కిలో మీటర్ల రోడ్లు విస్తీర్ణం చేసి ప్రధాని గతిశక్తి ప్లాన్‌ను విజయవంతం చేస్తే ఈ అభివృద్ధిని చూసి భారతదేశంలోకి పెట్టుబడులు వస్తాయని, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆమె పార్లమెంట్‌లో గొప్ప ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించింది. గత అంకెల గారడీని మించిన నేటి మాటల గారడీ వలన దేశ ప్రజలకు దానితో ఒరిగేదేమి కనబడడంలేదు.

జలశక్తి మంత్రిత్వశాఖకు 86 వేల కోట్ల రూ॥లు కేటాయించారు. తాగునీరు ప్రస్తావనే తప్ప సాగునీటి అభివృద్ధికి కేటాయింపులు లేవు. గృహ నిర్మాణాల కోసం 48 వేల కోట్ల రూ॥లు కేటాయించారు. 2015-16లో రైతుల తలసరి ఆదాయం నెలకు 8,000 రూ॥లు వుంటే 5 ఏళ్ల తరువాత 2021లో 13,000 రూ॥లకు పెరిగింది. ద్రవ్యోల్బణం రేటుని బట్టి చూస్తే అది 21,000 వేల రూ॥లు వుండాలి. 2022 కల్లా రైతుల నెలసరి ఆదాయం రెండింతలు చేస్తామన్న హామీ నెరవేరలేదు. కానీ, ద్రవ్యోల్బణం మాత్రం అనేక రెట్లు పెరిగింది.

### సబ్సిడీల కోత

పెట్రోలియం - 6,517 కోట్ల రూ॥నుండి 5,183 కోట్ల రూ॥లకు,
ఎరువులు - 1,40,000 కోట్ల రూ॥నుండి 1,05,000 కోట్ల రూ॥లకు,
ఆహారం - 2,86,219 కోట్ల రూ॥నుండి 2,06,481 కోట్ల రూ॥లకు,
మధ్యాహ్న భోజన పథకం- 11,500 కోట్ల రూ॥నుండి 10,233 కోట్ల రూ॥లకు,
పంటల బీమా - 15,998 కోట్ల రూ॥నుండి 15,500 కోట్ల రూ॥లకు,
జాతీయ ఉపాధిహామీ పథకం-98,000 కోట్ల రూ॥నుండి 73,300 కోట్ల రూ॥లకు తగ్గించారు.
ఆరోగ్యం - 85,915 కోట్ల రూ॥ నుండి 86,606 కోట్ల రూ॥లు వున్నా గానీ ప్రస్తుత కరోనా క్లిష్ట పరిస్థితుల్లో తక్కువే. మరల కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రజల జీవితాలు బలిగావలసిందే.

ఈ బడ్జెట్‌లో ప్రజలకి ఉపయోగపడే కొత్త పథకాలు, కొత్త ప్రాజెక్టులు లేవు. నిరుద్యోగుల విషయంలో కేంద్రం తీసుకున్న చర్యలు ఏమీ లేవు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సం॥నికి 2 కోట్ల వుద్యోగాలు ఇస్తానన్న వాగ్దానం 7 సం॥ పాలన తర్వాత కూడా నెరవేరలేదు. ఇప్పుడు కొత్తగా వచ్చే 5 ఏళ్ళలో 60 లక్షల వుద్యోగాలు (సంవత్సరానికి 12 లక్షలు అంటే నెలకో లక్ష) ఇస్తామని ఈ బడ్జెట్ సందర్భంగా కొత్త పాట పాడుతోంది.

గత బడ్జెట్‌తో పోల్చుకున్నప్పుడు ఈ బడ్జెట్‌లో అన్నీ కోతలే. ఉపాధి హామీ పథకానికి ఇచ్చే నిధులు 98,000 కోట్ల రూ॥ నుండి 73,000 కోట్ల రూ॥లకు కుదించారు. గ్రామీణాభివృద్ధి పథకానికి కేటాయింపులు తగ్గించారు. మన్‌రేగా పథకానికి 18,000 కోట్ల రూ॥ కోత విధించారు. 1,53,000 కోట్ల నుంచి 1,35,000 కోట్ల రూ॥లకి తగ్గించారు. ప్రధాన మంత్రి గరీబ్‌కల్యాణ్ యోజన ప్రస్తావనే లేదు. చారిత్రక రైతాంగ పోరాట నేపధ్యంలో వ్యవసాయ రంగానికి కొత్తగా కేటాయింపులు లేవు. యూరియాపై 12,708కోట్లు, ఇతర ఎరువులపై 22,190కోట్ల రూ॥ల సబ్సిడీలను తగ్గించారు. పండించినపంటకు గిట్టుబాటు ధర (ఎమ్ఎస్‌పి) ప్రకటించలేదు. ఆందోళన చేస్తూ మృతి చెందిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు. ఎరువుల రాయితీలు 25 శాతం, ఆహార సబ్సిడీలో 28 శాతం, పెట్రోలియం ఉత్పత్తుల సబ్సిడీలో 11 శాతం కోత విధించడంతో ప్రజల పై మరింత భారం పడింది. ఈ బడ్జెట్‌లో నిరుపేదలకు యిచ్చే ఆహార సబ్సిడీని 2.86 లక్షల కోట్ల నుండి 2.06 లక్షల కోట్ల (80,000)కు తగ్గించింది. గ్రామీణాభివృద్ధికి అనేక ప్రజా సంక్షేమ పథకాలకు, గ్రామీణ రంగాలకు కేటాయింపులు తగ్గిపోయాయి.

2021-2022 సం॥లో ఎమ్ఎస్‌పి కోసం 400 కోట్ల రూ॥లు కేటాయించిన ప్రభుత్వం ఈ సం॥ పూర్తిగా తగ్గించి 1 కోటి రూ॥ మాత్రం కేటాయించింది. ఇది రైతుల పోరాటానికి జవాబుగా కక్షసాధింపుతో తీసుకున్న నిర్ణయం.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 23 కోట్ల మందికి రేషన్ కార్డులు లభించి వాటి ద్వారా 85 కోట్ల మంది లబ్ది పొందుతున్నారు. ఈ బడ్జెట్‌లో 80,000 కోట్ల రూ॥లు కోత విధించడం ద్వారా కార్డుల సంఖ్య తగ్గి లబ్దిదారులు కోట్ల సంఖ్యలో ఆకలి బాధలకు బలవుతారు.

2019లో కార్పొరేటు పన్నులను 30 శాతం నుండి 22 శాతంకి తగ్గించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు 16,000 కోట్ల రూ॥ తగ్గించడంతో పంట సేకరణ కూడా తగ్గుతుంది. 2020-2021లో ఎఫ్‌సిఐ 248 లక్షల కోట్లు రూ॥ వెచ్చించి

1286 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించింది. 2021-2022లో 237 లక్షల కోట్ల రూ॥ వెచ్చించి 1208 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను మాత్రమే సేకరించారు. ఈ సంవత్సరం మరీ తగ్గుతుంది.

సంక్షేమానికి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు అంతంత మాత్రమే. గత బడ్జెట్‌తో పోలిస్తే ఆరోగ్యానికి కరోనా మహమ్మారి కష్టకాలంలో కూడా కేటాయింపులు తగ్గించారు. ప్రపంచంలో అన్ని దేశాలు ఆరోగ్య రంగానికి బడ్జెట్ పెంచితే మన కేంద్ర ప్రభుత్వం 1400 కోట్ల రూ॥ తగ్గించింది. జీడిపిలో 3 శాతం కేటాయించాలని సర్వే ప్రతిపాదనలు వున్నప్పటికీ ఇప్పుడు 1.5 శాతానికి మాత్రమే పరిమితమయ్యింది. దేశ వ్యాప్తంగా ప్రజారోగ్య వ్యవస్థలో ఆరోగ్య సిబ్బంది కొరత తీవ్ర స్థాయిలో వుంది. దీనిని పరిష్కరించకుండా కొత్త పదాలతో నూతనంగా ప్రవేశపెడుతున్న డిజిటల్ హెల్త్ మిషన్ వలన పేదలకు ఒరిగేది ఏమీ లేదు. అత్యంత కీలకమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. బడ్జెట్‌లో వీటికి ప్రాధాన్యత యివ్వలేదు.

విద్యారంగం కూడా నిర్లక్ష్యానికి గురైంది. ఉన్నత విద్యలో ప్రమాణాలు తగ్గడంతో పాటు విద్యా వ్యాపారానికి పాలక వర్గాలు దాసోహం చేస్తూ బడుగు వర్గాల పిల్లలు చదివే పాఠశాలల్ని వేల సంఖ్యలో మూసివేస్తున్నారు. విద్య కోసం కేటాయించిన దాన్లో అధిక భాగం డిజిటల్ చదువుల కోసమే వెచ్చిస్తున్నారు. ఆన్ లైన్ విద్య పేద ప్రజలకు అందుబాటులో లేనిది.

మైనారిటీల మదరసాల మరియు విద్యా పథకంకు కేటాయింపుల్లో గతంతో పోల్చితే 14 కోట్లు (174 నుండి 160 కోట్లకు)కు తగ్గింది. నయా మంజిల్ పథకానికి 87 కోట్ల నుండి 46 కోట్లు (41 కోట్లు)కి తగ్గింది. మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌కు కేటాయింపులు 99 శాతం తగ్గించారు. 90 కోట్ల నుండి 1 లక్షకు కుదించారు. ఈ బడ్జెట్‌లో మైనారిటీల విద్య పట్ల ఎంత నిర్లక్ష్యం వుందో స్పష్టమవుతోంది.

**కేంద్ర బడ్జెట్‌లో మూలవాసీ జన జీవితాల కోసం కేటాయించినది 2.26 శాతం మాత్రమే.**

2011 జనగణనాల ప్రకారం దేశ జనాభాలో ఆదివాసీ జనాభా 8.6 శాతం ఉంది. మన దేశ బడ్జెట్ దాదాపు 16 శాతం పెరిగి రూ.35 లక్షల కోట్లు నుండి రూ.40 లక్షల కోట్లకు చేరింది. కానీ వీరి కోసం ప్రభుత్వాలు వెచ్చిస్తున్నది అందులో నాల్గవ వంతైనా లేదు. 2021-22లో కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీ మంత్రిత్వ శాఖకు మంజూరైన నిధులు రూ. 7,484 కోట్లు. వీటిలో ఖర్చైనవి రూ. 6,126 కోట్లు. అంటే మంత్రిత్వ శాఖ 19 శాతం నిధులను నిర్వీర్యం చేసింది. గత బడ్జెట్‌లో వారికి కేటాయించిన రూ.292 కోట్ల స్కాలర్‌షిప్ డబ్బులైనా అందివ్వలేదు. ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలకు మాత్రం రూ. 400 కోట్లు కేంద్రం తన బడ్జెట్‌లో కేటాయించింది. ఆదివాసీ పిల్లల మధ్యాహ్న భోజనాలకు కేటాయించిన రూ.300 కోట్లు బడిలో పేద పిల్లలు కడుపాకలితో నకనకలాడినా వాళ్ల పేరు మీద ఉన్న వాళ్ల డబ్బుల్లో నుండి పైసా ఖర్చు చేయలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మూలవాసీ విశ్వ విద్యాలయాలు అన్నారు, రెండుకోట్ల రూపాయల నిధులు కేటాయిస్తామన్నారు. కానీ చివరన 47 లక్షలతోనే సరిపుచ్చారు. ఇక ఈసారైతే రెండు కోట్ల బదులు కోటిన్నరే మంజూరు చేశారు. గత ఏడాది కేంద్రం తన బడ్జెట్‌లో అటవీ ఉత్పత్తుల సేకరణకు రూ.155 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్ నుండి కేవలం రూ. 115 కోట్లు మాత్రమే అటవీ ఉత్పత్తులకు విడుదల చేశారు. స్పెషల్ ట్రైబల్ కాంపొనెంట్స్ నుండి గ్యాస్ సిలిండర్ల నిధులు రూ. 1,064 కోట్ల నుండి ప్రస్తుత బడ్జెట్‌లో ఎకాఎకి రూ.172 కోట్లకు తగ్గించారు. జాతీయ రహదారుల నిర్మాణానికి రూ. 4,500 కోట్లు మళ్లించి దానిని మూలవాసీలపై ఖర్చుగా చూపుతున్నారు. కేంద్రం విదిలించే పెన్షన్ రూ.2,000లు. పేద ఆదివాసీవిధవరాళ్ల పెన్షన్ నైనా నయా పైసా పెంచలేదు.

వర్తక రంగంలో ఎగుమతుల కన్నా దిగుమతులు పెరిగి వర్తకపు లోటు 17.94 బిలియన్ డాలర్లకు పెరిగింది. మన దగ్గర విదేశీ మారక ద్రవ్యం 12 నెలలకి సరిపడా వుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య లోటు పెరిగే సూచనలే కనబడుతున్నాయి. అమెరికా, యూరప్‌లలో పెరిగే ద్రవ్యోల్బణం కారణంగా అక్కడి బ్యాంకులు వడ్డీరేట్లు పెంచితే మన దేశంలోకి వచ్చిన ఎఫ్‌డీఐ డాలర్లు బయటికి ప్రవహిస్తాయి. నేటి ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకపు విలువ దిగజారుతున్నది. విదేశీ మారక ద్రవ్యం క్రమంగా తరిగిపోయి సంక్షోభంలో పడతాం. ఈ సం॥ అభివృద్ధి రేటు 9.2 శాతం అని, రాబోయే సం॥లో 8 నుండి 8.5 శాతం వుంటుందని ఆర్థిక మంత్రి ప్రకటించింది.

గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు ఈ బడ్జెట్ 13 శాతం అధికంగా వున్నా (అది సవరించిన అంచనాల కన్నా 4.6 శాతం మాత్రమే ఎక్కువ), పెరిగిన ద్రవ్యోల్బణం రేటు (6.9 శాతం) కారణంగా వచ్చే ఏడాది వ్యయం నిజవిలువ ఈ ఏడాది బడ్జెట్ కన్నా తక్కువగా వుంటుందన్నది యదార్ధం. కాబట్టి ప్రభుత్వం చెబుతున్న వృద్ధి రేటు (8.5 శాతం) సాధించడం సాధ్యం కాదు.

నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టే నాటికి దేశంలో 5 రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనదన్న విషయం అన్ని సెక్షన్ల నుండి వచ్చిన నిరసనలు తెలియ జేస్తున్నాయి. ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు తప్ప ఏ వర్గానికి మేలు చేకూర్చేలా లేదు సరికదా మరింత దిగజార్చే విధంగా ఉందని అన్ని రాజకీయ పార్టీలు, మీడియా సంస్థలు, ఆఖరికి కేంద్ర ప్రభుత్వానికి మద్దతునిచ్చిన మేథావులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ బడ్జెట్‌లో చూపిన ఆర్థికాభివృద్ధి అంకెల గారడీ అని, వాస్తవం దానికి భిన్నంగా ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ధరలు భారమై బతకడం కష్టంగా ఉన్న బడుగు జీవులపై ఎన్నికల తర్వాత ధరలు పెంచే, కొత్తగా పన్నులు వేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అంతర్జాతీయ మార్కెటులో చమురు ధరలు

పెరగడం, తాజాగా ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా తలెత్తే ఎగుమతి–దిగుమతుల సమస్యలు వలన కలిగే పరిణామాలు కూడా పరోక్షంగా ధరలు పెరగడానికి కారణమవుతాయి. అంటే రోజువారీ నిత్యావసరాల కోసం సంపాదించుకోవడం కూడా భారమవుతుంది.

దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి కార్పోరేట్లుకు అప్పగించడంతో లక్షలాది మంది రోడ్డున పడ్డారు. ఉపాధి అవకాశాలు మూసుకుపోతున్నాయి. అన్ని సెక్షన్ల ప్రజలు ఆకలి, దరిద్రం, అప్పులు వంటి సమస్యలకు పరిష్కారం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతుల, చేనేత కార్మికుల, నిరుద్యోగుల, చిన్న వ్యాపారుల, మధ్యతరగతి ఉద్యోగుల, సామాజికంగా వెనుకబడిన సెక్షన్ల ప్రజలు రోజూ ఆత్మహత్యలు చేసుకుంటున్న వార్తలు అనేకం పత్రికల్లో కనబడుతున్నాయి. కరోనా మహమ్మారి మరణాల కన్నా ఆకలి, ఆత్మహత్యల మరణాల సంఖ్య పెరుగుతున్నది. ఈ ఆత్మహత్యలు ఆగేందుకు, ఈ సెక్షన్ల ప్రజల బతుకుల్లో విశ్వాసం కలిగించేందుకు, కనీసమైన వెసులుబాటు దొరికేందుకు దారి చూపే విధంగా ఈ బడ్జెట్ లేకపోవడంతో దీనిని 'శూన్య' బడ్జెట్ అని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బడ్జెట్‌తో ప్రయాణం కీలుగుర్రం పై స్వారీ చేసినట్లే అంటూ పత్రికలో కార్టూన్ కూడా వేశారు.

గుజరాత్ గిఫ్ట్ సిటీ గురించి తప్ప ఇతర రాష్ట్రాలకు, సిటీలకు ఈ బడ్జెట్ వలన కలిగే ప్రయోజనం ఏమీ లేదు. మోదీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు అన్నీ భారత ఆర్థిక వ్యవస్థను అత్యంత వేగంగా ప్రైవేటీకరించడానికి చేస్తున్న ప్రయత్నాలే తప్ప మరొకటి కాదు. విదేశీ, స్వదేశీ కార్పోరేట్ శక్తులకు మన సర్వ సంపదలను, దేశ ప్రజల శ్రమను కారుచౌకగా అర్పించడంలోనే అభివృద్ధిని, ఆత్మనిర్భర భారతాన్ని వీక్షించే వారికి ప్రధాన మంత్రి గతిశక్తి ప్రాధాన్యత చూడముచ్చటగా కనబడుతుండవచ్చు. కానీ అంతర్జాతీయ ఆకలి సూచికలోని 116 దేశాల జాబితాలో భారతదేశం 101వ స్థానంలో ఉంది అన్న నిజాన్ని కాదనలేం కదా! ప్రజలకు దూరంగా, ప్రగతికి ఏమాత్రం తోడ్పడని విధంగా ఉంది బడ్జెట్.

దేశంలో వృద్ధి రేటు 7 శాతంకు తగ్గే సూచనాలు కనబడుతున్నాయి. ఆర్.బీ.ఐ. దాన్ని కట్టడి చేయడానికి వడ్డీ రేట్లు పెంచే విధానాన్ని అనుసరిస్తే వృద్ధిరేటు పడిపోతుంది. పెంచకపోతే రేటింగ్ ఏజెన్సీలు ఊరుకోవు. ఆత్మనిర్భరత లేని ఈ ఆర్థికానికి స్వతంత్ర ప్రతిపత్తి కూడా ఉండదు అనే విషయం అర్థం అవుతుంది.

బడ్జెట్ దృష్టి కార్పొరేట్ శక్తుల వ్యక్తిగత సంపదల పెరుగుదల మీదనే ఉంది తప్ప ప్రజల సంక్షేమం పట్ల లేదు. 'స్వతంత్ర' భారతంలో రోజు రోజుకు అసమానతలు పెరిగి మోదీ హయాంలో అవి మరింతగా వేగాన్ని పుంజుకున్నాయి. పది శాతం వ్యక్తుల వద్ద 57 శాతం సంపద పోగుపడి, 50 శాతం ప్రజలకు 6శాతం సంపద మాత్రమే దొరుకుతుంది. అంటే మోది ప్రవేశపెడుతున్న బడ్జెట్ ఏ వర్గ ప్రయోజనాలను కాపాడుతున్నదో, అసమానతలు ఏ విధంగా పెంచుతున్నదో అర్థం అవుతున్నది. సగానికి పైగా ప్రజలకు దొరికింది ఆకలి, అర్ధాకలి బతుకులే.

ఆక్స్‌ఫాం ప్రకటించిన గణాంకాల ప్రకారం గత ఒక్క ఏడాదిలోనే 16 కోట్ల మంది కొత్తగా పేదరికంలోకి నెట్టబడ్డారు. 84 శాతం ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టాయి. 102 మంది శత కోటీశ్వర్ల సంఖ్య 142కు పెరిగింది. వారి సంపద 23 లక్షల కోట్ల నుండి 53 లక్షల కోట్లకు పెరిగింది. జాతీయ ఆదాయంలో 57 శాతం, జాతి సంపదలో 77 శాతం ఈ సంపన్నుల చేతుల్లోనే వుంది.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు సంపద అసమానతలను పెంచుతున్నాయని, కార్పొరేటు శక్తులు మరింత సంపన్నులు అవుతున్నారని, ఉపాధి రహిత అభివృద్ధి జరుగుతున్నదని అనేక అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజల కనీస అవసరాలను నిర్లక్ష్యం చేసి కార్పొరేట్లకు అనుకూలంగా సంస్కరణలకు పెద్ద పీట వేయటం మోది ప్రభుత్వ దోపిడీ వర్గాల అనుకూల నైజాన్ని బయటపెడుతుంది.

సంపన్న వర్గాలకు వుపయోగపడే విమానాశ్రయాలు, ఓడరేవులు, విశాలమైన రోడ్లు నిర్మించడం కన్నా పేద ప్రజల జీవితాలను మెరుగుపరిచే అందరికీ విద్య, ఆరోగ్యం, గృహ వసతి, శుభ్రమైన పరిసరాలు, ఆహార భద్రత వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం చేపట్టాల్సి వుంది. దానికి భిన్నంగా ప్రధాన మంత్రి గతిశక్తి యోజన వున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను వేగంగా ప్రైవేటీకరించి పెట్టుబడులను ఉపసంహరించటం లాంటి నిర్ణయాలు కార్పొరేటు సంస్థలకు సంతోషం కలిగించేవే. డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టడం కూడా ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల వ్యాపార లావాదేవీలకు ఉపకరించేవే.

నేడు భారతదేశంలో 40 నుండి 50 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు 13శాతానికి కుదించబడ్డాయి. లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాలకు వ్యతిరేకంగా ఒక సం॥ కాలం పాటు పోరాడిన రైతులు గిట్టుబాటు ధరల తక్షణ సమస్యతో బాటు అనేక సమస్యలను ముందుకు తెచ్చి చూపారు. అయినాగాని ఈ బడ్జెట్‌లో రైతాంగ సమస్యల పట్ల పూర్తి నిర్లక్ష్యం వ్యక్తమయ్యింది. మధ్య తరగతి, దిగువ తరగతి ఉద్యోగుల బతుకులు భారంగా మారిన పరిస్థితులల్లో ఆదాయపు పన్ను నుండి మినహాయింపును డిమాండ్ చేస్తూ ఉద్యోగస్తులు సమ్మెలు చేసినా ఈ బడ్జెట్‌లో కనీస ఆదాయిపు పన్ను పరిమితిని పెంచలేదు. అందుకే ఈ బడ్జెట్‌ను పన్నులు వసూలు బడ్జెట్, ఉపాధి రహిత, సంక్షేమ పథకాల కోతల బడ్జెట్ అనీ సర్వత్రా అంటున్నారు.

ఇది పాలకుల దృష్టిలో అమృత్ కాల్ బడ్జెట్ అయితే ప్రజల దృష్టిలో ఇది ఆకలి చావులు పెంచే మృత్‌కాల్ బడ్జెట్.

# 'మార్చి-8, అంతర్జాతీయ మహిళా దినం' 112 వ వార్షికోత్సవం సందర్భంగా దేశంలోమహిళలపై పెరుగుతున్న మనువాద పితృస్వామ్య దాడులకి, రాజ్యహింసకి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం! స్త్రీ పురుష సమానత్వం కై పోరాడుదాం!

అంతర్జాతీయ శ్రామిక మహిళల వారసత్వానికి ప్రతీకగా నిలిచిన 'మార్చి 8, అంతర్జాతీయ మహిళాదినం' ను గత 112 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాపితంగా పీడిత వర్గాల, సెక్షన్ల మహిళలు తమ ప్రజాస్వామిక హక్కుల సాధనకై, స్త్రీ పురుష సమానత్వ సాధనకై దిశా నిర్దేశం చేసుకునే దినంగా, పోరాట దినంగా జరుపుకుంటున్నారు. 1910లో జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారాజెట్కిన్ నాయకత్వంలో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు మహిళల సమావేశంలో అప్పటి వరకు జరిగిన శ్రామిక మహిళల పోరాటాలను ప్రేరణగా తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా పీడిత మహిళలను పోరాటాల్లో సంఘటిత పరిచే లక్ష్యంతో మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా పీడిత వర్గాల మహిళలు మార్చి 8ని పోరాట దినంగా జరుపుకుంటుంటే, మరోపక్క పీడక దోపిడీ వర్గాలు దాన్ని లాంఛనప్రాయంగా మార్చి వేసి మహిళలను పోరాట మార్గం నుండి పక్కదోవ పట్టిస్తున్నాయి. అయినప్పటికీ నిత్యం సమస్యలతో సతమతమవుతున్న మహిళలు సమస్యల పరిష్కారానికై, తమ హక్కుల సాధనకై పోరాటాలలో ముందుంటున్నారు. మహిళల పోరాట చైతన్యాన్ని చూసి సహించలేని పాలక వర్గాలు మహిళలపై తీవ్ర అణచివేతని కొనసాగిస్తున్నాయి. బిజెపి పాలనలోని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తులు మనువాద పితృస్వామ్య దృష్టితో మహిళల పై మరింత క్రూరంగా దాడులు చేస్తున్నాయి. మహిళలు అన్ని రకాల దోపిడీ అణచివేతల నుండి విముక్తిని పొందాలంటే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల్ని ఓడించాలి. కాలం చెల్లిన మనువాద పితృస్వామ్య విధానాలను అమలు చేస్తూ మహిళల్ని అణిచివేయడాన్ని వ్యతిరేకిస్తూ మార్చి 8 స్ఫూర్తితో ఉద్యమించాలి.

భారతదేశంలో వర్ణవ్యవస్థ రూపంలో వర్గసమాజం ఏర్పడటంతో వేల సంllలుగా వర్ణం పేరుతో, కులం పేరుతో పీడిత కులాలను అణిచివేస్తున్నారు. మనుధర్మ శాస్త్రంలో చెప్పిన విధంగా స్త్రీలపై ఘోరమైన పితృస్వామ్య అణచివేత కొనసాగుతున్నది. పీడిత కులాలకు, స్త్రీలకు ఎటువంటి హక్కులు లేకుండా, స్వాతంత్ర్యం లేకుండా దోపిడీ అణచివేతలకి గురి చేశారు. విద్యకు దూరం చేశారు. పీడిత కులాల పై, స్త్రీల పై జరిగే దోపిడీ అణచివేతల్ని వ్యతిరేకిస్తూ జ్యోతిబా పూలే, అంబేద్కర్, పెరియార్ లాంటి వారు పోరాడారు. 1854-55 సంllల నుండి మహిళలకు విద్యని అందించడానికి జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే ఎంతో కృషి చేసి, మార్గదర్శకులయ్యారు. 16 పాఠశాలలు నిర్మించి విద్య అందించారు. దేశంలోనే పీడిత తాడిత నిరుపేద శ్రామిక మహిళల తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి నిలిచింది. ఫాతిమా షేక్ సావిత్రీబాయితో కలిసి అణగారిన వర్గాల మహిళలు, పిల్లలకు అక్షర జ్ఞానం అందించింది. మత మైనారిటీలలో తొలి ఉపాధ్యాయురాలిగా నిలిచింది. సావిత్రీబాయి మహిళలకి విద్యగరపడాన్ని వ్యతిరేకిస్తూ నరనరాన మనువాద భావాలు నిండిన సమాజం ఎన్నో విధాలుగా అవమానించినా గానీ వాటిని సహిస్తూ విద్యని అందించిన ధీర వనిత. సావిత్రీబాయితో పాటు ఫాతిమా షేక్ కూడా అనేక కష్టాలను, అవమానాలను ఎదుర్కొని ధైర్యంగా నిలిచింది. సావిత్రీబాయి, ఫాతిమా కలిసి జ్యోతిబా పూలే ప్రారంభించిన విద్యా సంస్థలను ముందుండి నడిపారు. సత్యశోధక్ ఉద్యమంలో భాగమై అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. జ్యోతిబా పూలే, సావిత్రీ బాయి సమాజంలోని దురాచారాలను, మూఢనమ్మకాలను తీవ్రంగా ఖండించారు. బాల్య వివాహాలను, సతీ సహగమనాన్ని వ్యతిరేకించారు. వితంతు వివాహాలు జరిపించారు. బ్రాహ్మణీయ హిందూ ఛాందస భావాలు బలంగా వున్న ఆనాటి కాలంలోనే మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకిస్తూ, అడ్డంకులను ఛేదిస్తూ ఆ జంట జీవితాంతం శ్రమించారు. నేడు మన దేశంలో హిందుత్వ శక్తులు రాజ్య మేలుతున్నాయి. సనాతన బ్రాహ్మణవాదం ప్రజల మెదళ్ల పై స్వారీ చేస్తున్నది. దేశంలో మహిళల పై అత్యాచారాలు, హత్యలు గతం కంటే పెరిగిపోయాయి. హిందుత్వ మత విద్వేష రాజకీయాలకు మైనారిటీ మతాల మహిళలు బలవుతున్నారు. కుటుంబ హింస, రాజ్యహింసలతో సతమతమవుతున్న మహిళలు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాల పై మున్నెన్నటి కన్నా ధైర్యంగా, సాహసంగా సావిత్రీ బాయి, ఫాతిమా షేక్ అడుగు జాడల్లో ధ్వజమెత్తాల్సిన సమయమిది.

మహిళల విషయంలో మనుధర్మ శాస్త్రం అత్యంత ప్రతీఘాతుకమైనది. స్త్రీని అన్ని రకాలుగా అధమ స్థానంలోకి నెట్టింది. పశువులతో సమాన స్థాయిలో నిలబెట్టింది. కుటుంబం, సమాజం అంతా మహిళను అదుపులో వుంచాలన్నది. నియమాలను ఉల్లంఘించిన మహిళలకు ముఖ్యంగా పీడిత కులాల మహిళలకైతే భయంకరమైన భౌతిక శిక్షలు విధించాలన్నది. స్త్రీలను వ్యక్తిగత

ఆస్తిగా పరిగణించి వంటింటికే పరిమితం చేసింది. వారసులను అందించడమే ధర్మంగా చెప్పింది. మహిళలకు సంపద పై హక్కును నిరాకరించింది. మహిళ ఎల్లప్పుడు పురుషుడి అధీనంలోనే వుండాలంటూ సమాజాన్ని పురుషాధిక్య భావజాలంతో నింపింది. స్త్రీల నడవడికను ఎల్లప్పుడు అనుమానించాలని చెపుతూ స్త్రీకి ఏ రకమైన స్వాతంత్ర్యం వుండకూడదన్నది. కట్టు బొట్టును కూడా నిర్దేశించింది. కులాంతర, మతాంతర వివాహాలను ఘోరమైన నేరంగా పరిగణించి వారికి మరణశిక్ష విధించాలన్నది. వేల యేండ్ల నుండి సమాజంలో వున్న ఈ భావజాలాన్ని సమర్ధించే మనువాద హిందుత్వ శక్తులు అధికారంలోకి రావడం వల్ల మన దేశంలో మహిళల పై ఇంటా, బయటా వివిధ రూపాల్లో భౌతిక దాడులు, లైంగిక దాడులు, అత్యాచారాలు మరింతగా పెరిగిపోతున్నాయి. వర్ణవ్యవస్థ ధర్మాన్ని పాటించక తమకు లొంగని, తమ మాట వినని ప్రత్యేక జాతుల లేదా కులాల మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసి వాటిని అదుపులో పెట్టడం న్యాయసమ్మతమనే మనువాద భావజాలం రాజ్యయంత్రంలోను, పాలక వర్గాల సాయుధ బలగాల్లోనూ, సంఘ్ పరివార్‌కు చెందిన కార్యకర్తలలోనూ, పీడక కులాల్లోనూ వుండడం వల్ల ఈ దేశంలో పీడిత కులాల, జాతుల మహిళలు అడ్డూ–అదుపు లేని హింసకు బలౌతున్నారు. రాజ్యాంగం యిచ్చిన హక్కుల నుండి, న్యాయం నుండి వంచితులౌతున్నారు.

దళిత, ఆదివాసీ, కార్మిక, కర్షక యితర అణగారిన వర్గాల మహిళల జీవించే హక్కుతో సహా అన్ని హక్కులను కాలరాసేలా ఈ దాడులు జరుగుతున్నాయి. కశ్మీర్‌లోని ఖతువాలో అసిఫా అనే 8 ఏళ్ల బకర్‌వార్ ముస్లిం సముదాయానికి చెందిన బాలిక పై అత్యాచారం జరిపి, చంపిన హంతకుల్ని బిజెపి నాయకులు వెనకేసుకుని వచ్చి ర్యాలీ తీసిన ఘటన, ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉ నావ్‌లోని బిజెపి ఎమ్ఎల్ఏ పీడిత కులానికి చెందిన మైనర్ బాలిక పై అత్యాచారం చేసి, ఆ విషయం బయటికి రాగానే ఆ బాలిక కుటుంబాన్ని, ఆ బాలికని ఎన్నో బాధలకు గురిచేసి ఆ బాలికని చంపించిన ఘటన, అదే రాష్ట్రంలో హాథ్రాస్‌లో 19 సం॥ల దళిత యువతి పై సామూహిక అత్యాచారం చేసి తీవ్రంగా గాయపర్చితే, పీడక కులాల పెద్దలు, పాలక యంత్రాంగం, పోలీసులు అందరూ ఒక్కటై అత్యాచారం చేసిన పీడక కుల యువకుల్ని కాపాడుతూ, బాధితురాలికి వైద్యం అందకుండా చేసి హత్యగావించిన ఘటన యివి దేశంలో మహిళల పై తీవ్రమవుతున్న మనువాద దాడులకి కొన్ని ఉదాహరణలు మాత్రమే. మహిళల్ని అన్ని రకాలుగా అవమానించటం, దాడులు, అత్యాచారాలు, హత్యలు చేయటం రూపంలో బ్రాహ్మణీయ హిందుత్వ శక్తుల పాలనలో క్రూరత్వం రోజురోజుకూ మరింతగా పెరిగిపోతోంది. 2002లో గుజరాత్‌లో మారణహోమాన్ని సృష్టించి వేలాది ముస్లింలను పాశవికంగా హత్యలు చేయించి, మహిళల్ని అత్యాచారాలు చేసి హత్యలు చేయించిన నరేంద్ర మోది, అమిత్ షా వంటి నరహంతకుల చేతుల్లో నేడు దేశంలోని మత మైనారిటీల, పీడిత కులాల, మహిళల జీవితాలకు రక్షణ లేకుండా అయ్యింది. గుజరాత్ మారణకాండ జరిగి 20 ఏళ్ళు అవుతున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఆ ప్రమాదం గుజరాత్ మోడల్ పేరుతో మరింతగా పెరుగుతోంది.

దేశంలో అంతటా ప్రజాందోళనల్లో, విప్లవోద్యమాలలో భాగమైన మహిళలపై జరుగుతున్న క్రూరమైన దాడుల వెనుక ఈ పితృస్వామిక మనువాద భావజాలం బలంగా పనిచేస్తున్నది. ఎన్ఆర్‌సి, సిఎఎ చట్టాల్ని వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటాల్లో షాహీన్‌బాగ్‌లో అన్ని వయసుల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనని బలంగా ప్రకటించారు. ప్రభుత్వం వైపు నుండి ఎన్ని వత్తిళ్లు వచ్చినా దృఢంగా నిలబడ్డారు. క్రూరమైన దాడులు జరిపి, కరోనా పేరుతో ఆ ఉ ద్యమాన్ని ప్రభుత్వం అణిచివేసింది. దేశంలో దేశభక్తి పేరుతో విద్యార్థుల పై హిందుత్వ దాడులు జరుగుతున్నాయి. జెఎన్‌యులోని ప్రగతిశీల విద్యార్థులపై దాడులు చేసినప్పుడు విద్యార్థినిలు కూడా తీవ్రంగా గాయపడ్డారు. అంగన్‌వాడీలు, మిథానిన్‌లు, విద్యార్థినిలు, టీచర్లు, ఉద్యోగినులు యిలా అన్ని సెక్షన్ల మహిళలు వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారు. 44 కార్మిక చట్టాల్ని నీరుకారుస్తూ 4 కోడ్ నియమాలుగా మార్చి తరతరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని కాలరాయడాన్ని నిరశిస్తూ జరిగే కార్మిక పోరాటాల్లో మహిళా కార్మికులు పెద్దెత్తున్న క్రియాశీలంగా పాల్గొంటున్నారు.

కశ్మీర్‌లో, ఈశాన్య రాష్ట్రాల్లో సైనిక పాలన సాగిస్తూ అక్కడి ప్రజలపై దాడులు చేస్తూ, హత్యలు చేస్తున్నారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు సాధారణమయ్యాయి. అయినాగాని కశ్మీర్‌లో 370 చట్టాన్ని రద్దు చేయటాన్ని వ్యతిరేకిస్తూ, ఈశాన్య రాష్ట్రాల్లో సైనిక బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే పోరాటాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. మోది ప్రభుత్వం 2020లో తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాల రద్దుకై దేశవ్యాప్తంగా సంవత్సరం పాటు జరిగిన చారిత్రాత్మక రైతాంగ పోరాటంలో రైతాంగ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీన్ని సహించలేక 2021 అక్టోబర్ 28న రోడ్డు పక్క నిలిచి వున్న పోరాటకారులైన ఐదుగురు రైతాంగ మహిళల పైకి హత్య చేసే ఉద్దేశంతో కుట్రపూరితంగా ట్రక్‌ని తోలడంతో ముగ్గురు ఘటనా స్థలంలో చనిపోయారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అయినా వారి పోరాట చేవను నీరుగార్చ లేకపోయిన మోది ప్రభుత్వం ఆ మూడు చట్టాలను వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది.

డిసెంబర్ 20న "ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ అమెండ్‌మెంట్ బిల్లు 2020" (పీసీఎంఏ)ను లోక్‌సభలో ప్రవేశపెట్టి స్టాండింగ్ కమిటీకి మోది ప్రభుత్వం అప్పగించింది. ఈ స్టాండింగ్ కమిటీలో ఒకరు తప్ప మిగిలిన వారు అందరూ పురుషులే వుండటాన్ని అందరూ వ్యతిరేకించారు. మహిళలు చదువుకుని ప్రగతి సాధించడానికే వివాహ వయసు పెంచామని ప్రధాని మోది అన్నాడు. వివాహ వయసు పెంచినంత మాత్రాన మహిళలు ఉన్నత విద్యావంతులుగాను, ఉద్యోగస్తులుగానూ మారిపోరు. పేదరికం

వల్ల, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలు లేని కారణంగానే ఎక్కువ మంది మహిళలు ఉన్నత విద్యను అందుకోలేక పోతున్నారు. మోది ప్రభుత్వం తెచ్చిన 'నూతన విద్యావిధానం' వలన పీడిత కులాల పిల్లలు ముఖ్యంగా ఆడపిల్లలు చదువులకి దూరం అయ్యే పరిస్థితి వుంది. పేదరికానికీ, బాల్య వివాహాలకి మధ్య చాలా దగ్గరి సంబంధం వుంటుందనేది అందరికీ తెలిసిందే. దేశంలో అమ్మాయిలపై రోజు రోజుకీ పెరిగిపోతున్న అత్యాచారాలు, దాడులు వారిని యింటికే పరిమితం చేసి విద్యకి, ఉద్యోగాలకి దూరం చేస్తున్నాయి. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న మహిళలు తమ జీతాలు పెంచమని, సమస్యలు పరిష్కరించమని పోరాడుతుంటే మోది ప్రభుత్వం వాటిని పెడచెవిన పెడుతోంది. దేశంలో పేదరికాన్ని పెంచుతూ, మహిళల్ని మరింతగా అభద్రతలోకి నెడుతూ, వారి సమస్యలు పరిష్కరించకుండా కేవలం వివాహ వయసు పెంచటంతో అన్ని సమస్యలు మాయం అయిపోవు. సమస్యల్నించి పక్కదారి పట్టిస్తూ ప్రగతిశీలంగా వున్నామని చాటుకోడానికే మోది ప్రభుత్వం ఈ బిల్లు ప్రవేశ పెట్టింది. ఈ బిల్లు ప్రకారం 21 సం॥ నిండని బాలబాలికలు కౌమార దశలో వున్న వారిగా పరిగణిస్తారు. ఈ పీసీఎంఏ చట్టాన్ని ఉల్లంఘిస్తే పురుషులకు 2 సం॥ జైలు శిక్షతో పాటు లక్ష రూ॥ల జరిమానా విధిస్తారు. దీని వలన సమస్యలు యింకా పెరుగుతాయే కానీ తగ్గవు.

దండకారణ్యంలో ప్రజల రాజ్యాధికార అంగాలైన జనతన సర్కార్లను కూల్చడానికి వివిధ దశలలో వివిధ రూపాల్లో చేస్తున్న హంతక దాడుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు ఆదివాసీ మహిళలపై సామూహిక అత్యాచారాలు, హత్యలు చేస్తూ ఆదివాసీ మహిళల పోరాట చేవను దెబ్బతీయాలని విఫల ప్రయత్నం చేస్తున్నాయి. వర్గ పోరాటంలో దెబ్బతిన్న స్థానిక తెగ పెత్తందార్లకు, భూస్వామ్య శక్తులకు మద్దతునిచ్చి ఆదివాసీ మహిళను తిరిగి తెగ పితృస్వామ్య బానిస సంకెళ్లతో కట్టడి చేయాలని చూస్తున్నారు. 2021 ఫిబ్రవరిలో కట్టెకల్యాణ్ ఏరియా, గూడ్సె గ్రామానికి చెందిన పాండె అనే యువతిని ఫిబ్రవరి 10న అరెస్ట్ చేసి, 19న సరెండర్‌గా చూపించిన పోలీసులు అదే నెల 23వ తేదీన ఆమె పై అత్యాచారం చేసి చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. మే నెలలో ఇంద్రావతి ఏరియా, పొలెవాయ గ్రామం పై డిఆర్‌జి గూండాలు అర్ధరాత్రి దాడి చేసి ఇంట్లో నిద్రపోతున్న వేకో పాయికి అనే యువతిని కుటుంబ సభ్యుల ముందే ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి, హత్య చేశారు. ప్రభుత్వ సాయుధ బలగాల ద్వారా యిటువంటి పాశవిక చర్యలు దండకారణ్యంలో నిత్యం జరుగుతున్నాయి. దోషులను చట్ట ప్రకారం అరెస్టు చేసి శిక్షించాలని వేలాదిమంది ప్రజలు ప్రదర్శనలు చేసినప్పటికి ప్రభుత్వాలు లెక్కచేయడం లేదు. అందుకే ఆదివాసీ గ్రామాల్లో పోలీస్ క్యాంప్‌ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత రెండు సంవత్సరాల నుండి దండకారణ్యమంతటా ప్రజలు అనేక చోట్ల ఉద్యమిస్తున్నారు. ఈ పోరాటాల్లో ఆదివాసీ మహిళలు ముందు వరుసలో నిలిచి రాజ్యాన్ని సవాల్ చేస్తూ దాని క్రూర దాడిని ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే సుక్మా జిల్లాలోని సిలింగేర్ గ్రామంలో 2021 మే 12న వేసిన పోలీసు క్యాంపును ఎత్తివేయాలని 36 గ్రామాల నుండి వచ్చిన వేలాది మంది ప్రజలు మే 13 నుండి ప్రారంభించిన పోరాటంలో మహిళలు అధిక సంఖ్యలో ముందు నిలిచి పాల్గొన్నారు. వీరిని చెదరగొట్టడానికి, బెదర గొట్టడానికి పోలీసులు విపరీతంగా లాఠీచార్జ్ చేయగా మొత్తం 296 మంది గాయపడ్డారు. వీరిలో అధిక సంఖ్యలో మహిళలే వున్నారు. అయినా వెనుకడుగు వేయని ప్రజల పై క్యాంప్‌లోని అర్ధ సైనిక బలగాలు మే 17న ఫైరింగ్ చేశాయి. ఆ రోజు ఘటనా స్థలంలో ముగ్గురు చనిపోగా, ఘటనలో గాయపడ్డ గర్భవతి మహిళ పూనెం సోమ్డి తర్వాత చనిపోయింది. ఆ హత్యలతో, అత్యాచారాలతో మరింత ఆగ్రహించిన ప్రజలు ఎంతకాలమైనా సిలింగేర్ క్యాంపును ఎత్తి వేసే వరకు పోరాడుతామంటూ మే నుండి చేస్తున్న పోరాటంలో అన్ని వయసుల మహిళలు, పురుషులు మరింత పట్టుదలతో పాల్గొంటున్నారు.

పోరాడుతున్న ప్రజలను పెద్ద ఎత్తున అరెస్టులు చేసి జైళ్లల్లో కుక్కుతున్న వారిలో మహిళల సంఖ్య కూడా ఎక్కువగా వుంది. జైలు ఖైదీల విడుదల పోరాట కమిటీ అధ్యక్షురాలు మడకం ఇడిమేని కూడా అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లో బంధించారు. అనారోగ్యంతో వైద్యం కోసం వెళ్లిన మావోయిస్టు పార్టీ సిసి సభ్యురాలు కా॥శీలాదీదీని మరోసారి అరెస్టు చేసారు. కేన్సర్ పేషెంట్ అయిన దండకారణ్య ఎస్‌జెడ్‌సి సెక్రటరేట్ సభ్యురాలు కా॥నర్మదక్కను అరెస్టు చేసి కేన్సర్ హాస్పటల్‌లో బంధించారు. ఫాసిస్టు నరేంద్ర మోది ప్రభుత్వం వందలాది మహిళల్ని అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయించి ఏళ్ల తరబడి జైళ్లలో నిర్బంధించి హింసిస్తోంది.

తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసుల్ని వారి భూముల నుండి, గ్రామాల నుండి తరిమికొడుతుంటే దానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తున్నది. మహిళల్ని చెట్లకి కట్టేసి కొట్టి, చిత్రహింసలు పెట్టి, అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపిస్తున్నారు. అయినప్పటికీ ఈ పోరాటాల్లో మహిళలు పోడు భూముల కోసం బరిగీసి నిలబడుతున్నారు.

దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో జల్, జంగల్, జమీన్ పై హక్కుల కోసం పోరాడుతూ దోపిడి వర్గాల ఆర్థిక, రాజకీయ, సామాజిక పెత్తనాన్ని దెబ్బతీసి రాజ్యాధికారాన్ని సాధించుకొని, విస్తరింపచేసి, బలోపేతం చేయడంలో ఆదివాసీ మహిళలు ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నారు. మహిళలు ముఖ్యంగా శ్రమజీవులైన అట్టడుగు వర్గాల, కులాల మహిళలు పురుషుల వలె రాజకీయ, పరిపాలనాదక్షులు కాలేరనే మనువాద పితృస్వామ్య భావజాలం అబద్ధమని రుజువు చేస్తున్నారు. దోపిడి ప్రభుత్వాల పునాదికి, దాన్ని కాపాడే బ్రాహ్మణీయ మనువాద

పితృస్వామ్య భావజాలాల అస్తిత్వానికే ఈ పోరాటాలు పెను ప్రమాదంగా మారాయి. అందుకే అత్యంత పాశవికమైన దమనకాండతో వీటిని అణచివేయాలని దోపిడి ప్రభుత్వాలు ప్రయత్నిస్తుండగా తమ అనన్యమైన త్యాగాలతో, బలిదానాలతో వాటిని ఎదుర్కొంటూ ప్రజాయుద్ధంలో సగభాగమై ముందుకు సాగుతున్న ఆదివాసీ మహిళల పోరాటాలను అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా సమున్నతంగా ఎత్తిపడుతూ ఆ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల నేతృత్వంలో మహిళల పై పెరుగుతున్న మనువాద పితృస్వామ్య దాడికి వ్యతిరేకంగా పోరాడాల్సిన కర్తవ్యం మన అందరి పైన వుంది.

స్వాతంత్ర్య పోరాటంలో వెల్లువెత్తిన సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక ప్రజాపోరాటాల వల్ల భారతదేశంలో 1947 అధికార మార్పిడి తర్వాత వునికిలోకి వచ్చిన భారత రాజ్యాంగంలో ప్రజలకు కొన్ని ప్రజాస్వామిక హక్కులను, స్త్రీ-పురుష సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని పొందు పరిచారు. కానీ వాటిని అమలు చేయాల్సిన రాజ్యాంగయంత్రం, కుటుంబం, విశాల గ్రామీణ ప్రాంతంలో బలంగా పనిచేస్తున్న భూస్వామ్య సమాజ సామాజిక చట్రం అన్నింటిలో మనువాద భావజాలం బలంగా పనిచేస్తుండడంతో అవేవి అమలు కావడం లేదు. ఈ పరిస్థితి భూస్వామ్య, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాద కార్పొరేట్ వర్గాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నది. సరిగ్గా అందుకే ఈ దోపిడి వర్గాలు తమ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య వ్యతిరేక నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను, దానితో అంటకాగిన పితృస్వామ్యాన్ని సమర్థించే మనువాద బ్రాహ్మణీయ భావజాలంతో కూడిన కళా-సంస్కృతులు, ఆచార వ్యవహారాలను ఆధునిక మీడియా ద్వారా పెంచి పోషిస్తున్నారు. అందుకే రాజ్యాంగం యిచ్చిన కనీస హక్కులేవి కూడా అమలు కాని స్థితి నెలకొన్నది.

బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలం పీడక కులాలకు మాత్రమే పరిమితమైనది కాదు. అది పాలక వర్గాల దోపిడికి ప్రజామోదాన్ని సమకూర్చేది కావడం వల్ల పీడిత కులాల్లో, దళితుల్లో, ఆదివాసుల్లో ధనిక, పాలక వర్గాలుగా ఎదిగిన శక్తులన్నీ కుల వ్యవస్థను, బ్రాహ్మణీయ భావజాలాన్ని సమర్థించి నిలబెడుతున్నాయి. బ్రాహ్మణీయ మనుధర్మం మహిళలకు పీడిత శ్రామిక కులాలకు, ఆదివాసులకు, దళితులకు ఒకప్పుడు విద్యను నిరాకరిస్తే ప్రస్తుతం నూతన విద్యా విధానం ద్వారా భారతీయ సంస్కృతి పేరుతో కుల భూస్వామ్య విలువలను, మనువాద పితృస్వామ్య భావజాలాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలోని రకరకాల మహిళా సంఘాలన్నీ ఆధునిక మహిళ మనుధర్మశాస్త్రం అడుగుజాడల్లో ఎట్లా నడుచుకోవాలో చెపుతున్నాయి. కుటుంబ ప్రయోజనం కోసం మాత్రమే బతకాలని నిర్దేశిస్తున్నాయి. ఈ బోధనలన్నీ మహిళకు స్వతంత్రమైన రాజకీయ, సామాజిక, ఆర్థిక జీవితాన్ని నిషేధించి బానిసకొక బానిసగా బతికేలా చేస్తున్నాయి. ఆదివాసీలు హిందువులేనంటూ ఆదివాసీ ప్రాంతాలలో కూడా హిందూ దేవతల పేర్లతో అనేక మహిళా సంఘాలను పెట్టి ఆదివాసీ మహిళలను మనువాద పితృస్వామ్యపు సంకెళ్లలో బంధించే కుట్రలు చేస్తున్నారు. అంతరాల కుల వ్యవస్థతో అంటకాగిన పితృస్వామ్యం వల్ల కూలీలుగా, రైతు కూలీలుగా, సంఘటిత-అసంఘటిత కార్మిక వర్గంగా వున్న మెజారిటీ పీడిత కులాల, దళిత, ఆదివాసీ, మైనారిటీ మతస్థుల మహిళలు నిత్యం ఆధునిక మనువాదుల భౌతిక, లైంగిక దాడులకు గురౌతూ ప్రమాదకరమైన పరిస్థితులలో, అభద్రతతో జీవిస్తున్నారు.

నేడు దేశంలో అధికారాన్ని చలాయిస్తున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తులు దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాల అంతులేని లాభాల కోసం పీడిత వర్గాలు పోరాడి సాధించుకున్న హక్కులన్నింటిని కాలరాస్తున్నట్లే మహిళల హక్కులను కూడా హరించివేస్తున్నాయి. అందుకే కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి, దళిత, ఆదివాసి ప్రజలు ముఖ్యంగా మహిళలంతా ఐక్యమై మహిళలపై జరుగుతున్న మనువాదుల ఫాసిస్టు హంతక దాడులను ప్రతిఘటించాలనీ, ప్రజా రాజ్యాధికారం కోసం జరుగుతున్న పోరాటాల్లో భాగమయ్యి మహిళా విముక్తికై, స్త్రీ పురుష సమానత్వ సాధనకై పురోగమించాలి.

పితృస్వామిక సంకెళ్లను తెంచుకొని 'జల్, జంగల్, జమీన్, ఇజ్జత్, అధికార్' కొరకు జరుగుతున్న పోరాటాల్లో అర్ధభాగమై మహిళా విముక్తి కై ముందుకు సాగుతున్న ఆదివాసీ మహిళలతో భుజం భుజం కలిపి పీడిత వర్గాల, జాతుల, సెక్షన్ల మహిళల పై పెరుగుతున్న బ్రాహ్మణీయ మనువాద పితృస్వామిక దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి.

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టుల పాలనలో మత మైనారిటీలకు, పీడిత కులాలకు, మహిళలకు రక్షణలేని, జీవిత భద్రత లేని స్థితి నెలకొన్నది. అందుకనే అందరూ నిరంకుశ పాలనని వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్నారు. మోదీ, అమిత్ షాలు ప్రజల్ని మతం మత్తులో ముంచుతూ కాషాయీకరణ పేరుతో దాడులు చేస్తూ, మరో వైపు కార్పొరేట్ శక్తులకి దేశాన్ని అప్పనంగా అమ్మేస్తునారు. ఇది కార్పొరేట్ శక్తులకి ఎంతో అనుకూలంగా వుంది. కాబట్టి, వాళ్లు మోదీ, అమిత్‌షాలని ఎత్తిపడుతున్నారు. ఈ కాషాయీకరణని, కార్పొరేటీకరణని వ్యతిరేకిస్తూ ప్రజా పోరాటాలని నిర్మించాల్సి వుంది. ఈ బ్రాహ్మణీయ హిందుత్వ శక్తులకి అండగా వున్న భూస్వాముల్ని, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల్ని, సామ్రాజ్యవాదుల్ని కూల్చనిదే దేశంలోని ప్రజలతో పాటు మహిళలకు విముక్తి లేదు. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయటం ద్వారానే మహిళలకి నిజమైన విముక్తి కలుగుతుంది. ఆ దిశగా పోరాటాల్ని పెంపొందిస్తూ మహిళా నాయకత్వాన్ని ఎదిగిస్తూ, మహిళా ఉద్యమాన్ని పెంపొందించుదాం. విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది.

**మహిళ లేని విప్లవం గెలవబోదు.**

**విప్లవం గెలవనిదే మహిళా విముక్తి జరగబోదు.** ❍

# దోపిడీ రహిత సోషలిస్టు సమాజాన్ని నిర్మించడమే మా లక్ష్యం

## (పీఎఫ్ఎల్‌పీ (పాలస్తీనా విమోచన ప్రజా వేదిక ప్రతినిధి కామ్రేడ్ గేవెరా హదాద్‌తో ఒక విదేశీ పాత్రికేయులు జరిపిన ఇంటర్వ్యూను క్రాంతి పాఠకుల కోసం అందిస్తున్నాం)

**ప్రశ్న:** పాలస్తీనాలో 'రెండు దేశాల నిర్మాణ పరిష్కారాన్ని' మీ ఉద్యమం తిరస్కరిస్తున్నట్లు తెలుసు. అయినా మీ సంస్థ ఎటువంటి స్వభావం గల పాలస్తీనా కోసం పోరాడుతోంది. చాలా ప్రముఖ జియోనిస్టు వ్యతిరేక శక్తులు 'ఒకే దేశం పరిష్కారం' ను సమర్థిస్తున్నాయి. లేదా 'రెండు జాతులతో దేశం' ఏర్పాటు అంటే మొదటిది అందరికి అన్ని సమాన హక్కులతో మత రహిత, ప్రజాస్వామిక దేశం అంటే వారి ప్రజాతి (రేస్) లేదా విశ్వాసాలు ఏవైనప్పటికీ, అలాగే పాలస్తీనా శరణార్థులు తిరిగివచ్చే హక్కును సైతం కలిగి ఉండడం అనే ప్రతిపాదన విషయంలో పీఎఫ్ఎల్‌పీ విధానం ఏమిటీ?

**జవాబు:** పీఎఫ్ఎల్‌పీ ఒక మిలిటెంట్ రాజకీయ పార్టీ. పాలస్తీనా దేశపు మొత్తం భూభాగాన్ని విముక్తి చేసే లక్ష్యంతో జెరూసలెం కేంద్రంగా పాలస్తీనా ప్రజలందరూ స్వతంత్రంగా, స్వయం నిర్ణయాధికారంతో జీవించే విధంగా ప్రజాస్వామిక పాలస్తీనా దేశాన్ని ఏర్పర్చే లక్ష్యంతో పాలస్తీనా ప్రజలకు అర్థం చేయిస్తూ, వారిని సంఘటితపరుస్తూ, వారికి నాయకత్వం వహించి పాలస్తీనా జాతీయ హక్కులను అన్నింటికన్నా ముఖ్యంగా అది కోల్పోయిన హక్కును తిరిగి పొందడానికి పోరాడుతోంది. రంగు, ప్రజాతి, లింగం మరియు విశ్వాసాలు ఏవైనప్పటికీ ఎటువంటి వివక్షత లేకుండా సర్వ హక్కులు, బాధ్యతల్లో సమానత్వం ఉంటుంది. ప్రజాస్వామ్యం, మానవీయ సూత్రాలతో కూడిన దోపిడీ లేని సోషలిస్టు సమాజాన్ని నిర్మించేందుకు ఐక్య అరబ్ సోషలిస్టు సమాజాన్ని సాధించే లక్ష్యంతో పోరాడుతోంది.

దురదృష్టవశాత్తు కొన్ని ధోరణులు బాధితులను, అందుకు బాధ్యులైన హంతకులను సమానం చేసి చూస్తున్నాయి. ముఖ్యంగా ఎవరైతే రెండు దేశాల ప్రతిపాదనను ఒక పరిష్కారంగా ముందుకు తెస్తున్నారో వారు దీనిని రెండు దేశాల మధ్య వివాదంగా చూస్తున్నారు తప్ప ఇది ఒక ఆక్రమణదారుకు, ఆక్రమణకు గురై బాధపడుతున్న ప్రజలకు మధ్య వివాదంగా చూడడం లేదు.

మా లక్ష్యం, వ్యూహం స్పష్టం. సైనికంగా, సెటిల్‌మెంట్ల రూపంలో దురాక్రమించిన యావత్ మా పాలస్తీనా జాతీయ భూభాగాన్ని మొత్తంగా తిరిగి గెలుచుకోవడానికి, శరణార్థులందరినీ తిరిగి రప్పించడానికి అన్ని రకాలుగా కృషి చేస్తాం, ప్రధానంగా సాయుధ పోరాటం ద్వారానే సాధ్యమవుతుంది. వలసవాద-మిలటరీ ఆక్రమణదారుల జియోనిజానికి వ్యతిరేకంగా మాది ప్రజాస్వామిక సోషలిస్టు పోరాటం. మాది అస్థిత్వం కోసం సాగుతున్న పోరాటం. దీనిని కొద్దిమంది మతపరమైన వివాదంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ఇది అది కాదు.

పాలస్తీనా ప్రజలు కోల్పోయిన దాన్ని తిరిగి సాధించేందుకే ఆ లక్ష్యానికి అనుగుణంగా మా ఫ్రంట్ అన్ని వర్గాలకు, సామాజిక గ్రూపులకు చెందిన సమరశీల, ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని శ్రామిక ప్రజల ఆశలకు, వారి విశ్వాసాలకు కట్టుబడి జాతీయ స్వాతంత్ర్యం, సామాజిక ప్రగతి కోసం పోరాడుతోంది.

**ప్రశ్న:** పాలస్తీనా తిరిగి స్వతంత్రం పొందిన తర్వాత మీ సంస్థ ఏ రకమైన విధానాలను అమలు చేయాలనుకుంటున్నది? పీఎఫ్ఎల్‌పీ సోషలిస్టు, మార్క్సిస్టు-లెనినిస్టు కార్యక్రమాన్ని అనుసరించినప్పటికీ, స్వతంత్ర, సోషలిస్టు పాలస్తీనాలో పీఎఫ్ఎల్‌పీ అమలుచేసే నిర్దిష్ట కార్యక్రమాల గురించి చాలా మంది తెలుసుకోవాలనే కుతూహలపడుతున్నారు?

**జవాబు:** వాస్తవాలను, వాటి వివిధ దృగ్గోచర అంశాలను అధ్యయనం చేయడంలో, విశ్లేషించడంలో వాటిని మార్చడంలో ఫ్రంట్ మార్క్సిస్టు ఆలోచనావిధానాన్ని అంటే సారాంశంలో గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని అనుసరిస్తుంది. పాలస్తీనా ప్రజల, అరబ్‌జాతి సహా సమస్త మానవీయ బౌద్ధిక, సాంస్కృతిక వారసత్వంగా ప్రగతిశీల, ప్రజాస్వామ్య, మానవీయ విలువల సమాహారంగా అది ఉంటుంది.

స్థానిక, జాతీయ, అంతర్జాతీయ శక్తులతో కలిసి పాపులర్ ఫ్రంట్ సామాజిక న్యాయం, స్వేచ్ఛతో శాంతిని నెలకొల్పడానికి పోరాడుతుంది. కేవలం జియోనిజాన్ని ఓడించడమే కాకుండా అన్ని రకాల సామ్రాజ్యవాద విధానాల నుండి స్వేచ్ఛా ప్రపంచాన్ని నిర్మించడానికి కృషి చేస్తుంది. విముక్తి అనంతర దశలో అంతర్జాతీయంగా జరుగుతున్న విముక్తి ఉద్యమాలకు మాటల్లో మద్దతునివ్వడం అనే కాకుండా వారితో కలిసి ప్రపంచ సామ్రాజ్యవాదానికి, అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ఫ్రంట్ తన అవగాహనలో భాగంగానే పోరాడుతుందనేది గుర్తుంచుకోవాలి.

**ప్రశ్న:** అరబ్ జాతీయత మరియు పాన్-అరబిజంల గురించి పీఎఫ్ఎల్‌పీ అవగాహన ఏమిటీ? విశాల అరబ్ జాతిలో భాగంగానే పాలస్తీనాను పీఎఫ్ఎల్‌పీ చూస్తున్నదా? ప్రముఖ పాన్-అరబీయ నాయకులు, అధ్యక్షులు గమాల్ అబ్దెల్ నసీర్ గురించి పీఎఫ్ఎల్‌పీ అవగాహన ఏంటి?

**జవాబు:** అరబ్ జాతిలో పాలస్తీనా ప్రజలు భాగం. పాలస్తీనా జాతీయ, ప్రజాస్వామిక విముక్తి పోరాటం అరబ్ జాతీయ ప్రజాస్వామిక విముక్తి శక్తులలో పాపులర్ ఫ్రంట్ విడదీయరాని భాగం. అరబ్ జాతీయ ఉద్యమ గర్భం నుండే ఉద్భవించిందని మరిచిపోకూడదు. కీర్తిశేషులు జాతీయ అధ్యక్షులు గమాల్ అబ్దెల్ నసీర్ పట్ల పాపులర్ ఫ్రంట్ అవగాహన సుపరిచితమైనది,

స్పష్టమైనది కూడా. అరబ్ జాతి సమైక్యత అనే ఆశా కిరణాలకు ప్రతినిధిగా, ప్రపంచ సామ్రాజ్యవాదానికి అందులో విడదీయరాని భాగమైన జియోనిజానికి వ్యతిరేకంగా శక్తిమంతమైన ఐక్యసంఘటన నిర్మాణానికి వెలుగు రేఖగా ఆయన్ని పీఎఫ్ఎల్పీ గుర్తిస్తోంది. కీర్తిశేషులైన అధ్యక్షులు నజీర్‌తో కొన్ని విషయాలలో తేడాలు ఉన్నప్పటికీ ఆయన లాగానే విప్లవ నాయకులైన చేగువేరా, ఫిడెల్‌కాస్ట్రో, హ్యూగోచావెజ్ మున్నగు వారి విషయంలో కూడా పాపులర్ ఫ్రంట్ అదే అవగాహనను కలిగి ఉంది.

**ప్రశ్న:** పాలస్తీనా ప్రతిఘటనలో విప్లవ సోషలిస్టులు, కమ్యూనిస్టు ప్రతిఘటనా ఉద్యమాల నుండి, హమాస్ లాంటి సోషలిస్టేతర ప్రతిఘటన ఉద్యమాలు ఉన్నాయి కదా! జియోనిజం, వలసవాదం, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా హమాస్ లాంటి గ్రూపులతో పాపులర్ ఫ్రంట్ విశాల ఐక్యసంఘటనలో భాగంగా కలిసి పనిచేయడాన్ని సమర్థిస్తుందా? ఇదే విధంగా ప్రపంచం మొత్తంలో చాలా భిన్నమైన ఐరిష్, కుర్దిస్ లాంటివి సహా అనేక జాతీయ విముక్తి, విప్లవ పోరాటాలు జరుగుతున్నాయి. పీఎఫ్ఎల్పీ ఎటువంటి జాతి విముక్తి పోరాటాలకు ప్రత్యేకంగా మద్దతు, సంఘీభావం ప్రకటిస్తుంది?

**జవాబు:** మా ప్రజల ఆశయ సాధన కోసం పాపులర్ ఫ్రంట్ అంతర్జాతీయ సంఘీభావ సూత్రాల పట్ల గల విశ్వాసంతో న్యాయం, స్వేచ్ఛ, శాంతిల కోసం పోరాడే శక్తులతో దోపిడీ, అన్యాయం, దురాక్రమణలకు తావు లేని ప్రపంచం కోసం సమైక్యం కావడానికి అది కలుస్తుంది.

అనేక అంతర్జాతీయ విముక్తి ఉద్యమాలతో ఫ్రంట్‌కు బలమైన సంబంధాలున్నాయి. వాటిలో చాలా వాటికి గతంలో సహకరిస్తూ మద్దతు ఇచ్చింది. శిక్షణ, ఆయుధాలు, ఆర్థిక సహకారం వంటి అంశాలతో పాటు వాటికి దృఢమైన మద్ధతునిచ్చింది. వాటిలో ఐరిష్ రిపబ్లిక్ ఆర్మీ, కుర్దిష్ వర్కర్స్ పార్టీ, ఫార్క్ (FARC), జపాన్ రెడ్ ఆర్మీ, బాదర్-మీన్‌హొాఫ్ (Bader-Meinhof) 'జర్మన్ రెడ్ ఆర్మీ' మున్నగు సంస్థలున్నాయి. ఇవి, చారిత్రకంగా అంతర్జాతీయ విముక్తి ఉద్యమాలతో మా ఫ్రంట్‌కు ఉండిన సంబంధాలు. అయితే ప్రస్తుత సమయంలో భద్రతా కారణాల రీత్యా మాకు ఎవరితో ఏ రకమైన సంబంధాలున్నాయనేది చెప్పడం సాధ్యం కాదు.

**ప్రశ్న:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న విప్లవకర సోషలిస్టులు, కమ్యూనిస్టులు, సామ్రాజ్యవాద వ్యతిరేకులు పీఎఫ్ఎల్పీ, పాలస్తీనా ప్రతిఘటన నుండి నేర్చుకోవడం గురించి మీరు ఎలా ఆలోచిస్తున్నారు?

**జవాబు:** ఉద్యమ ప్రతి దశలో నిర్థిష్ట పరిస్థితులను బట్టి పాలస్తీనా విముక్తి కోసం పాపులర్ ఫ్రంట్, రాజకీయంగా, భావజాలపరంగా, ఆర్థికంగా, శాంతియుతంగా, సాయుధ పోరాటం సహ హింస మున్నగు అన్ని రకాల పోరాట రూపాలను, పోరాటానికి అవసరమైన పరస్పరం ఆధారపడే రూపాలను, పద్ధతులను అవసరానికి తగినట్టు వినియోగించుకోవడంలో, అన్వేషించడంలో, వ్యాపింప చేయడంలో నైపుణ్యాన్ని సాధించడం కోసం పాటుపడుతుంది. ఈ పరిస్థితులలో ఈ మేరకే చెప్పగలం.

దురదృష్టవశాత్తు అనేక సోషలిస్టు, కమ్యూనిస్టు ఉద్యమాలు, పార్టీలు తమ అవగాహనల నుండి భావజాలం నుండి వైదొలగి రివిజనిస్టు ధోరణులతో ప్రభావితమైనాయి. అయితే, ప్రపంచ వ్యాప్త కమ్యూనిస్టు ఉద్యమాలు, పార్టీలు ప్రయోజనం పొందే విషయంలో చెప్పాలంటే వాళ్లు ఎక్కడ ఉన్నప్పటికీ పీడితుల పక్షాన నిలవాలి. ఆ పోరాటం వందేళ్లు సాగినా సరే, సంకుచిత స్వభావం కలవారిని పక్కకు పెట్టాలి.

ఇది కేవలం పాలస్తీనీయుల విముక్తి, సార్వభౌమాధికారంల కోసమనే కాకుండా ప్రపంచ పీడిత ప్రజల విముక్తి, స్వయం నిర్ణయాధికారం కోసం అనివార్యంగా అనుసరించాల్సిన అనుభవంపై ఆధారపడింది. ❍

---

**(34వ పేజీ తరువాయి.....)**

పాత్రని నిర్వహించాడు. తన వయసుని, అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా శత్రువుతో దృఢంగా పోరాడేవాడు. 2015లో కాంగేర్‌ఘాటీ ఏరియాలో దళం పై జరిగిన దాడిలో గాయపడ్డాడు. గాయం నుండి కోలుకోగానే తిరిగి తన బాధ్యతల్ని నిర్వహించాడు.

కా॥వినోద్ తన కుటుంబంలోని వారిని కూడా పార్టీలో చేరమని ప్రోత్సహించేవాడు. అతని కూతుర్లు ఇద్దరు అలా పిఎల్‌జిఎలో భర్తీ అయ్యారు. ఒక అమ్మాయి వెనక్కి వెళ్లింది. కా॥బండి (మంగ్లీ) దర్భ డివిజన్‌లో డాక్టర్ బాధ్యతలు చూసేది. 2019 జూలైలో శత్రువు చేసిన దాడిలో అమరురాలయ్యింది. తన ప్రియమైన కూతురి త్యాగాన్ని సమున్నతంగా ఎత్తిపట్టి ముందుకు సాగాడు.

దండకారణ్యంలోని ప్రకృతి సంపదని కొల్లగొట్టే లక్ష్యంతో పాలక వర్గాలు ప్రజల పై దాడులు చేయటం పెరిగింది. దర్భ డివిజన్ ఉద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో 2015 నుండి అక్కడ కార్పెట్ సెక్యూరిటీని పెంచుతూ, విస్తరిస్తున్నారు. 2017 నుండి 'సమాధాన్' యోజనలో భాగంగా దాడులు మరింతగా పెరిగాయి. నిర్భంధంలో భాగంగా డివిజన్‌లో పెరుగుతున్న క్యాంపులకి వ్యతిరేకంగా, విస్తాపనకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు నాయకత్వం వహించటంలో కా॥వినోద్ క్రియాశీలకంగా భాగమయ్యాడు.

ప్రస్తుత పరిస్థితుల్లో కా॥వినోద్ వంటి అనుభవం కలిగిన సీనియర్ నాయకుడ్ని కోల్పోవటం డివిజన్ ఉద్యమానికి, విప్లవోద్యమానికి పెద్ద నష్టం. కా॥వినోద్ జ్ఞాపకాలు ప్రజలకి, సహచర కామ్రేడ్స్‌కి ఎప్పటికీ ప్రేరణదాయకంగా వుంటాయి. ప్రజా పోరాటాలలో, ప్రజాయుద్ధంలో మార్గదర్శకంగా వుంటాయి. కా॥వినోద్ ఆదర్శాలను ఎత్తిపడుతూ దృఢసంకల్పంతో, సాహసంగా ముందుకు సాగుదాం. కా॥వినోద్ కు జోహార్లు. ❍

# ప్రపంచమంతటా సామ్రాజ్యవాదుల దాడులతో నిరాశ్రయులైన వారి దుర్భర పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయి

ప్రపంచంలో వివిధ భాగాల్లో యుద్ధం, అణచివేత, వేధించడం, తమ దేశాల్లోని తగాదాల నుండి తప్పించుకోవడానికి లక్షలాదిగా ప్రజలు తమ ఇళ్ల నుండి బలవంతంగా నిరాశ్రయులైన వారు ఇప్పుడు తీవ్రమైన దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వారు అమానవీయమైన పరిస్థితులు, నిలువనీడలేని పరిస్థితులు, పెరుగుతున్న హింస మరియు మానవ హక్కుల ఉల్లంఘనల వలన బాధపడుతున్నారు. చాలామంది తాత్కాలికంగా శరణార్థ శిబిరాల్లో బలవంతంగా ఉంటున్నారు.

ప్రపంచం నుండి రక్షణ పొందడానికి, పూర్తిగా విదేశాలకు వలస పోవడానికి చూస్తున్నారు. ప్రమాదం నుండి రక్షణ పొందడంలో భాగంగా సరిహద్దులు దాటి వెళ్లిన వారి ప్రవేశాన్ని నిరోధించడం జరుగుతుంది. ఇది అంతర్జాతీయ మానవీయ చట్టాలకు వ్యతిరేకం.

ప్రపంచంలో బలవంతంగా నిరాశ్రయులైన వ్యక్తులు సుమారుగా 82.4 మిలియన్లు. గత దశాబ్దం కన్నా రెండింతలు ఎక్కువగా ఉన్నారు. ప్రపంచంలో ప్రతీ 95 మందికి ఒకరు చొప్పున సర్వ సంపదల్నీ, జీవనాన్ని వదులుకొని శరణార్థులుగా మారారు. అందులో సుమారు 42 శాతం (35 మిలియన్లు) పిల్లలున్నారు. ఆ లెక్కల్లో 48 మిలియన్ల మంది స్వదేశంలోనే నిర్వాసితులైన వాళ్లు (ఐడిపిఎస్–ఆయా దేశాల ఇళ్ల నుండి శరణార్థులుగా వచ్చి ఆ దేశంలోనే ఉన్నవాళ్లు.) 26.6 మిలియన్ల శరణార్థులు లేదా వ్యక్తులు ఇతర దేశాలలో శరణార్థులైనవారు. ప్రస్తుతం 1.4 మిలియన్లు మించి శరణార్థులు రక్షణ కోరుతున్నారు. టర్కీ అధిక సంఖ్యలో 3.7 మిలియన్ల సిరియన్ శరణార్థులకు ఆశ్రయం కల్పించింది.

మొత్తం 22 శాతం (6.6 మిలియన్ల) శరణార్థులు ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి క్యాంపుల్లో కుక్కబడి కిక్కిరిసి ఉన్నారు. అక్కడ నీరు, ఆహారం, పరిశుభ్రతలు కొరవడడంతో ఆరోగ్యాలు బలహీనంగామారి పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయి. పెద్ద పెద్ద శరణార్థ శిబిరాలను పేద దేశాలైన కెన్యా, జోర్డాన్, బంగ్లాదేశ్, సూడాన్‌లలో ఏర్పాటు చేసారు. యుఎన్ శరణార్థ శిబిరాలలో చేరని ఎక్కువ సంఖ్యలోని శరణార్థులకు ఐక్యరాజ్య సమితి అందించే సదుపాయాలు అందడం లేదు.

అంతర్జాతీయ చట్టాలకు భిన్నంగా చాలా దేశాలు తమ సరిహద్దులను మూసివేసి చిన్న చిన్న పడవల మీద వచ్చే శరణార్థుల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నాయి. యూరప్ దేశాలు మధ్యధరా సముద్రం సరిహద్దులను మొత్తంగా మూసివేశాయి. దాని వలన 1,645 మంది సముద్రంలో మునిగి చనిపోయారు. వారిలో అత్యధికులు సూడాన్, ఈజిప్టు, ఎరిట్రియా, లిబియా, సిరియా, ఇరాక్, పాలస్తీనా, ఇతర దేశాల నుండి వచ్చిన వారున్నారు. 2014 నుండి మధ్యధరా సముద్రంలో మాయమైన శరణార్థులు, చనిపోయిన వారి సంఖ్య 22,930కి చేరింది. దానికి తోడు యూకే (బ్రిటన్)లోకి ప్రవేశించడానికి ప్రయత్నించి ఇంగ్లీష్ చానల్‌లో మునిగి 166 మంది చనిపోయారు.

2021 ఆగస్టులో అఫ్ఘానిస్తాన్ చుట్టుపక్కల దేశాలు సరిహద్దులను మూసివేశాయి. సిరియాతో ఉన్న సరిహద్దులను కిందటి నెలలో ఇరాక్ మూసివేయడంతో పదుల వేల సంఖ్యలో సిరియా శరణార్థుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడింది. బెలారస్ గుండా ప్రయాణిస్తున్న ఆఫ్రికా, మధ్య, తూర్పు ప్రాంత శరణార్థుల ప్రాణాలకు పోలెండ్ సరిహద్దులను మూసివేయడంతో ప్రమాదం ఏర్పడింది.

కోవిడ్–19 మహమ్మారి సమయంలో ప్రజల కష్టాల్లో కూడా విస్థాపన కొనసాగి, ముఖ్యంగా యుద్ధాలు, సాయుధ ఘర్షణలు కారణంగా తీవ్రత మరింత పెరిగింది. 2020లో బలవంతంగా విస్థాపన చెందిన వారి సంఖ్య 11.2 మిలియన్లకు చేరింది. 2019 నాటి 11 మిలియన్ల కన్నా కొద్దిగా ఎక్కువగానే విస్థాపన చెందిన వారి సంఖ్య ఉంది.

అనుమతి లేకుండా ఇతర దేశాలలోనికి ప్రవేశించి రక్షణ కోసం ప్రయత్నించిన అనేక మందిని తిరస్కరించారు, లేదా నేరస్తులుగా శిక్షించారు. తీవ్ర మితవాద ప్రతీఘాతకులు శరణార్థి వ్యతిరేక అణచివేత విధానాలకు న్యాయం చేకూర్చడానికి శరణార్థి వ్యతిరేక సంస్కృతిని ప్రోత్సహించారు. శరణార్థులను ప్రవేశించకుండా అడ్డుకున్న వారు సాధారణంగా బయటకు చెప్పే కారణం ఒక్కటే. ఇప్పటికే తమ శక్తికి మించిపోయిందన్న మాటనే.

## సామ్రాజ్యవాదుల దాడుల కారణంగానే విస్థాపన:

అమెరికా ప్రోత్సాహంతో జరిగిన యుద్ధాలు, ఘర్షణల కారణంగా ప్రభావితమైన విస్థాపనకి గురైన కేవలం 4 దేశాల ప్రజలు సుమారుగా (15.7 మిలియన్లు) 60 శాతం మంది ఉన్నారు. సిరియా, దక్షిణ సూడాన్, అఫ్ఘానిస్తాన్, వెనిజులాల నుండే శరణార్థులలో ఎక్కువ మంది ఉన్నారు. ఇప్పుడు సిరియా బలవంతపు విస్థాపన సంక్షోభపు దుర్భరమైన అనుభవాన్ని పొందుతున్నది. 'తీవ్రవాదంపై యుద్ధం' పేరుతో అమెరికా ప్రోద్బలంతో దేశంలో 2011లో ప్రారంభమైన అంతర్యుద్ధం కొనసాగడంతో మొత్తంగా 11.1 మిలియన్ల మంది (6.8 మిలియన్ల మంది శరణార్థులు, 6.7 మిలియన్ల మంది ఐడిపీఎస్)

(తరువాయి 10వ పేజీలో.....)

సీసీ సందేశం

## మార్చ్ 23 సందర్భంగా సామ్రాజ్యవాద వ్యతిరేక వారం పాటిద్దాం

# ఫిలిపినో విప్లవానికి సంఘీభావ వారాన్ని పాటిద్దాం

### ప్రపంచ వ్యాపిత మావోయిస్టు ఉద్యమాలకు అండగా నిలుద్దాం

భారత దేశంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన సాహసిక యోధులు భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌లను 1931లో మార్చ్ 23న బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది. ఆ మార్చ్ 23వ తేదీని మా పార్టీ చాలా కాలంగా సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నది. భారతదేశం, ఫిలిఫ్పైన్స్ దేశాలలోని విప్లవ శక్తులు విశాల అంతర్జాతీయ ఐక్యతను సాధించడానికి, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక ఉద్యమాన్ని నిర్మించడానికి శక్తివంతంగా కృషి చేస్తున్నాయి.

ఫిలిప్పీన్ విప్లవోద్యమంలో అనేక ఆటు, వెనుకంజలను అధిగమిస్తూ, అతివాద-మితవాదాలను ఓడిస్తూ మలుపులు, మెలికల ద్వారా సీ.పీ.పీ. దేశ విప్లవోద్యమాన్ని దృఢంగా పురోగమింపచేస్తున్నది. తమ దేశంలోని విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తూనే మరికొన్ని ప్రపంచ వ్యాప్త పోరాట సంస్థలకు నాయకత్వాన్ని అందిస్తోంది. అలాంటి పార్టీని తుదముట్టించడానికి అమెరికా సామ్రాజ్యవాదులు ఫిలిప్పీన్స్ సాయుధ బలగాలతో కలిసి వివిధ రూపాలలో సైనిక దాడులకు పాల్పడుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాదంతో కుమ్మక్కైన ఫిలిప్పీన్స్ దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య పాలకవర్గాలు, వారి ప్రతినిధి డుటెర్టె దేశంలో పరమ ఫాసిస్టు విధానాలను అమలుపరుస్తూ విప్లవోద్యమాన్ని కూకటివేళ్లతో పెకలించివేయాలనీ వేగిరపడుతున్నారు. దేశాన్ని బందీఖానాగా మారుస్తున్నారు. మానవ హక్కులు మృగ్యమైనాయి. డుటెర్టె ఎన్‌పీఏ గెరిల్లాలను లక్ష్యంగా చేసుకొని వాయుమార్గాన బాంబుదాడులకు పాల్పడుతూ కొండ కోనల్ని, గ్రామీణ ప్రాంతాన్ని అట్టుడికిస్తున్నాడు. విప్లవకారులను, విప్లవోద్యమ నాయకులను అమానవీయంగా హత్యలు చేయిస్తున్నాడు. ఫిలిప్పీన్స్‌లో తమ స్వయం నిర్ణయాధికారం కోసం పోరాడుతున్న ప్రజలపై, పోరాట సంస్థలపై కూడ తీవ్రమైన అణచివేత విధానాలకు పాల్పడుతున్నాడు. ఫిలిప్పీన్ విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి పెంపర్లాడుతున్న సామ్రాజ్యవాదుల, దేశ దోపిడీ పాలకవర్గాల ప్రజా వ్యతిరేక, విప్లవ వ్యతిరేక నిరంకుశ విధానాలన్నింటినీ మా కేంద్రకమిటీ నిర్ద్వందంగా ఖండిస్తోంది. ఫిలిప్పీన్స్‌లో నేటికి కొనసాగుతున్న 5 యూఎస్ సైనిక శిబిరాలను తక్షణం ఖాళీ చేయాలని మా పార్టీ డిమాండ్ చేస్తోంది.

సీ.పీ.పీ మార్క్సిజం, లెనినిజం, మావోయిజాన్ని ఎత్తిపడుతూ ఎన్పీఏ, ఎన్డీఎఫ్‌లకు నాయకత్వం వహిస్తూ దేశంలోని 80 ప్రావిన్స్‌లలో దాదాపు 70కి పైగా ప్రావిన్స్‌లలో సమరశీల పోరాటాలను కొనసాగిస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 110కి పైగా గెరిల్లా ఫ్రంటులను ఏర్పరచుకొని అన్ని ఫ్రంటులలో కంపెనీ స్థాయి (50-200) బలగాలను మొహరించి ప్రజాయుద్ధ పంథాలో గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం, తీవ్రతరం చేస్తోంది. నిరంతరం ఫిలిప్పీన్ సాయుధ బలగాలపై ఎన్‌పీఏ అలుపెరుగని దాడులు చేస్తూ ఉల్లేఖనీయమైన సైనిక విజయాలు సాధిస్తోంది. అక్కడి గెరిల్లా ఫ్రంటులలో విప్లవ ప్రజా కమిటీలను ఏర్పర్చుకుంటూ వారికి విద్యా, వైద్యం, ఇతర అనేక అవసరాలు తీరుస్తూ ప్రజల ప్రజాస్వామిక అధికారాన్ని నిలబెడుతోంది. ప్రజల మధ్య, ప్రజలతో ఉంటూ వారి సమస్యలన్నింటినీ తెలుసుకుంటూ వాటి నివారణకు అత్యంత అంకితభావంతో కృషి చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ దురాశాపూరిత లాభతృష్ణతో సామ్రాజ్యవాదులు పర్యావరణ విధ్వంసానికి పాల్పడి శాస్త్రీయ విజ్ఞానాన్ని మానవ వినాశనానికి వినియోగిస్తూ కోవిడ్-19 మహమ్మారీని సృష్టించిన ఫలితంగా ఫిలిప్పీన్స్ కూడ ఆరోగ్య అత్యవసర పరిస్థితులకు నెట్టబడింది. ఇలాంటి పరిస్థితులలో నీగ్రోస్ లాంటి గెరిల్లా ఫ్రంటులలో ఎన్‌పీఏ గెరిల్లాలు దోపిడీ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక ధోరణులను ఎండగడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం. సీ.పీ.పీ. అక్కడి లుమడ్, మోరో, కార్డిలెరా సహ ఇతర మూలవాసీ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని నిర్ద్వందంగా ఎత్తిపడుతోంది. సీ.పీ.పీ. అనుసరిస్తున్న మార్క్సిస్టు మౌలిక విధానాలతో దేశంలోని సమస్త పీడిత, తాడిత ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ అప్రతిహతంగా పురోగమిస్తున్న దేశ విప్లవోద్యమం గొప్ప గొప్ప లీప్స్ అండ్ బౌండ్స్‌తో యావత్ దేశానికి విస్తరించి తన గెరిల్లా బేసులను, బేసులను పెంపొందించుకుంటూ తన ప్రజాస్వామిక, జాతీయ విప్లవోద్యమంలో విముక్తి సాధించి 21వ శతాబ్దం కూడ విప్లవోద్యమాలదేనని చాటాలనీ, చాటుదామనీ మా పార్టీ ఆకాంక్షిస్తున్నది.

- ఫిలిప్పైన్స్ ఉద్యమ సంఘీభావ వారాన్ని పాటిద్దాం.
- ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సీ.పీ.పీ.) వర్థిల్లాలి.
- నూతన ప్రజాసైన్యం (ఎన్.పీ.ఏ.) వర్థిల్లాలి.
- జాతీయ ప్రజాస్వామిక సంఘటన వర్ధిల్లాలి.
- ఫిలిప్పైన్స్ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్థిల్లాలి.
- ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్థిల్లాలి.

తేదీ: మార్చ్ 2020

విప్లవాభివందనాలతో,
సీ.పీ.ఐ.(మావోయిస్టు)

(భారత విప్లవ ప్రజానీకానికి ఫిలిప్పైన్‌పరిస్థితులు అర్థం కావడానికి చిన్న పరిచయంలాగా పార్టీ ఒక బుక్‌లెట్‌ను తెచ్చింది.)

# ఐరిష్ విప్లవ సేన

# 2022- ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నూతన సంవత్సర ప్రకటన

ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నాయకత్వం వాలంటీర్లకు, నిర్బంధంలోని కామ్రేడ్స్‌కు, ప్రపంచంలోని మద్దతుదారులందరికి నూతన సంవత్సరపు శుభాకాంక్షలను పంపింది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులకు, అవినీతి, నియంతృత్వాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తున్న వారికి, ముఖ్యంగా మన పాలస్తీనా కామ్రేడ్స్‌కు మా వందనాలు తెలియజేస్తున్నాం. మీ నుండి మమ్మల్ని దూరం చేసేందుకు 2021లో కూడా మరోసారి దురాక్రమణదారులు ఐఆర్ఏకు వ్యతిరేకంగా ప్రచార యుద్ధాన్ని ముందుకు తెచ్చారు.

హృదయాలను గెలుచుకునే పేరుతో కుటుంబాలను, యువతను లక్ష్యంగా చేసుకుని కుళ్ల కుతంత్రాల మానసిక యుద్ధాన్ని చేస్తున్నారు. ప్రజా సమూహాలను నిర్బంధించి డబ్బులు దండుకునే నేరప్రవృత్తి గల వారిని, ఇన్‌ఫార్మర్లను సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో వినియోగించే అవకాశాలున్నాయి.

యుద్ధాన్నే కవచంగా కలిగి యుద్ధంలో మునిగివున్న ఆక్రమణదారులు ప్రచారంతో మాయ చేస్తున్నారు. కానీ, ఐఆర్ఏ ఓడించబడలేదు. ఐర్లాండ్ దురాక్రమణలో వున్నప్పుడు మేం మా ప్రతిఘటనను కొనసాగిస్తాం. మా పోరాటం ఆటులో వున్నా పోటులో వున్నా మేం ప్రతీ తరంలో ఇదే చేస్తాం. ఈనాడు కూడా తేడా లేదని మేం మరోసారి నిరూపిస్తున్నాం. ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నాయకత్వం ఈ విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నది. ఇతరులు పోరాటాన్ని, సహచర కామ్రేడ్స్‌ను వదిలి వెళ్లిపోయినా మేం ఓటమికి దూరంగానే వుంటాం.


మేం చేర్చుకునే వాలంటీర్ల స్థిరంగా పెరుగుతారు. క్రమశిక్షణాయుతమైన, నిర్మాణయుతమైన, సాహసికులైన యువతీ యువకులు గల సైన్యంలో నూతన రిక్రూట్స్ స్వచ్ఛందంగా చేరతారు. విజయం పట్ల మాకు విశ్వాసం వుంది. దురాక్రమణదారులు మాపై విసిరే సవాళ్లు ఏమైనప్పటికీ మేం ఓడిపోమని, విజయం పట్ల మాకు విశ్వాసం వుందని మీకు హామీనిస్తున్నాం.

మేం ఎక్కడైనా, ఎప్పుడైనా దెబ్బకొట్టగల శక్తిని కలిగి వున్నాం. సాధారణ ప్రజలకు జరిగే నష్టాలను తగ్గించే విధంగా మా దాడులను జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో ప్లాన్ చేసుకుంటాం. 2021లో లెక్కలేనన్ని సందర్భాలలో బ్రిటీష్ మిలటరీని లక్ష్యంగా చేసుకుని దెబ్బకొట్టే అవకాశాలు వచ్చినప్పటికీ మన వాలంటీర్లు సాధారణ ప్రజల ప్రాణాలకు నష్టం కలుగుతుందని వెనక్కి తగ్గారు. 2022లో ఐరిస్ రిపబ్లికన్ ఆర్మీ పూర్తి విశ్వాసంతో ప్రతిఘటన కొనసాగిస్తుంది. ప్రజలు మాకు మద్దతును కొనసాగిస్తూ ఎల్లప్పుడు మాతో వుంటారని నమ్ముతున్నాం. ఎప్పటికైనా ఒకే ఒక ఫలితాన్ని సాధిస్తాం. అది నిజమైన 32 కౌంటీ సోషలిస్టు రిపబ్లిక్. ❍

---

## వీర సాథీదార్‌కు విప్లవ జోహార్లు.

విద్రోహి పత్రికా సంపాదకుడు, దళిత, విప్లవోద్యమాల కార్యకర్త, మేధావీ, కళాకారుడు కామ్రేడ్ వీరసాథీదార్ తన 61వ యేటా 13 ఎప్రిల్ 2021న కొరోనాతో కన్ను మూశాడు. మరాఠీలో రూపొందిన 'కోర్టు' చిత్రం ద్వార ఆయన అత్యంత ప్రజాదరణ పొందాడు. అంతర్జాతీయంగా చిత్ర రంగంలో ప్రతిష్మాత్మకంగా భావించే ఆస్కర్ ఫిల్మ్ పురస్కారానికి ఎంపికయ్యాడు. ఆ తరువాత మరో చిత్రం నిర్మాణంలో వుండగా మహమ్మారీ ఆయనను కబలించింది. 1960లలో బద్దలై 1970లలో దళిత యువతను అమితంగా ఆకర్షించిన 'దళిత్ పాంథర్స్' ఉద్యమంతో ప్రభావితమై తమ పేర్లను ఉద్యమ ప్రతీకలుగా మార్చుకున్న ఆనాటి యువకులలో వీర సాథీదార్ ఒకరు. 1980లలో మహారాష్ట్ర విప్లవోద్యమంతో గొప్పగా ప్రభావితమైన దళిత యువతలో వీరసాథీదార్ చిరస్మరణీయుడు. ఆనాటి యువతరంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజకీయాల ప్రభావం ఎంతగా వుండేదో, అంతగా వారిని విప్లవోద్యమం ఆలోచింపచేసింది. డాక్టర్ అంబేద్కర్ బోధనలలోని కొరవలు అర్థం చేసుకొని విప్లవోద్యమం ద్వారానే భారతదేశంలో కులవిముక్తి సహ పీడిత ప్రజల మౌలిక సమస్యలకు తుది పరిష్కారం లభిస్తుందనీ నమ్మినవారిలో కామ్రేడ్ సాథీదార్ ఒకరు. విదర్భలో వెల్లువెత్తిన విప్లవ విద్యార్థి యువజనులతో ఆయనకు విడదీయరాని అనుబంధం వుండేది. ఈ దేశంలో నిజమైన కులవిముక్తికి విప్లవోద్యమవే శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతుందని నిజాయితీగా నమ్మిన కామ్రేడ్ సాథీదార్. పీడిత ప్రజలకు తన కళా కౌశలాన్ని అంకితం చేసిన కామ్రేడ్ వీరసాథీదార్‌కు క్రాంతి పత్రిక వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లర్పిస్తున్నది.



# భారతదేశంలో అర్ధ భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు

భారతదేశంలో ఇప్పటికి అర్ధ భూస్వామ్యం అంటున్నామంటే, భూస్వామ్య వ్యవస్థ గర్భంలో వేరు వేరు స్థాయిలలో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందినప్పటికీ అవి ఇంకా పూర్తి స్థాయిలో అనగా మౌలికంగా పెట్టుబడిదారీ సంబంధాలుగా అభివృద్ధి చెందలేదని, కనుక అది అర్ధ భూస్వామ్య సంబంధాలు కొనసాగుతోన్న వ్యవస్థ అని అర్థం. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వతంత్ర దేశం కాలేదనీ, ఆ 'స్వాతంత్రం' నామమాత్రమనీ, అంతస్సారంలో ఉత్త బూటకం అనీ మనం అంటున్నాం. వలసవాద దోపిడీ, పీడన కేవలం రూపంలో మారింది కానీ సారంలో అలాగే ఉండిపోయింది. వాస్తవానికి అది సామ్రాజ్యవాద పరోక్ష పాలన, దోపిడీ, అజమాయిషీల కింద ఉండే అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ. భారత దళారీ పాలకులు తీసుకువచ్చిన వివిధ పారిశ్రామిక అభివృద్ధి నమూనాలు విదేశీ పెట్టుబడి, సాంకేతికత, యంత్రాలు, రుణాలు, నిధుల రూపంలో విదేశీ 'సహాయం'పై భారీగా ఆధారపడి ఉన్నాయి. అవి నిరంతరం విదేశీ పెట్టుబడిపై ఆధారపడుతూ నిరాటంకంగా సామ్రాజ్యవాదుల లాభాలకు హామీనిచ్చినవే.

1947-1990 మధ్య కాలంలో మన దేశ ఆర్థిక, రాజకీయ నియంత్రణ ప్రధానంగా మొదట బ్రిటన్, అమెరికాల చేతిలోకి, తర్వాత సోవియట్ సామ్రాజ్యవాదుల చేతిలోకి, తిరిగి మళ్లీ అమెరికా చేతిలోకి మారడం మనకు కనపడుతుంది. ఈ కాలమంతటా బ్రిటీష్ సామ్రాజ్యవాదం బలహీనపడిన ద్వితీయ స్థాయి సామ్రాజ్యవాద శక్తిగా ఉండి మన దేశంపై తమ ప్రభావాన్ని (ఆర్థికంగా, రాజకీయంగా) నెరపుతూనే ఉంది. ఇతర సామ్రాజ్యవాద శక్తులు కూడా అంతర్జాతీయంగా తమ సాపేక్షిక బలాలపై ఆధారపడి మన దేశంపై ప్రభావాన్ని నెరిపాయి. ఫలితంగా అది నేటికీ వివిధ సామ్రాజ్యవాద శక్తుల పరోక్ష పాలన, దోపిడీ, అజమాయిషీల కింద ఉన్న ఒక అర్ధ వలసగానే కొనసాగుతోంది.

భూమిపై పెరుగుతున్న జనాభా ఒత్తిడి, వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో పాటు మదుపు పెట్టలేని స్థితి తోడై భూకమతాల విభజనకు దారితీసింది. 1990ల ప్రారంభం నుంచి వ్యవసాయోత్పత్తి దెబ్బతినడం మొదలైంది. గత మూడు దశాబ్దాలలో ఉత్పత్తిలో వృద్ధి కూడా స్తబ్ధతకు గురైంది. భూకమతాల విభజన పెరగడం అనేది పెట్టుబడి సంచయనం తక్కువగా ఉండడాన్ని సూచిస్తుంది. అలాగే వ్యవసాయ ఆర్థిక చట్రంలో చిన్న స్థాయి వ్యవసాయం, నాన్-ఫారం లఘు ఉత్పత్తి ప్రాబల్యం, విరామం లేకుండా వ్యవసాయ కూలీలు (లేబర్) వివిధ పనుల కోసం మారుతుండడం అధికంగా ఉంది. ఇది వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధికి ఆటంకం అవుతున్నది.

నిజానికి మార్కెట్లో అమ్మకమైన అదనపు ఉత్పత్తి (surplus) వాటా పరంగా చూసినప్పుడు, మార్కెట్‌పై చిన్నతరహా వ్యవసాయోత్పత్తి ఆధిపత్యం ఉంది. అయినప్పటికీ వ్యవసాయం, వేతనాలు, పాడిపశువులు, చిన్నపాటి ఉత్పత్తులు మొదలైన వనరులన్నింటి నుంచి రైతులకు వచ్చే సగటు ఆదాయం వారి సగటు వినియోగం కంటే తక్కువ. ఇది అర్ధభూస్వామ్య సంబంధాల ఫలితమే. ఈ స్థితిలో పెట్టుబడిదారీ విధానం తలెత్తదు.

**భూసంస్కరణలు బూటకం అని తేలిపోయింది.** 1951-56 మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో అనేక రాష్ట్రాలలో భూ పరిమితి చట్టాలు చేసినప్పటికీ, చాలా వరకు భూమిని భూస్వాముల బంధువులు, సేవకుల పేరు మీద బదిలీ చేసి తమ చేతుల్లోనే పెట్టుకున్నారు. తద్వారా బినామీ పేర్లతో భూస్వాములు చాలా వరకు భూమిని మిగుల్చుకోగలిగారు. అంతే కాకుండా కాఫీ, టీ, రబ్బరు, పళ్ల తోటలు, పశు సంవర్ధకం, చక్కెర ఫ్యాక్టరీల కింద పలు రకాల తోటలకు, ఆధునిక పద్ధతుల ద్వారా సాగుచేసే భూములకు, దేవాలయాల, చర్చిల, మసీదుల కింద వున్న భూములకు మినహాయింపు ఇచ్చారు. భూస్వాములు తమ్ము తాము స్వయం సాగుదారులుగా ప్రకటించుకుని రైతాంగంతో తమ సంబంధాలను పునరేర్పాటు చేసుకున్నారు. అనేక మంది తమ కౌలుదారులను తొలగించారు లేదా తమ కౌలుదారులను మారుస్తూ వచ్చారు, తద్వారా చట్టబద్ధ కౌలు హక్కులను అమలు చేయాల్సిన పరిస్థితి రాకుండా చూసుకున్నారు. అలాగే పంపిణీ చేసేందుకు మిగులు భూమిగా ప్రకటించింది చాలా తక్కువే. పరిశ్రమల అభివృద్ధి చాలా పరిమితంగా ఉండడంతో వ్యవసాయ రంగంలో రద్దీ అధికమైంది, అదనంగా గ్రామీణ పేదలను సృష్టించింది. దీంతో మార్కెట్ మరింతగా కుచించుకుపోయింది.

**అర్ధ భూస్వామ్య పునాది పైననే కేంద్రీకృత పంచవర్ష ప్రణాళికలు అమలుచేశారు.** సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గ ప్రయోజనాల కోసమే అర్ధ వలస, అర్ధ భూస్వామ్య పునాది మీదనే భారత ఆర్థిక వ్యవస్థ రూపొందింది. దీంతో దోపిడీ పాలకవర్గాలు దేశంలో వివిధ పంచవర్ష ప్రణాళికల పేరుతో పారిశ్రామికీకరణకు పూనుకున్నప్పటికీ ఆ అభివృద్ధి అంతా తల్లకిందులుగా, వికృతంగానే జరిగింది. ఇలా పంచవర్ష ప్రణాళికలలో అవలంబించిన వ్యూహం 1951కు ముందు ఉనికిలో లేని కాపిటల్ గుడ్స్ రంగాన్ని, రవాణా, కమ్యూనికేషన్, విద్యుత్తు, ఇతర పబ్లిక్ యుటిలిటీస్ వంటి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలనూ పెంపొందించడానికే. భూమిని పునఃపంపిణీ చేయకుండానే ఈ రంగాలలో పెట్టే ప్రభుత్వ పెట్టుబడి

పెట్టుబడిదారుల కోసం దేశీయ మార్కెట్‌ను విస్తరించి పెడుతుందని ఆశించారు.

ఈ ప్రభుత్వరంగ ప్రణాళికలకు నాలుగు ప్రధాన వనరుల ద్వారా ఆర్థిక సహాయం సమకూర్చారు. 1) అదనపు పన్నులు, 2) అంతర్గత అప్పులు, 3) డెఫిసిట్ ఫైనాన్సింగ్, 4) విదేశీ సహాయం (ఎఫ్‌డీఐ). డెఫిసిట్ ఫైనాన్సింగ్, విదేశీ సహాయం (ఎఫ్‌డీఐ) కలిసి మొత్తం పథకాల ఖర్చులలో 50% ఉండేవి. ఈ ఆర్థిక వనరులన్నీ విశాల ప్రజలను పిండివేయగా, ఈ పథకాల నుంచి వచ్చిన లాభాలు సంపన్నులకే వెళ్ళాయి. యావత్తు పన్ను ఆదాయంలో ప్రజలు కట్టే పరోక్ష పన్నుల వాటా 1953-55లో 58.8% ఉండగా 1966-68 నాటికి 70.7%నికి పెరిగింది.

దేశంలో పెరుగుతున్న వ్యాపార లోటు (డెఫిసిట్), పెరుగుతున్న విదేశీ రుణం, పెరుగుతున్న రుణ సేవలు, మళ్లీ పెరిగిన విదేశీ రుణం, చెల్లింపుల (బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్) సంక్షోభం, 'ప్రణాళికాబద్ధ' వికృత అభివృద్ధి కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ ఇటువంటి విషపూరిత రుణ వలయంలో చిక్కుకుంది.

1966 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి రంగమూ సంక్షోభం వల్ల ప్రభావితమైంది. పరిశ్రమ తన ఉత్పత్తులను అమ్ముకోవడానికి తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంది. అనేక పరిశ్రమలు తమ అసలు సామర్థ్యం కంటే తక్కువగా నడిచేవి, లేదా పెద్దెత్తున కార్మికులను తొలగించేవి. వ్యవసాయం స్తంభనకు గురైంది, వరుస కరువులతో ఆహార ధాన్యాల ఉత్పత్తి తీవ్రంగా పడిపోయింది. వ్యాపార లోటులు అధికమయ్యాయి. తీవ్రమైన చెల్లింపుల సంక్షోభం ఏర్పడింది. కొత్త నిధుల కోసం భారత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, సామ్రాజ్యవాదులూ విధించిన కఠిన షరతులను అమలు చేసింది. 1962లో భారత్-చైనా యుద్ధంతోనూ, 1965లో భారత-పాకిస్తాన్ యుద్ధంతోనూ తీవ్రమైన వనరుల కొరతకు, తీవ్ర ద్రవ్యోల్బణానికీ దారితీసింది. నిరుద్యోగం, మూకుమ్మడి పేదరికం అత్యంతగా పెరిగాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న జనాభా వరుసగా 52.24 శాతానికి, 44.15 శాతానికి పెరిగింది. అత్యవసర సరుకుల ధరలు తీవ్రంగా పెరిగాయి.

రైతాంగం భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టారు. యిదే 1967 నక్సల్బరీ రైతాంగ సాయుధ తిరుగుబాటు. ఇందులో భాగంగా దేశంలో పది రాష్ట్రాలలో వ్యవసాయ తిరుగుబాట్లు బద్దలయ్యాయి. సాయుధ వ్యవసాయక విప్లవాన్ని నిరోధించడానికి ఒక వైపు లక్షలాది ప్రభుత్వ పోలీసు, పారామిలటరీ బలగాలను మోహరించి క్రూరంగా విప్లవ ప్రతీఘాతుక అణచివేతను అమలుచేసిన భారత పాలకవర్గాలు, వారి సామ్రాజ్యవాద యజమానులూ మరోవైపున రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యూహమే హరిత విప్లవం.

హరిత విప్లవ లక్ష్యం రెండు రకాలు - ఒకటి భారత దేశ గ్రామీణ ప్రాంతాలలో వెలుగు చూస్తున్న ఎర్ర విప్లవానికి ప్రత్యామ్నాయంగా పనిచేయడం; రెండోది, మార్కెట్‌ను ముంచెత్తుతున్న వ్యవసాయ యంత్రాలు, రసాయన ఎరువులు, పురుగు మందులు, హెచ్‌వైవి విత్తనాలు మొదలైన సామ్రాజ్యవాద సరుకులకు నిర్బంధ (కాప్టివ్) మార్కెట్ కల్పించడం.

'హరిత విప్లవం'గా చెప్పుకుంటున్నది కేవలం ఉత్తర భారతంలో కొన్ని ప్రాంతాలకు పరిమితం అయ్యింది. రైతాంగంలో సంపన్నులకు మాత్రమే ఉపకరించింది. చిన్న రైతులు పెట్టుబడి లేక, రుణం అందుబాటులో లేక హెచ్‌వైవి విత్తనాలను, ఎరువులనూ ఉపయోగించుకుని తమ ఆదాయాలను పెంచుకోలేకపోయారు. ఉనికిలో ఉన్న భూసంబంధాలను ఏ మాత్రం మార్చకుండానే 'హరిత విప్లవాన్ని' ప్రోత్సహించడానికి ప్రభుత్వం అదనపు ఉత్పత్తి చేస్తున్న రైతులకు, ముఖ్యంగా భూస్వాములు, ధనిక రైతులకు భారీ రాయితీలు, చౌక రుణ సౌకర్యాలూ కల్పించింది. దీంతో మొత్తం అర్ధ భూస్వామ్య గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వక్రీకరించిన పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందాయి.

'హరిత విప్లవం'గా చెపుతున్న దాని మొదటి రెండు దశాబ్దాల తరువాత, బలహీన నీటిపారుదల, అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందుల కారణంగా, భూసారం క్షీణించి, వ్యవసాయ దిగుబడి పెరుగుదల రేటు తగ్గింది. గ్రామీణ జనాభా ఆదాయంలో అసమానతలు పెరిగాయి, నిరుద్యోగం పెరిగింది. ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. నీటి, వాయు కాలుష్యాలు పెరిగాయి. పాత, కొత్త భూస్వామ్య శక్తుల చేతుల్లో భూస్వామ్య ఆధిపత్యం కేంద్రీకృతమైంది. పాత కులాధారిత-భూస్వామ్య దోపిడీ, పీడన రూపాల స్థానంలో నూతన రూపాలు ముందుకు వచ్చాయి. వ్యవసాయంలో అర్ధ భూస్వామ్య సంబంధాలు భారత ప్రజలను కుంగదీసాయి.

**1) భూకేంద్రీకరణ:** ఉత్పత్తి సాధనాల్లో భూమి ప్రధానమయినది. కోట్లాది మంది ప్రజల జీవనానికి ఆధారమైనది. భూమి అభివృద్ధికి పునాది. దేశంలో మొత్తం సాగు భూమి 1970-71లో 16.21 కోట్ల హెక్టార్లు ఉండగా, 1980-81లో 16.38 కోట్ల హెక్టార్లుగా, 1990-91లో 16.56 కోట్ల హెక్టార్లుగా ఉన్నది. గ్రామీణ కుటుంబాల్లో అగ్రభాగాన ఉన్న 5.2 శాతం కుటుంబాలు 56.6 శాతం భూమిని కలిగి ఉన్నాయి. 41.6 శాతం గ్రామీణ కుటుంబాలకు భూమి అసలే లేదు. దశాబ్దాలు గడిచినా సగటు పెద్ద భూకమతాలలో ఎటువంటి మార్పులేదు. వీటి పరిమాణం సగటున 1970-71లో 18.1 హెక్టార్లు (45 ఎకరాలు) ఉంటే 1980-81లో 17.4 హెక్టార్లు, అంటే 43.5 ఎకరాలు, 1990-91లో 17.3 హెక్టార్లు, అంటే 43.2 ఎకరాలుగా ఉంది. ఇవి ప్రభుత్వ అధికారిక వివరాలు మాత్రమే. వాస్తవానికి భూకేంద్రీకరణ ఇంకా ఎక్కువగా ఉన్నది. ఈ వివరాలను

బట్టి చూసినా 1990-91లో వ్యవసాయ కుటుంబాలలో కింది స్థానంలో ఉన్న కుటుంబాల వద్ద తక్కువ భూమి (2.46 కోట్ల హెక్టార్లు) ఉండగా, అగ్రస్థానంలో ఉన్న వారి వద్ద ఎక్కువ భూమి (2.89 కోట్ల హెక్టార్లు) ఉన్నది. కింది స్థాయిలో ఉన్న 6.21 కోట్ల వ్యవసాయ కుటుంబాల వద్ద సగటున ఒక్కో ఎకరం మాత్రమే ఉన్నది. మరో 7.46 కోట్ల గ్రామీణ కుటుంబాల వద్ద అసలు భూమే లేదు.

2015 సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం 10 శాతంగా ఉన్న భూస్వాముల చేతిలో 55 శాతం భూమి కేంద్రీకృతమై ఉంది. నిజానికి ఈ కేంద్రీకరణ మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని యథేచ్ఛగా ఉపయోగించుకుంటూ ప్రత్యక్షంగా, పరోక్షంగా వారు చేయని ప్రయత్నం లేదు. పలు హత్యాకాండలు, బూటకపు ఎన్‌కౌంటర్లు, మహిళలపై అత్యాచారాలు, గృహ దహనాలు, ఆస్తుల లూటీ, ధ్వంసం సాగించి/సాగిస్తూ అర్ధభూస్వామ్య వ్యవస్థను నిలబెట్టుకునేందుకు విఫలయత్నం చేస్తున్నాయి. దేశంలో ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఈ విప్లవ ప్రతీఘాతుక కూటమి ఆటంకంగా ఉంది. గ్రామీణ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ పథకాల నిధులను స్వాహా చేస్తారు. ప్రభుత్వ/ప్రైవేటు కాంట్రాక్టులన్నీ వీరివే.

ప్రపంచీకరణ కాలంలో ముఖ్యమైన పరిణామం రైతుల, ఆదివాసుల లక్షలాది ఎకరాల సాగు భూములను, అటవీ భూములను నిర్బంధంగా స్వాధీనం చేసుకోవడం. మెట్రోపాలిటన్ నగరాల చుట్టుపక్కల ప్రభుత్వ భూములను, రైతుల సాగు భూములను వివిధ ఎంఎన్‌సీలు, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలు, ప్రభుత్వ సంస్థలు, మత సంస్థలు, నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్, స్టాక్ మార్కెట్ బ్రోకర్లు, పలు రకాల మాఫియాలు కబ్జా చేసుకుంటున్నాయి. పెద్ద పెద్ద ఎస్టేట్లను తమ చేతిలో కేంద్రీకరిస్తున్నాయి. 'అభివృద్ధి' పేరుతో అవసరమైన భూమిని సేకరించి అప్పగించే బాధ్యత దళారీ నిరంకుశ రాజ్యమే చేపడుతున్నది. 1951-2010 మధ్య దేశంలో రైతుల నుంచి ఈ విధంగా దాదాపు 4 కోట్ల ఎకరాల భూమిని సేకరించి సరైన నష్టపరిహారం, పునరావాస సౌకర్యం అందించకుండానే దాదాపు ఆరున్నర కోట్ల మందిని నిర్వాసితులను చేసారు. నిర్వాసిత సమస్య దేశంలో భూమి సమస్యలో ఒక ప్రధాన అంశంగా మారింది.

**2) ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యవస్థల కుమ్మక్కుతో నూతన రూపాలలో పెద్దెత్తున లూటీ:** ప్రపంచీకరణ కాలంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువాల ప్రయోజనాలకు అనుగుణంగా రాజ్యం చేపట్టిన ప్రతి అడుగులో గ్రామీణ ప్రాంతాలలోని ఆధిపత్య కులాలకు చెందిన పాత-కొత్త భూస్వామ్య శక్తులే సామాజిక పునాదిగా ఉన్నాయి. వ్యవసాయ, గ్రామీణ దోపిడీ విధానాల ద్వారా విదేశీ కార్పొరేట్ కంపెనీల, దేశీయ దళారీ కంపెనీలతో పాటు నూతన భూస్వామ్య శక్తులు, పార్లమెంటరీ పార్టీల నాయకులు, పలు రకాల మాఫియాలు లబ్ది పొందాయి. మరో వైపు సహకార సంస్థల, మైక్రో ఫైనాన్స్ సంస్థల అమానుష దోపిడీ తీవ్రతరమైంది. ఈ పాత-కొత్త భూస్వామ్య శక్తులు వేతనాల దోపిడీ, కౌలు దోపిడీ, అధిక వడ్డీలు, ధాన్యం గిడ్డంగుల నిర్వహణ, వ్యాపారం వంటి కార్యకలాపాల ద్వారా అనేక విధాలుగా పీడిత ప్రజలను ప్రత్యక్ష దోపిడీ చేస్తున్నాయి.

ఈ కాలంలో అర్ధభూస్వామ్యంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకోవడంతో భూస్వామ్య ఆధిపత్యపు గత రూపాల స్థానంలో నూతనమైనవి వచ్చాయి. గ్రామాలలో ఇది ప్రభుత్వ, ప్రభుత్వేతర 'పార్టీ-సహకార సంస్థ-పంచాయితీ-పోలీసు' వ్యవస్థలు కుమ్మక్కైన విస్తృత-సమిష్టి రూపం తీసుకుంది. గ్రామీణ సమాజంలో ప్రజల జీవితాల మీద రాజకీయ పార్టీలు పట్టును సంపాదించాయి. పంచాయితీలలో రేషన్ డీలర్‌షిప్ వీరి చేతుల్లోనే ఉండేది. తద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వీరు అధికారికంగాను, అనధికారికంగానూ లూటీ చేయగలిగారు.

**3) భూకమతాల విభజన:** దేశంలో రోజు రోజుకూ వ్యవసాయ సాగుభూమిలో భూకమతాల సంఖ్య పెరుగుతున్నది. కొద్దిపాటి భూములున్న చిన్న రైతుల సంఖ్య పెద్దెత్తున పెరుగుతుండడం దీనికి ప్రధాన కారణం. 1970-71లో యావత్తు భూకమతాలూ 7.1 కోట్లు ఉండగా 1980-81లో అది 8.89 కోట్లకు పెరిగింది. 1990-91లో 10.53 కోట్లకు పెరిగింది. హెక్టారు కంటే తక్కువగా కొద్ది భూమి ఉన్న రైతులు 1970-71లో 3.62 కోట్ల మంది ఉంటే, 1990-91లో 6.21 కోట్ల మంది ఉన్నారు. 1-2 హెక్టార్ల భూమి ఉన్న చిన్న రైతుల సంఖ్య యిదే కాలంలో 1.34 కోట్ల నుంచి రెండు కోట్లకు పెరిగింది. చిన్న భూకమతాల సంఖ్య 2002-03లో 69.63 శాతం నుంచి 2012-13లో 75.42 శాతానికి, వాటి కింద ఉన్న భూమి పరిమాణం 6 శాతానికి పైగా పెరిగింది. ఇది భూమిపై పెరిగిన జనాభా వత్తిడి ఫలితమే. దీంతో వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడింది. ఆధునిక లేదా మెరుగైన ఉత్పత్తి సాధనాలు, వ్యవసాయ సాంకేతికతల వినియోగానికి నీటిపారుదల, పెట్టుబడీ లేకపోవడంతో వారు వరుస కరువులతో తీవ్రమైన పేదరికంలోకి నెట్టబడేవారు. నిరంతరం చిన్న భూకమతాల సంఖ్య పెరుగుతూ వ్యవసాయ రంగంలో వీటికి ప్రాధాన్యత ఉండడం అనేది అర్ధభూస్వామ్య సంబంధాలకు ఒక ముఖ్యమైన గీటురాయి. 2010-11 వ్యవసాయ గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మొత్తం వ్యవసాయ భూకమతాల సంఖ్యలో దళితుల వాటా 12.36 శాతం, ఆదివాసుల వాటా 8.68 శాతం, వ్యవసాయ భూకమతాల వైశాల్యంలో వారి వాటా వరుసగా 8.60 శాతం, 11.42 శాతం మాత్రమే. ఆదివాసులు, ఆదివాసేతరుల కంటే దళితుల్లోనే భూమిలేని పేదలు ఎక్కువగా వున్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేకపోవడం, చిన్నపాటి భూములను పట్టుకుని ఉండడం వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానం పెరుగుదలకు ఆటంకంగా మారింది. అర్ధ భూస్వామ్యాన్ని సజీవంగా నిలిపి ఉంచింది. ఇక్కడ వ్యవసాయంలో మిగులు మనుషులు "కార్మికులు"గా మారే ప్రామాణిక పరివర్తన

చోటు చేసుకోవడం కాకుండా గ్రామీణ లేబర్‌లో ప్రబలంగా చోటు చేసుకుంటున్న పరిణామ లక్షణం అర్ధ-కార్మికవర్గంగా మారటం. ఈ "నిర్వాసిత రిజర్వు సైన్యం" మరింతగా అసంఘటిత రంగంలో అనిశ్చితమైన కార్యకలాపాలను ఆశ్రయించాల్సి వస్తున్నది.

**4) రైతాంగ వర్గీకరణ:** ఒకవైపు భూకమతాలలో అత్యధికం స్వల్పమైనవిగా లేదా చిన్నపాటివిగా ఉండడం, కుటుంబ శ్రమపై ఆధారపడడం, నిరంతరం ఉపాధి తగ్గిపోవడం, భూమిలేని వ్యవసాయ కూలీల (లేబర్) సంఖ్య పెరిగిపోవడం, సగటు పని దినాలు గణనీయంగా తగ్గిపోవడం. 1961లో మొత్తం రైతాంగ కూలీల సంఖ్య 24.04 శాతం. ఈ సంఖ్య 1991 నాటికి 46 శాతానికి పెరిగిపోయింది. ఇది 2001లో 57 శాతానికి చేరుకుంది. 1981-91 మధ్య మహిళా కూలీల సంఖ్య గణనీయంగా 38.15 శాతం పెరిగింది.

భారతదేశంలో కుల వ్యవస్థ ప్రధానంగా ఏ కుల-వర్గ ప్రజలు శారీరక శ్రమ చేయాలి, వీరిలో ఎవరెలాంటి శ్రమ చేయాలి, ఎవరు శారీరక శ్రమ చేయకూడదు అనేది నిర్ధారిస్తుంది. భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలకు ప్రాతినిధ్యం వహిస్తూ దళితులలో, ఆదివాసులలో 81 శాతం మంది వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉనికిలో ఉన్న ఈ కుల ఆధారిత సమాజం పెట్టుబడిదారీ విధాన సాధారణ అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉంది. ఆధిపత్య కుల భూస్వామికీ, దళిత భూమిలేని శ్రామికుడికి మధ్య వేతన శ్రమ కాంట్రాక్టు అర్ధభూస్వామ్య మూలాన్ని కలిగి ఉంది. ఇది ఒకే సమయంలో ఆర్థిక, ఆర్థికేతర దోపిడీ, పీడనకు ఆధారంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ కుల-వర్గ పీడన ఇప్పటికీ ప్రబలంగా ఉంది.ఇప్పటికీ దేశంలో 60 శాతం జనాభా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. భూమిలేని (వ్యవసాయ కూలీలతో సహా), పేద రైతులలో "భూమి కోసం డిమాండ్" పెరుగుతున్నది. భూస్వామ్య శక్తులు భూమిని, పరపతిని, మార్కెట్‌ను, ఉత్పాదకాల (inputs) విషయంలోనూ, పండిన పంట విషయంలోనూ కంట్రోల్ చేస్తూ, భూమిలేని, పేద రైతు వర్గం నుంచి పెద్ద మొత్తంలో అదనపు విలువను దోచుకుంటున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా వాస్తవికంగా భూమిలేని రైతుల (ఒక ఎకరం కంటే తక్కువ భూమివున్నవారి) సంఖ్య తీవ్రంగా పెరిగిపోయింది. ఇక్కడ వ్యవసాయంలో పెట్టుబడిదారీ అర్థంలో స్వేచ్ఛా కార్మికులు ఉండడం అనేది ప్రముఖ లక్షణంగా లేదు.

గ్రామీణ ప్రాంతాలలో జీతగాళ్ల వ్యవస్థ పూర్తిగా రద్దు కాలేదు. విశాల 'గ్రామీణ నిరుద్యోగ సైన్యం' దీనికి హామీ ఇస్తోంది. సంవత్సరానికీ, నెలకూ వ్యవసాయ, వ్యవసాయేతర పనులలో, ఇంటి పనులలో పెట్టుకొని వెట్టి చేయించుకోవడం గుట్టుచప్పుడు కాకుండా అంతటా కొనసాగుతూనే ఉంది. అయితే వెట్టి పాత రూపాలలో లేదు.

**దిగువ మధ్యతరగతి రైతులు:** సాగుదార్లలో దిగువ మధ్యతరగతి రైతులు 5 శాతంగా ఉంటారు. విదేశీ గుత్త పెట్టుబడి, దేశీయ దళారీ పెట్టుబడి దాడికి తీవ్రంగా గురవుతున్న వర్గం. వ్యవసాయం నుంచి చాలీచాలని ఆదాయాన్నే పొందుతున్నారు. దివాలాతీసిన రైతులు పొట్ట చేతబట్టుకొని పట్టణాలకు వలసపోవడం బాగా పెరిగింది.

**ఎగువ మధ్యతరగతి రైతులు:** నేడు వ్యవసాయంలో ఎగువ మధ్యతరగతివారు రెండు శాతం ఉంటారు. ఈ వర్గం కూడా గణనీయమైన సంఖ్యలోనే ప్రపంచీకరణ కారణంగా చితికిపోతున్నది. భూములు కోల్పోతున్నది. భూమిలేని, పేద రైతాంగంలో చేరిపోతున్నది. వ్యవసాయ సంక్షోభంతో దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకునేవారిలో ఈ వర్గం వారు గణనీయమైన సంఖ్యలోనే ఉంటున్నారు.

**ధనిక రైతులు:** వీరు రైతాంగంలో 0.24 శాతం ఉంటారు. ఈ వర్గం ఉత్పత్తి సాధనాలు, ప్రత్యేకించి భూమి, ఇతర ఉత్పాదక ఆస్తులు కలిగి ఉంది. ప్రపంచీకరణ విధానాల నుండి ఒక సెక్షన్ లాభాలు పొందుతున్నది. భూస్వామ్య శక్తులతో కలిసి అధికారం చెలాయిస్తున్నారు. ప్రపంచీకరణ తర్వాత వీరు ప్రభుత్వ పథకాలు, కాంట్రాక్టులు, రాయితీల ద్వారా నేరుగా లబ్ధి పొందుతున్నారు. అయితే గ్రామీణ బూర్జువాజీగా పెట్టుబడిదారీ మార్పును సాధించే లక్షణాలు వీరికి లేవు. ఈ వర్గంలో కూడా ఒక చిన్న సెక్షన్ ప్రపంచీకరణ దాడిలో చిక్కుకొని నలిగిపోతున్నది, వికృత పెట్టుబడిదారీ సంబంధాలు పెరిగిపోవడం వల్ల ఈ వర్గంలో ఆ సెక్షన్ దిగువ స్థాయికి నెట్టబడుతున్నది.

**5) కౌలు వ్యవసాయం కొనసాగడం:** 1947-90 వరకు కౌలు నిర్మూలనా చట్టాలు, ఇతర సంస్కరణ కార్యక్రమాలు రూపొందించినప్పటికీ అవి యేవీ చాలా వరకు అమలుకు నోచుకోలేదు. దేశంలో యావత్తు కౌలు వ్యవసాయంలో అత్యధికులు సాధారణ కౌలుదారులు, ఉప కౌలుదారులు, పాలు వ్యవసాయదారులుగా ఉన్నారు. అసంఘటిత లేదా పరోక్ష ఉప కౌలు చట్టవిరుద్ధంగా పాలు వ్యవసాయం ద్వారా కొనసాగింది. ఈ రకంగా పాలు వ్యవసాయం (షేర్ క్రాపింగ్) పెట్టుబడిదారీ పూర్వ, అర్ధ భూస్వామ్య వ్యవసాయ సంబంధాల నిర్దిష్ట రూపంగా కొనసాగేది. ఒక విషవలయంలో చిక్కుకుని అందులో నుంచి బయటపడడం వారికి అసాధ్యం అయ్యేది. తమ భూములకు వారు కట్టుబడి ఉండేవారు, అర్ధ భూస్వామ్య దోపిడీ, వ్యాపార-వడ్డీ వ్యాపార దోపిడీ - ఈ రెండు విభిన్న రూపాల దోపిడీకి గురి అయ్యేవారు. భూమి కేంద్రీకరించబడి ఉండడం, దున్నేవారికి భూమి లేకపోవడం, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో భూమిపై ఉండే అధిక ఒత్తిడుల కారణంగా దేశంలో అసలు కౌలు సాధారణంగా అర్ధ భూస్వామ్య పద్ధతిలో ఉండేది. భూమిపై కొంతమంది నియంత్రణ దోపిడీకి వనరు కావడమే దీనికి కారణం.

ప్రధానంగా వ్యవసాయంలోని 'అదనపు శ్రమశక్తి' నైపుణ్యంలేని శ్రమ కావడం, ఈ శ్రమను సైతం ఇముడ్చుకునే స్థితి

వ్యవసాయానుబంధ రంగానికి గానీ, పట్టణాల్లోని మాన్యుఫాక్చరింగ్, సర్వీసు రంగాలలో అసంఘటిత రంగానికి గానీ లేకపోవడం, పట్టణ పేదరికం కూడా పెరిగిపోవడంతో పట్టణాలకు వలసపోయినవారు తిరిగి గ్రామాలకు రాక తప్పనిస్థితి ఏర్పడుతోంది. దీంతో వ్యవసాయ కూలీ కుటుంబాలు, పేద రైతులు ఉపాధి అవకాశం లేకపోవడం వల్ల అధిక కౌలురేటుకు భూస్వాముల, ధనిక రైతుల భూములను కౌలుకు తీసుకోక తప్పనిస్థితి ఏర్పడుతోంది. దేశంలో గ్రామీణ ప్రాంతాలలో అర్ధభూస్వామ్య దోపిడీ ప్రబలంగా ఉందనడానికి కౌలు వ్యవసాయమే నిదర్శనం. ఆత్మహత్యలు చేసుకునే రైతులలో అత్యధికులు కౌలు రైతులే.

ప్రపంచీకరణ వలన కౌలు కాంట్రాక్టు రూపాలలో కూడా మార్పులు వచ్చాయి. సరికొత్త కౌలు రూపాలు ఉనికిలోకి వచ్చాయి. పేదరైతులు సొంత ఉత్పత్తి సాధనాలు, పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, కాలువలు లేకపోవడం, బోరు భావులపై ఆధారపడాల్సి రావడం వల్ల సాగునీటికై అధిక ఖర్చు పెట్టలేక తమ భూములను అయినకాడికి కౌలుకు ఇస్తున్నారు. దీంతో ఈ 'ఎదురు కౌలు' విధానం వల్ల కూడా భూస్వాములు, ధనిక రైతులు అత్యధిక లాభాలు ఆర్జిస్తున్నారు. అంటే పేద రైతాంగం కౌలుదార్లుగానే కాకుండా, 'ఎదురుకౌలు' విధానం ద్వారా కూడా భూస్వామ్య దోపిడీకి గురవుతున్నారు. మరో ముఖ్య పరిణామం, దేశవ్యాప్తంగా 1980ల నుంచి "వ్యవసాయం చేయని రైతు కుటుంబాలు" 1981లో 19.1 శాతం నుంచి 2002లో దాదాపు 37 శాతానికి, వారి వద్ద భూమి 3.8 శాతం నుండి 9.8 శాతానికి పెరిగింది.

**6) భూస్వామ్య దోపిడీ ఇతర రూపాలు:** భారతదేశంలో రైతాంగంపై ఉన్న భూస్వామ్య దోపిడీ వివిధ రూపాలు తీసుకున్నది. పలు రూపాలలో వెట్టిచాకిరి, ఆర్థికేతర సామాజిక దోపిడీ, అణచివేత, పీడన, కుల, లింగ, ప్రాంతీయ వివక్ష మొదలైనవి వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలతో పాటు పునాది ఉపరితలానికి సంబంధించిన యావత్తు అంశాలలో తీవ్రస్థాయిలో ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ప్రపంచీకరణ విధానాలు వర్గ, కుల, లింగ వివక్షను మరింతగా పెంచాయి. అవి మునుపటి కంటే వికృతరూపం దాల్చాయి.వెట్టి, జీతానికి ఉండడం, ఇతర రూపాలలో స్వేచ్ఛలేని శ్రమ లేదా అనుబంధ శ్రమ, నగదు రూపంలో కానీ ధాన్యం రూపంలో గానీ భూస్వామ్య కౌలు, వర్తకుడు లేదా వడ్డీ వ్యాపారి ఇచ్చే అప్పుపై అత్యధిక వడ్డీ, వర్తకులు వ్యవసాయ ఇన్‌పుట్లను (హైబ్రిడ్ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు వగైరా) రైతులకు అతి ఎక్కువ ధరకు అమ్మడం, పంటలను అతితక్కువ ధరకు కొనడం వంటి ఇతర ఆర్థికేతర దోపిడీ రూపాలు ఉన్నాయి. పేద రైతాంగం వివిధ కారణాల రీత్యా ఒకే భూస్వామికో లేదా కొద్ది మంది భూస్వాములకో కట్టుబడి ఉండేవారు. వారు రుణాలు తిరిగి చెల్లించేందుకు ఈ భూస్వాములకు శ్రమ సేవలు అందించేవారు. అనేక సందర్భాలలో యజమానులు వెట్టి కూలీలకు ఇళ్ల స్థలాలు, ఒక్కోసారి నామమాత్రపు కౌలు లేదా కౌలు లేకుండానో పాలు వ్యవసాయం పునాది మీదనో భూమి ఇచ్చేవారు. భూస్వామి, వర్తకుడు, వడ్డీ వ్యాపారి కుమ్మక్కై (చాలా సందర్భాల్లో ఒక్కరే ఈ మూడు పాత్రలు పోషిస్తూ నూతన భూస్వామ్య శక్తులుగా అవతరించారు) రైతాంగం జీవితాలతో ఆడుకునేవారు.

**7) వడ్డీ వ్యాపారుల దోపిడీ:** 1997 నుంచి గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాలను విస్మరించి, వ్యాపార లాభనష్టాల ప్రాతిపదికన పలు గ్రామీణ బ్యాంకులను మూసివేసారు. ఫలితంగా బ్యాంకు రుణాలు కార్పొరేట్ వ్యవసాయ రంగానికీ, భూస్వాములకు, ధనిక రైతులకు, కొద్దిగా మధ్యతరగతి రైతులకు తప్ప చిన్న, సన్నకారు, మెజారిటీ మధ్యతరగతి రైతాంగానికి లభించడం లేదు. దీంతో వ్యాపార పంటలు పండించే రైతులు ఖరీదైన ఉత్పాదకాల కోసం భూస్వాముల, మార్కెట్ వ్యాపారుల, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీకి బలవుతున్నారు. ఈ విధంగా వ్యవసాయంలో సృష్టించబడిన మిగులులో అధిక భాగం బ్యాంకుల/సహకార సంస్థల, వడ్డీ వ్యాపారుల, షావుకార్ల నిరంకుశ అదుపులో ఉంది. దీంతో ఉత్పత్తి రంగంలో పెట్టుబడి సంచయనం కాకుండా ఆటంకం ఏర్పడుతోంది. పెట్టుబడిదారీ పునరుత్పత్తి షరతు అమలు ఊసే ఉండడం లేదు.

**7) వ్యవసాయంలో పెట్టుబడి సంచయనం తక్కువగా ఉండడం:** 1980ల నుంచి వ్యవసాయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మదుపు పెట్టడం అనేది ఆర్థిక వ్యవస్థలో మొత్తం మదుపుతో పోల్చి చూస్తే గణనీయంగా తగ్గింది. ఆర్థిక వ్యవస్థలో మొత్తం పెట్టుబడి సంచయనంలో దాని వాటా 20వ శతాబ్దం చివరి నాటికి 18 శాతం నుండి 6 శాతానికి పడిపోయింది. దళారీ పాలకులు రైతు దేశానికి వెన్నుముక అని చెబుతూనే వ్యవసాయ రంగంపై మదుపు 5వ పంచవర్ష ప్రణాళికలో 16 శాతం ఖర్చు చేయగా, 11వ పంచవర్ష ప్రణాళికలో 5 శాతంతో సరిపెట్టారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలో పెట్టిన మొత్తం పెట్టుబడి 2012-13లో 16.5 శాతం నుండి 2017-18 నాటికి 15.2 శాతానికి పడిపోయింది. సామ్రాజ్యవాద నిర్దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు ద్రవ్య విధానాలు దీనికి ఒక ముఖ్య కారణం. అది ప్రైవేటు మదుపులో వృద్ధినీ మొత్తం మదుపులో వృద్ధినీ దెబ్బతీసింది.

**8) కాంట్రాక్టు-కార్పొరేట్ వ్యవసాయం:** వ్యవసాయ ప్రధాన భారతదేశంలో ఈ రంగంలో సూపర్ లాభాలు ఆర్జించే లక్ష్యంతో ఎంఎన్‌సీలు కాంట్రాక్టు-కార్పొరేట్ వ్యవసాయం, గ్రూపు వ్యవసాయం ముందుకు తెచ్చాయి. దళారీ పాలకులు సామ్రాజ్యవాద పథకాలకు అనుగుణంగా ప్రపంచీకరణ మొదట దశలో కాంట్రాక్టు వ్యవసాయం ద్వారా వ్యవసాయాన్ని వాణిజ్యీకరించడం మొదలైంది. దేశంలో పలు ప్రాంతాలలో కాంట్రాక్టు వ్యవసాయం విస్తరించింది. దీని ద్వారా కార్పొరేట్

కంపెనీలు కాంట్రాక్టు భూముల్లో వ్యవసాయంపై పూర్తి నియంత్రణ సాధించాయి. అవి రైతులతో ముందుగా ఒప్పందం కుదుర్చుకునేవి. ఇందులో భాగంగా రైతులు ఆ కంపెనీల నుంచే చాలా వరకు వ్యవసాయ సాధనాలను/ఇన్‌పుట్లను కొనుగోలు చేసేవారు. మొదట్లో వీరిని ఆకర్షించేందుకు పంటలకు ఆకర్షణీయమైన రేట్లు అవి చెల్లించినప్పటికీ క్రమంగా రేట్లు గణనీయంగా తగ్గించి రైతులను దోచుకున్నాయి. ఇందులో కూడా నూతన భూస్వామ్య శక్తులే కార్పొరేట్ కంపెనీలకూ, రైతులకు మధ్య దళారీగా వ్యవహరించేవి. అవి రైతుల భూమిని కాంట్రాక్టు తీసుకొని దానిపై అత్యాధునిక టెక్నాలజీతో పంటలు పండిస్తున్నాయి. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో బంగాళాదుంప, మధ్యప్రదేశ్‌లో సోయాచిక్కుళ్లు. వాటిని నేరుగా తమ మాల్స్‌కు పంపుతున్నాయి లేదా ఫ్యాక్టరీలలో వినియోగించి వివిధ ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసి అధిక ధరలకు మార్కెట్లో అమ్ముకుంటున్నాయి. ఈ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలను కాపాడడం కోసం వ్యవసాయ మార్కెట్‌కు అడ్డంకిగా ఉన్న చట్టాలను మార్చారు. వాటికి చౌకగా ముడి పదార్థాలు అందేలా మార్గం సుగమం చేసారు. దీంతో సామాన్య రైతులు తమ పొలాల్లోనే కూలీలుగా మారుతున్నారు. ఎంఎన్‌సీలు, దేశంలోని అంబానీ, టాటా వంటి దళారీ నిరంకుశ బూర్జువా కంపెనీలు సూపర్ లాభాలు ఆర్జిస్తున్నాయి.

ప్రపంచీకరణ విధానాల ఫలితంగా దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గత మూడు దశాబ్దాలలో ప్రపంచ ద్రవ్య పెట్టుబడి వలయంలోకి మరింత అధికంగా ఈడ్చబడింది. ప్రపంచ వ్యాపార సంస్థ (డబ్ల్యుటీఓ) ఆధ్వర్యంలో సామ్రాజ్యవాద దేశాలు ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదం వ్యవసాయం, సేవారంగం, మేధోసంపద వంటి వాటిపై నయావలస తరహా ఒప్పందాలను వెనుకబడిన దేశాలపై మరింతగా రుద్దాయి. దీంతో మన దేశ వ్యవసాయ రంగం అంతర్జాతీయ మార్కెట్లతో మరింతగా అనుసంధానమైంది. దేశ నామమాత్ర సార్వభౌమత్వం మరింత కుదించుకుపోయింది. అదుపులేని ప్రపంచ ద్రవ్య పెట్టుబడి రాకపోకలతో వ్యవసాయ రంగంపై బహుళజాతి కార్పొరేట్ కంపెనీల ఆధిపత్యం వ్యవస్థీకృతమైంది. ఈ విధానాలన్నింటి ఫలితంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభానికి గురైంది. దీనికి మూలాలు దేశంలోని కాలంచెల్లిన బ్రాహ్మణవాద హిందుత్వ భావజాలంతో కూడిన అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలో ఉన్నాయి. అందువల్లనే మన దేశం ఇప్పటికీ ప్రధానంగా అర్ధభూస్వామ్య దేశంగా కునారిల్లుతోంది. అర్ధభూస్వామ్య సంబంధాలు నూతన రూపాల్లో కొనసాగుతున్నాయి.

దేశంలో మధ్యలో నిలిచిపోయిన నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికే 4 లక్షల కోట్ల రూపాయలు అవసరముండగా వాటికి తగిన కేటాయింపులు సకాలంలో చేయకపోవడం వల్ల, కేటాయించిన బడ్జెట్లను స్వాహా చేయడం ప్రతీ ప్రభుత్వం చేస్తూ వస్తోంది.

. గ్రామీణ ప్రాంతాల్లో ఒక వైపు భూస్వాములు, ధనిక రైతుల్లో ఒక సెక్షన్ గణనీయమైన ఆదాయాన్ని పొందుతుండగా, అత్యధిక పేద, మధ్యతరగతి రైతు కుటుంబాలు పొందుతున్న సగటు నెలసరి ఆదాయం ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం కంటే చాలా తక్కువ. 70 శాతం కుటుంబాలకు అప్పు చేయకుండా బతికే పరిస్థితి లేదు. 2018 చివరి నాటికి 3 లక్షల 30 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2019లో స్వయం ఉపాధి ఉన్న 13,149 మంది, నిరుద్యోగులు 12,936 మంది, రైతులు 10,349 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విధంగా పెద్దెత్తున ఉత్పత్తి శక్తుల విధ్వంసం దేశంలో నెలకొన్న అర్ధభూస్వామ్య విధానానికి అద్దంపడుతున్నది. వలసలలో అధిక భాగం తాత్కాలిక వలసలు. ఎందుకంటే పట్టణాలలో వలస కార్మికులు శాశ్వతంగా ఉండేందుకు అనుగుణంగా వారిని ఇముడ్చుకునేలాగ భారతదేశంలో పరిశ్రమలు ఇప్పటికీ అభివృద్ధి కాలేదు.

గ్రామీణ ప్రాంతానికి ఆలంబనగా ఉన్న చేతివృత్తులు, కులవృత్తులతో సహా వ్యవసాయ అనుబంధ రంగంపై ప్రపంచీకరణ ప్రభావం తీవ్రంగా పడింది. వాటి ఉత్పత్తి, విక్రయాల్లో వృద్ధి లేదు. స్థిరమైన మార్కెట్ వ్యవస్థ లేదు. ఫలితంగా ఉపాధి కూడా పడిపోయింది. ప్రత్యామ్నాయం లేకపోవడంతో వీరిలో అధికులు వ్యవసాయ కూలీలు (లేబర్)గా, నిరుద్యోగులుగా, కొందరు పరిశ్రమలలో నైపుణ్య/నైపుణ్యేతర కార్మికులుగా, అర్ధ-కార్మికులుగా మారుతున్నారు.

ముఖ్యంగా 2009-10 చేనేత సర్వేలో దేశవ్యాప్తంగా అసోం, మధ్యప్రదేశ్, పశ్చిమ్‌బంగ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక, బిహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో మొత్తం 43.31 లక్షల మంది, ఇందులో గ్రామీణులు 36.33 లక్షల మంది ఈ వృత్తిలో ఉండగా, 2017 సర్వేలో ఈ సంఖ్య మరో 40 శాతం తగ్గింది. జీఎస్‌టీ చేనేతను మరింత దెబ్బతీసింది. అప్పుల భారం, అనారోగ్యం, అర్ధాకలికి అలమటిస్తూ చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఆదివాసీ సమస్య అర్ధభూస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన అంశంగా ఉంది. ఆదివాసీ ప్రాంతాలలో ఫారెస్టు విభాగపు దోపిడీ పీడనలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. ఫారెస్టు హక్కుల చట్టం, పెసా చట్టం అమలు ఎక్కడా కనపడదు. పోడు వ్యవసాయం, ఆహార సేకరణ ఇంకా కొన్ని చోట్ల ఉంది. భూములు నిస్సారంగా ఉండడం వల్ల, వెనుకబడిన ఉత్పత్తి విధానం వల్ల, ఉత్పాదకత తక్కువగా ఉండడం వల్ల ఆదివాసులలో పేద రైతులే అధిక సంఖ్యలో ఉన్నారు.

మహిళలు గతం కంటే అన్ని రంగాల్లోకి రావడం పెరిగినప్పటికీ వారిపై దోపిడీ, పీడన, అణచివేత, వివక్ష కూడా మరింత పెరిగాయి. గ్రామాల్లో వ్యవసాయంలో కుటుంబ శ్రమలో,

ఇటుకబట్టీల్లో, ఇతర నిర్మాణ పనుల్లో, వ్యవసాయేతర పనులలో వలస అర్ధకార్మికుల రూపంలో మహిళల ముఖ్య పాత్ర కొనసాగుతున్నది. పురుష వ్యవసాయ కూలీలు వలస పనులకు పోవడం ఎక్కువ కావడం వల్ల మహిళలు భూస్వాముల పొలాల్లో వెట్టిచాకిరి చేయవలసి వస్తున్నది. పురుషుల వేతనంలో 30 నుంచి 50 శాతం వేతనాలు మహిళలకు లభిస్తున్నాయి. బ్రాహ్మణీయ హిందుత్వ సంప్రదాయాల వల్ల మహిళల కష్టాలు మరింత పెరిగాయి. ప్రపంచీకరణ కాలంలో మహిళను సరుకుగా వివిధ రూపాల్లో వ్యాపారీకరించడం పెరగడంతో మహిళ సామాజిక స్థాయి మరింతగా దిగజారింది. సామ్రాజ్యవాద సంస్కృతి, భూస్వామ్య సంస్కృతి కలగలిసిపోవడంతో మహిళపై కొనసాగే అత్యాచారాలు మరింత వికృత రూపం తీసుకున్నాయి.

సామ్రాజ్యవాదం దిశానిర్దేశంలో దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య పాలకవర్గాల ప్రభుత్వాలు 1990ల ముందూ, ఆ తర్వాతా మన దేశంలో అమలు చేసిన విధానాల ఫలితంగా ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. పీడిత వర్గాలైన కార్మిక, కర్షక, మధ్యతరగతి, జాతీయ బూర్జువావర్గంపై, మహిళలు, దళితులు, ఆదివాసీలు, మతమైనారిటీలు వంటి పీడిత సెక్షన్లపై, కశ్మీర్, ఈశాన్య జాతులపై దోపిడీ, పీడన, అణచివేత, వివక్ష తీవ్రరూపం తీసుకున్నాయి. గత ఏడు దశాబ్దాలలో భారత ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న మార్పుల ఫలితంగా దేశంలో ఉత్పత్తి శక్తుల స్థితిలో, ఉత్పత్తి సంబంధాలలో, వివిధ వర్గాల మధ్య సంబంధాలలో, వర్గ వైరుధ్యాలలో మార్పులు చోటు చేసుకున్నాయి:

దేశంలో బ్రిటీషు కాలంతో పోల్చితే గత ఏడు దశాబ్దాలలో పెట్టుబడిదారీ సంబంధాలు మరింత వికృత రూపం తీసుకున్నాయి. అర్ధభూస్వామ్యంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వ సంస్కరణలు, వివిధ విప్లవ, ప్రజాస్వామిక పోరాటాల ఫలితంగా గ్రామాలలో భూస్వామ్య దోపిడీలో, దోపిడీ రూపాలలో, గ్రామీణ వర్గ పొందికలో మార్పు రావడంతో భూస్వామ్యశక్తులలో నూతన శక్తులు వచ్చి చేరడంతో భూస్వామ్య ఆధిపత్య రూపంలో మార్పు వచ్చింది. ప్రభుత్వ, ప్రభుత్వేతర 'పార్టీ–సహకార సంస్థ–పంచాయితీ–పోలీసు' వ్యవస్థలు కుమ్మక్కై నూతన భూస్వామ్య రూపం తీసుకుంది. నూతన దోపిడీ రూపాలు ముందుకు వచ్చాయి. అధికార మార్పిడి తర్వాత 'హరిత విప్లవానికీ' ముందు, తర్వాత దళారీ పాలకవర్గాలు అమలు చేసిన సామ్రాజ్యవాద ప్రాయోజిత ఆర్థిక విధానాల కారణంగా దేశంలో వ్యవసాయ, వ్యవసాయానుబంధ రంగాలు తీవ్ర సంక్షోభానికి గురయ్యాయి.

వ్యవసాయ రంగంలో నిరంతరం చిన్న భూకమతాల సంఖ్య, సాధారణ పంటల ఉత్పత్తి పెరుగుతూ ఉంది. పెద్ద భూకమతాలలో కూడా పెట్టుబడిదారీ దేశాలతో పోల్చితే ఉత్పాదకత చాలా తక్కువగా వుంది. ఇది అర్ధభూస్వామ్య సంబంధాలకు, వెనుకబడిన అర్ధభూస్వామ్య ఉత్పత్తి విధానానికి ఒక ముఖ్యమైన గీటురాయి. ఇది పెట్టుబడిదారీగా పరివర్తన చెందడం సాధ్యం కాదు. ఎందుకంటే లెనిన్ చెప్పినట్లుగా, పెట్టుబడిదారీ విధాన అభివృద్ధికి ఇటువంటి పెద్ద భూకమతాలను సృష్టించడానికి, వాటి ద్వారా చెల్లాచెదురుగా వున్న శ్రమను సామాజీకరించడానికి సంబంధించిన ఎటువంటి ప్రక్రియ కూడా మన దేశంలో వ్యాప్తిలో లేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉపాధిని కల్పిస్తూ ముఖ్యమైన పాత్ర పోషిస్తూ వచ్చిన చేతివృత్తులు ఈ ఏడు దశాబ్దాల కాలంలో మరణావస్థకు చేరుకున్నాయి.

బ్రాహ్మణవాద హిందుత్వ భావజాలంపై ఆధారపడిన నిచ్చెనమెట్ల కులవ్యవస్థ భారత అర్ధభూస్వామ్య సంబంధాలలో అంతర్భాగంగా ఉంది. దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య శక్తుల నాయకత్వంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పీడక కులాలు మనుధర్మాన్ని అమలు చేస్తున్నాయి. పీడిత, దళిత కులాలపై, ఆదివాసులపై అణచివేత, పీడన, వివక్ష, అంటరానితనం, సాంఘిక బహిష్కరణ రూపాలు, ప్రత్యక్ష హింస, హత్యాకాండలు, సజీవ దహనాలు, మహిళలపై లైంగిక అత్యాచారాలు, గృహ దహనాలు, ఆస్తుల విధ్వంసం, లూటీ సర్వసాధారణంగా నేటికీ కొనసాగుతున్నాయి.

దేశ సామాజిక వ్యవస్థలో సామ్రాజ్యవాద పెట్టుబడి చొరబడిన ప్రాంతాలంతటా, ప్రత్యేకించి ప్రపంచీకరణ విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత జరిగిన, జరుగుతున్న మార్పులను, వర్గ పోరాట ఫలితంగా చోటు చేసుకుంటున్న మార్పులను విడదీసి చూడలేం. పాత, కొత్త దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా ప్రస్తుతం విప్లవోద్యమ ప్రాంతాలలో నిర్దిష్టంగా మనం తగిన ఎత్తుగడలతో వర్గపోరాట కార్యక్రమాన్ని రూపొందించుకుని అమలు చేయడం తక్షణ అవసరం.

(భారత దేశం ఉత్పత్తి సంబంధాలలో మార్పులు–మన రాజకీయ కార్యక్రమం – జనవరి, 2021 కేంద్ర కమిటీ విడుదల చేసిన డాక్యుమెంట్ నుండి సంక్షిప్తం చేయబడినది.) ❍



**అసోంలోని కచార్ జిల్లాలో మార్చ్ 8 నాడు సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కంచన్‌దా (72) (అరుణ్ భట్టాచార్య) అరెస్టును ఖండిస్తున్నాం. పలు వృద్ధాప్య అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.**

# 2022 జనవరి 29, 30వ తేదీలలో జరిగిన ఐసీఎస్‌పీడబ్ల్యూఐ సమావేశం నివేదిక

భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా అంతర్జాతీయ కమిటీ సమావేశం విజయవంతంగా జరిగింది. తగిన జాగ్రత్తలతో, ఆహ్వానాలతో, పూర్తి రక్షణతో నిర్వహించిన ఈ సమావేశం తన తక్షణ లక్ష్యాలను సాధించింది – ప్రజాయుద్ధానికి మద్దతుగా చేపట్టే క్యాంపెయిన్‌లను బలోపేతం చేయడం, కొనసాగించడం, రాజకీయ ఖైదీల బేషరతు విడుదల, సాధ్యమయినన్ని దేశాలలో కమిటీలు నిర్మించేందుకు, కమ్యూనిస్టులను, విప్లవకారులను, సామ్రాజ్యవాద వ్యతిరేకులను, కార్మికవర్గాన్ని, ప్రజలనూ సమీకరించేందుకు తమ ఐక్యతా, సామర్థ్య స్థాయిని పెంపొందించుకునేందుకు భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకుంది.

అంతర్జాతీయ గీతం, భారత ప్రజలకు, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)కు చెందిన విప్లవ అమరులకు, ఫాసిస్టు, హంతక మోడీ ప్రభుత్వ జైళ్లల్లో ఉన్న రాజకీయ, యుద్ధ ఖైదీలకు అభినందనలతో సమావేశం ప్రారంభమయింది.

ఆ తరువాత ఈ సమావేశానికి భాకపా (మావోయిస్టు) పంపించిన సందేశం చదివి వినిపించారు. ఈ సందేశంలో సమావేశానికి హాజరయిన అందరికీ కృతజ్ఞతలు, అభినందనలూ తెలియజేసారు. సందేశం ఇలా పేర్కొంది – 'సమావేశం నూతన పోరాట రూపాలను, నూతన సంఘీంభావ పద్ధతులను నిర్ణయిస్తుందని, వివిధ దేశాలలో ఉన్న కమిటీలకు, మావోయిస్టుల నాయకత్వంలో నడుస్తున్న ప్రజాయుద్ధానికీ మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తుందనీ తెలుసుకుని చాలా సంతోషించాం. నవంబర్ 24వ తేదీన అంతర్జాతీయ క్యాంపెయిన్ నూతనంగా ప్రారంభమయింది. దీనిని నూతన ఎత్తులకు తీసుకువెళదాం'. అలాగే, 'మౌలిక వైరుధ్యాలు తీవ్రతరం కావడం, సోషలిజం/కమ్యూనిజం నెలకొల్పాలన్న కార్మికవర్గ, అంతర్జాతీయ విప్లవ లక్ష్యం, రకరకాల రివిజనిజాన్ని, ముఖ్యంగా అవాకియన్ న్యూ సింథసిస్‌ను, ప్రచండ/భట్టారాయ్‌ల రివిజనిజాన్ని ఎదుర్కొంటూ ఐక్యత కోసం కృషి చేయవలసిన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ కర్తవ్యాలను...' గురించి పేర్కొంది.

నూతన పద్ధతుల గురించి చర్చించేటప్పుడు భారత ప్రజలకు, ప్రజాయుద్ధానికీ కొన్ని ముఖ్యమయిన తేదీలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది.

ఐసీఎస్‌పీడబ్ల్యూఐ గెలీసియా, ఐసీఎస్‌పీడబ్ల్యూఐ ఇటలీ కలిసి సమావేశానికి అధ్యక్షత వహించాయి. ఈ సందేశం అందించిన ఉత్సాహంతో ఈ సమావేశం ఐసీఎస్‌పీడబ్ల్యూఐ ఇటలీ తొలి పలుకులతో ప్రారంభమయింది. ఇటలీ ప్రతినిధి నవంబర్ 24వ తేదీ అంతర్జాతీయ ఆక్షన్ డే (ఐడీఏ) చరిత్రను, నివేదికను, ఎజెండాను వివరించారు – సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపర పరిమితులను అధిగమించి పోరాటాన్ని పెంపొందించాలి. అన్ని రకాల శక్తులను సంఘటితం చేయడం ద్వారా ఈ క్యాంపెయిన్‌ను బలోపేతంచేయాలి. నిరంతరాయంగా కొనసాగించాలి.

గెలీసియా కామ్రేడ్స్ నూతన కర్తవ్యాలలో ఉన్న మంచి అంశాల గురించి మాట్లాడారు – సంగీతకారులకు, కళాకారులకు పిలుపునిచ్చి ప్రచార, సాంస్కృతిక యుద్ధాన్ని పెంపొందించడం, సీడీలు తయారుచేయడం, విభావరులు నిర్వహించడం మొదలయినవి చేపట్టాలన్నారు. దౌత్య కార్యాలయాల వద్ద ఎక్కువ సంఖ్యలో ప్రదర్శనలు చేయాలని, ముందుగా ఐరోపాలో చేయాలని అంటూ, ఏప్రిల్ 9వ తేదీన మాడ్రిడ్‌లో, జులై 1వ తేదీన రోమ్‌లో, నవంబర్ 24వ తేదీన బ్రసెల్స్‌లో చేయాలని ప్రతిపాదించారు.

క్యాంపెయిన్‌లో పాలు పంచుకున్న వారి ఉపన్యాసాలు, ప్రపంచవ్యాప్తంగా పాలు పంచుకోవాలనుకున్న ఇతర కమిటీలు, పార్టీలు, సంఘాల నుంచి సందేశాలూ ఒక దాని తరువాత మరొకటి సాగాయి.

టీకేపీ/ఎంఎల్ కామ్రేడ్స్ ఇలా పేర్కొన్నారు – 'మా పార్టీ తరపున మేం భారత ప్రజాయుద్ధానికి మద్దతును అందించేందుకు ఇక్కడకు వచ్చాం. అంతర్జాతీయ సంఘీభావంలో ఈ సమావేశం ఒక ముఖ్యమైన ముందడుగు కాగలదని మేం ఆశిస్తున్నాం. ప్రపంచంలో కార్మికవర్గానికి అంతర్జాతీయ రక్షణ కోసం సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రతిఘటనలో పోరాటం, తిరుగుబాటు, యుద్ధం ఆయుధాలుగా ఉన్నాయి. భారతదేశంలో సాగుతున్న ప్రజాయుద్ధం అంతర్జాతీయ కార్మికవర్గ పోరాటం. భారతదేశంలో ప్రజల గెరిల్లా యుద్ధం వర్గ యుద్ధంలో భాగం. యావత్తు ప్రజా పోరాటాలూ చట్టబద్ధమైనవి, న్యాయమైనవి, అవి గెలుస్తాయి'.

ట్యునీసియాలో ఉన్న మద్దతు కమిటీ ప్రతినిధి మాట్లాడుతూ 'తాము కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నామని, 'నవంబర్ 24వ తేదీ ఐడీఏ ఈ కార్యకలాపాన్ని తిరిగి ప్రారంభించేందుకు, మేం కార్యాచరణలో పాల్గొనేందుకు, దానిని అరబ్ ప్రపంచానికి విస్తరించేందుకూ ఒక అవకాశాన్ని అందించింద'ని చెప్పారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో పోరాటం చేస్తున్న ప్రజలకు, విద్యార్థులకు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్‌లకు మేం ప్రచారం, ప్రకటనలు పంపిస్తుంటాం. ఏడు అరబ్ దేశాల మేధావులలో, భారత విప్లవానికి మద్దతును ఇచ్చేందుకు అరబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. ఇతర విప్లవ, ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులను కలుపుకు వచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. జియోనిస్టు ప్రభుత్వానికి, మోడీకి మధ్య సైనిక సహకారం, ఇంటెలిజెన్స్

అంశాలలో ఉన్న సంబంధాలను ఖండిస్తున్నాం. జెమ్నా ఒయాసిస్‌లో రైతులతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయం ఎదుట కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు మేం మద్దతునిస్తున్నాం అని అన్నారు.

సమావేశానికి హాజరయిన వారందరికీ అభినందనలు తెలిపిన తరువాత, ఆస్ట్రియా కమిటీ భారతదేశానికి మద్దతు కేవలం భారతదేశానికే కాదని పేర్కొంది. యావత్తు దేశాలలోనూ కార్మికవర్గ, ప్రజల విస్ఫోటనం జరగడం చూస్తున్నాం. ప్రజాయుద్ధానికి మద్దతుగా క్యాంపెయిన్, చైర్మన్ గొంజాలో నిర్వచించినట్టుగా మాలెమాను పరిరక్షించేందుకు ప్రపంచ కార్మికవర్గ విప్లవానికి మార్గదర్శిగా ఉండేందుకు క్యాంపెయిన్‌గా కూడా ఉండాలి.

ఆస్ట్రియాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, మహిళలలో కార్యక్రమాలు జరిగాయి. సమావేశాలు జరిగాయి. పీఎల్‌జీఏకి ఇరవై సంవత్సరాలు నిండిన సందర్భంగా ఒక క్యాంపెయిన్ సాగుతున్నది. కమిటీల రాజకీయ వెసులుబాటును బట్టి కార్యక్రమాలు పెంపొందాలని ఆస్ట్రియా కమిటీ భావించింది. కేవలం సమన్వయం కాకుండా రాజకీయ, సైద్ధాంతిక చర్చ కూడా అవసరం అని, ఉమ్మడి అంశాలతో అంతర్జాతీయ సమన్వయం ఏర్పాటు చేసుకోవాలనీ అంటూ, రాజకీయ ఖైదీల విడుదల కోసం మార్చ్‌లో పోరాట దినం జరపాలని ఆస్ట్రియా ప్రతినిధి ప్రతిపాదించారు.

భారతదేశంలో భాకపా (మావోయిస్టు) నాయకత్వంలో జరుగుతున్న విప్లవం కుళ్లిపోయిన సామ్రాజ్యవాద వ్యవస్థకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాట పురోగామి బిందువు అని కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్ పేర్కొంది. ఈ పార్టీ తరఫున సమావేశానికి హాజరయిన కామ్రేడ్ మాట్లాడుతూ ఇలా అన్నారు – భారతదేశంలో బూర్జువా, నిరంకుశ నియంతృత్వాన్ని కూలదోసి, నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడం కోసం భారత కార్మికులు, రైతులు, ప్రజలు పోరాటం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజలు, కార్మికవర్గం, కమ్యూనిస్టులలో ఉత్సాహాన్ని, ఆశనూ రేకెత్తించిన భారత ప్రజాయుద్ధానికి వ్యతిరేకంగా, మోడీ ఫాసిజానికి, అతని యంత్రాంగానికీ ప్రతీఘాతకులు, సామ్రాజ్యవాద శక్తులూ మద్దతునిస్తాయి. భారత ప్రజాయుద్ధం ఈ యావత్తు ఆటంకాలకూ వ్యతిరేకంగా పురోగమిస్తున్నది. భారత ప్రజల న్యాయమైన యుద్ధానికి మద్దతునివ్వడం సమస్త కమ్యూనిస్టుల, కార్మికవర్గ బాధ్యత.

భారత ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు, సంఘీభావాన్ని విస్తరింపజేసేందుకు అంతర్జాతీయ కార్మికవర్గం ఆచరణయుతమైన పథకాలను నిర్వచించుకోవాలి.

'లా కాస్ దు పియుపల్'కు చెందిన ఫ్రెంచి కామ్రేడ్స్ ఇలా అన్నారు – 'భారతదేశంలో మావోయిస్టుల నాయకత్వంలో సాగుతున్న ప్రజాయుద్ధం ఐరోపాలో యావత్తు విప్లవకారులకూ అత్యంత ప్రేరణదాయకమైనది, ప్రపంచ విప్లవ మార్గాన్ని ప్రకాశవంతం చేసే ఆదర్శవంతమైన వెలుగు. అంతర్జాతీయ మద్దతు కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో ఉండాలని మేం అంగీకరిస్తున్నాం. మా పార్టీ ఈ మద్దతు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ వచ్చింది. మా కామ్రేడ్ పియర్ ఇంకా జీవించి ఉన్నప్పుడే ఇది ప్రారంభం అయింది. ఫ్రెంచి సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొని, విధ్వంసం చేయడం అత్యంత పెద్ద, అత్యంత ముఖ్యమయిన అంతర్జాతీయ కర్తవ్యం..ఈ అత్యంత ముఖ్యమైన క్యాంపెయిన్‌లో మేం మీ (ఐసీఎస్‌పీడబ్ల్యూఐ)తో మరింతగాను, మరింత సన్నిహితంగానూ పని చేయాలని కోరుకుంటున్నాం.

అఫ్ఘానిస్తాన్/పాకిస్తాన్ మద్దతు కమిటీ, యూఓసీ (ఎంఎల్ఎం), కొలంబియా, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్, ఆర్ఎఫ్‌డీపీఆర్ బ్రెజిల్‌ల నుంచి, అలాగే స్విట్జర్లాండ్, ఎంఎల్‌కేపీ టర్కీ/కుర్దిస్తాన్, నార్వే, కెనడా, ఉరుగ్వే, చైనాల నుంచి సమాచారం, మద్దతు అందాయి.

మొదటి రోజు ముగింపుగా వచ్చిన ప్రతిపాదనలన్నింటినీ చర్చించి, కలిసి చేపడదామని కమిటీ పేర్కొంది. ఇతర దేశాలలో నూతన కమిటీల ఏర్పాటు కోసం కృషి చేయాలన్న ప్రకటనను ఆహ్వానించారు. నూతన అంతర్జాతీయ సంఘీభావ క్యాంపెయిన్‌కు సంఘీభావం తెలియజేస్తున్న ప్రజలను, అందరినీ కలుపుకువచ్చే లక్ష్యం ఉన్నదని తెలిపారు. ప్రజాయుద్ధం నుంచి భాకపా (మావోయిస్టు) నుంచి వస్తున్న సూచనలను ప్రతిపాదనలు ప్రతిబింబించాలని, రాజకీయ, సైద్ధాంతిక అంశాలతో సహా జరుగుతున్న చర్చ వాటిని సాధించే లక్ష్యం కలిగి ఉండాలని పేర్కొంది.

కమిటీలను విస్తరించాలి, వాటిని భౌతిక శక్తిగా రూపొందించాలి, పదుల వేల మంది ప్రజలను వీధుల్లోకి తీసుకురావాలి. ఎందుకంటే మనం భారత ప్రజాయుద్ధానికి రెండో క్షేత్రం లాంటి వాళ్లం.

పరస్పరం సహకరించుకునేందుకు, భారత ప్రజాయుద్ధానికి, ప్రపంచ విప్లవానికి మరింతగా సేవ చేసేందుకు కమిటీల సమన్వయాన్ని పెంపొందించడం సరైనదే.

ఐసీఎస్‌పీడబ్ల్యూఐ మొదటి రోజు సమావేశం జరుగుతుండగానే, బెర్గామోలో భారత కార్మికులు, యువజనులు, విద్యార్థులూ ఒక సమావేశం నిర్వహించారు. మిలన్‌లో కాన్సొలేట్ ఎదుట బలమైన, మిలిటెంటు ప్రదర్శన చేశారు. ఫాసిస్టు హంతక మోడీ దిష్టిబొమ్మలను కాలబెట్టారు. భారతదేశంలో యావత్తు రాజకీయ ఖైదీలకు స్వేచ్ఛను ఇవ్వాలని కోరారు. ఐసీఎస్‌పీడబ్ల్యూఐ క్యాంపెయిన్‌లకు మద్దతునందించారు.

భారతదేశంలో రాజకీయ ఖైదీల పరిస్థితిని తెలియజేస్తూ, వారిని పరిరక్షించేందుకు, వారి విడుదల కోసం అన్ని రూపాలలో క్యాంపెయిన్‌ను తీవ్రతరం చేయవలసిన అవసరం ఉన్నదని చెబుతూ భాకపా (మావోయిస్టు) పంపించిన లేఖను చదివి వినిపించడంతో సమావేశం రెండవ రోజు ప్రారంభమయింది.

ఆ తరువాత అంతర్జాతీయ క్యాంపెయిన్‌ను ఎలా కొనసాగించాలన్న దాని గురించి సమిష్టిగా నిర్ణయాలు చేసేందుకు సమావేశానికి హాజరయిన ప్రతినిధులు మరోసారి ఉపన్యసించారు. చర్చ సాగింది.

ఈ చర్చల తరువాత ఇలా నిర్ణయమయింది –

**ఫిబ్రవరి 10వ తేదీన** – ప్రజాయుద్ధ పరిరక్షణ కోసం, ప్రజా రాజ్యాధికార అంగాలను, విప్లవ ప్రజా కమిటీలను విస్తరించేందుకు, బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ పోస్టర్ విడుదల చేయాలి.

**మార్చ్ 23వ తేదీన** – ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలకు మద్దతుగాను, దీర్ఘకాలిక క్యాంపెయిన్‌గా రాజకీయ ఖైదీల విడుదలకు అంతర్జాతీయ క్యాంపెయిన్ ప్రారంభించి సెప్టెంబర్ 13వ తేదీన అంతర్జాతీయ ఆక్షన్ డే వరకు కొనసాగించాలి.

– ఆ తరువాత, మాడ్రిడ్, టునిస్, వియన్నా, రోమ్, బ్రసెల్స్ మొదలయిన ప్రాంతాలలో భారత దౌత్య కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు చేయాలి.

– భాకపా (మావోయిస్టు) స్వాగతించి, మద్దతును అందించిన మార్చ్ 28/29 సాధారణ సమ్మె గురించి కమిటీలు, అంతర్జాతీయ క్యాంపెయిన్‌లు పెంపొందిన యావత్తు దేశాలలోనూ సమాచారం అందించాలి, సంఘీభావం, కార్మికుల ఉమ్మడి పోరాటం పెంపొందించాలి.

– ప్రస్తుత కమిటీలను పటిష్టం చేయాలి, ప్రకటించిన నూతన కమిటీలను పెంపొందించాలి, ఈ కమిటీల నూతన అంతర్జాతీయ సమావేశం కోసం కృషి చేయాలి. ఈ సమావేశంలో కమిటీల దీర్ఘకాలిక దృష్టిని, కార్యాచరణ నిబంధనలనూ నిర్వచించుకునేందుకు రాజకీయ, సైద్ధాంతిక చర్చ, డాక్యుమెంట్‌లు తయారు చేయాలి. కమిటీల మధ్య మరింత సులువుగా కమ్యూనికేషన్ ఉండాలి. రక్షణ ప్రమాణాలను మెరుగుపరచుకోవాలి.

తమ పార్టీ 50వ వార్షికోత్సవం సందర్భంగా అభినందనలు అందించాలని, భారతదేశంలోనే కాకుండా టర్కీలోను, ప్రపంచవ్యాప్తంగానూ రాజకీయ ఖైదీలకు మద్దతుగా సందేశం అందించాలని టీకేపీ/ఎంఎల్ ప్రతిపాదించింది. ఇందుకోసం మార్చ్ 18వ తేదీన 'యావత్తు విప్లవకారులకు, కమ్యూనిస్టు ఖైదీలకు స్వేచ్ఛ' పేరుతో అంతర్జాతీయ దినం పాటించాలి. వియన్నా, జ్యూరిచ్, ఫ్రాంక్‌ఫర్ట్, స్ట్రాస్‌బర్గ్, బ్రసెల్స్‌లలో ప్రదర్శనలు నిర్వహించాలి. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందాయి.

ఐసీఎస్‌పీడబ్ల్యూఐ ఇటలీలో అంతర్భాగమయిన ఎంఎఫ్‌పీఆర్ (రివల్యూషనరీ ప్రొలిటేరియన్ ఫెమినిస్ట్ మూవ్మెంట్–విప్లవ కార్మికవర్గ స్త్రీవాద ఉద్యమం) ఇటలీ కామ్రేడ్స్ తమ మద్దతును, ప్రతిపాదనలను అందించారు. పోరాటం చేస్తున్న, ఆయుధాలు చేపట్టిన భారతీయ మహిళలకు మద్దతుగా తాము చేస్తున్న తీవ్ర కృషిని గురించి, నవంబర్ 24వ తేదీన నిర్వహించిన కార్యక్రమాలను గురించి, నవంబర్ 27వ తేదీన రోమ్‌లో లక్ష మంది మహిళల ర్యాలీని గురించి, మార్చ్ 8వ తేదీ సన్నాహాల గురించి తెలియజేసారు. మార్చ్ 8 సందర్భంగా 'ఖైదులో మహిళలు' కరపత్రాన్ని ఇటలీ భాషలోకి అనువాదం చేసి దేశవ్యాప్తంగా ప్రచారం చేయనున్నట్టు తెలియజేసారు.

ఈ రకంగా ఐక్యతా, మద్దతును పెంపొందించే అంకితభావాలతో సమావేశం ముగిసింది.

లాల్ సలాం! **ఐసీఎస్‌పీడబ్ల్యూఐ 2022 జనవరి 30**



# బస్తర్ భూమి పుత్రుడు, ప్రజల ప్రియతమ నేత
# కామ్రేడ్ హేమ్లా ఉంగా (వినోద్)కి లాల్ సలామ్

దర్భ డివిజనల్ కమిటీ సభ్యుడు కా॥హేమ్లా ఉంగా (వినోద్) 2021 జూలై 10న తీవ్రమైన అనారోగ్యంతో అమరుడయ్యాడు.

కా॥ హేమ్లా ఉంగా దంతెవాడ జిల్లా జేగురుగొండ ఏరియాలోని దురమా గ్రామంలో పెరిగాడు. అక్కడ భూమి సరిపోను లేకపోవటంతో కా॥ఉంగా పెద్దవాడయ్యాక పువ్వార్ (పువ్వర్తి) గ్రామంలో స్థిరపడ్డాడు. తన పరిస్థితి గురించే కాక చుట్టు పట్ల వున్న గ్రామాల్లో కూడా ఫారెస్టు విభాగం వాళ్లు, ముఖియాలు (గ్రామ పెద్దలు), పట్వారీలు, షావుకార్లు చేసే దోపిడీ గురించి అర్థం చేసుకున్నాడు. దోపిడీ, అణచివేతలకి గురైన ప్రజల వెతలని చూశాడు.

ఆ సమయంలోనే దోపిడీ, అణచివేతలకి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవోద్యమం 1984-85లలో ఆ ప్రాంతానికి విస్తరించింది. కా॥ఉంగా వెంటనే విప్లవోద్యమంతో తన బంధాన్ని పెనవేసుకున్నాడు. విప్లవోద్యమంలో భాగమై, క్రియాశీలంగా పనిచేయసాగాడు. అతని పనివిధానాన్ని చూసిన పార్టీ అతనికి రేంజి కమిటీ బాధ్యతలు అప్పగించింది. రేంజి కమిటీ బాధ్యతలు స్వీకరించి గ్రామ-గ్రామాన తిరుగుతూ అక్కడి ప్రజావ్యతిరేకులకి వ్యతిరేకంగా ప్రజల్ని వర్గ పోరాటంలో సంఘటిత పరిచాడు. అతని నాయకత్వంలో క్రూరులైన గ్రామపెద్దల్ని, పట్వారీలని శిక్షించి, వారి దోపిడీ, అణచివేతలకి ప్రజలు అడ్డుకట్ట వేశారు. ఫారెస్టు విభాగం వారిని, పట్వారీలని తరిమివేశారు.



కా॥ ఉంగా గ్రామ-గ్రామాన విప్లవకర రాజకీయాలని ప్రచారం చేసి, ప్రజల్ని ఆ వైపుగా ఆకర్షించాడు. అలా పెద్ద సంఖ్యలో ప్రజల్ని ప్రజాయుద్ధంలో, ప్రజాపోరాటాల్లో సంఘటితం చేస్తూ ప్రజాసంఘాలనూ, మిలీషియాని నిర్మించాడు. దోపిడీ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆకలి, దప్పులకి గురైన ప్రజల దుస్థితిని చూసి ప్రజాసంఘాల నాయకత్వంలో గ్రామ-గ్రామాన చెరువులు, బావులు తవ్వించాడు. భూస్వాముల, షావుకార్ల, ఫారెస్టు విభాగానికి చెందిన భూములను జప్తు చేసి, భూమిలేని పేదలకి పంచాడు. ఈ అన్ని పోరాటాల్లో కా॥ఉంగా క్రియాశీలంగా నేతృత్వం వహించాడు.

భూమి సమస్యని అర్థం చేసుకున్న కా॥ఉంగా భూమి పై ప్రజల అధికారాన్ని నిలపడం కోసం దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గంలో పోరాడి, దోపిడీ ప్రభుత్వాన్ని కూల్చి, ప్రజల రాజ్యాధికారాన్ని నెలకొల్పాలని ప్రజలకి అర్థంచేయించి, ఉత్సాహపరిచాడు. పోలీసులు 1992లో అరెస్టు చేసి జైలులో బంధించారు. జైలు నుండి బయటికి వచ్చాక మరింత పట్టుదలగా తన బాధ్యతలు నెరవేర్చాడు. 1998లో పూర్తికాలం కార్యకర్తగా చేరి వుద్యమంలో మరింత క్రియాశీలంగా పని చేశాడు. అప్పటికే కా॥ఉంగాకి పెళ్లి అయ్యి నలుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి. పీడిత ప్రజల విముక్తి కోసం తన కుటుంబాన్ని వదులుకుని విప్లవోద్యంలో భాగమయ్యాడు.

అప్పుడు దక్షిణబస్తర్‌లో ఒకటే దళం వున్నందున విస్తారమైన ప్రాంతంలో తిరిగేది. ఆ దళంలో వుంటూ విస్తారమైన ప్రాంతంలో తిరిగి ఉద్యమానికి విత్తనాలు జల్లిన వారిలో కా॥వినోద్ కూడా భాగమయ్యాడు. 2004 డిసెంబర్‌లో విప్లవోద్యమం దర్భ ప్రాంతానికి విస్తరించింది. ఆ ప్రాంతంలో పని చేయడానికి వెళ్లిన వారిలో వినోద్ కూడా వున్నాడు. ఏరియా కమిటీ సభ్యుడిగా ఆ ప్రాంతంలో తన బాధ్యతలు నిర్వహిస్తూ, 2006లో ఏర్పడిన డివిజనల్ కమిటీలో సభ్యుడిగా భాగమయ్యాడు. స్థానిక నిర్మాణాలలో నుండి పని చేస్తూ ఎదిగిన అతని అనుభవం ఈ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడానికి వుపయోగపడింది. గ్రామాల్లోని పెత్తందార్ల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక దోపిడీ, అణచివేతలకి వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటితం చేశాడు. ప్రజా ఉద్యమాల ద్వారా పెత్తందార్లను శిక్షించాడు. ప్రజా సంఘాలను నిర్మించటంలో జి.పి.సి.లను నిర్మించి జనతన సర్కార్‌లను నిర్మించటంలో కా॥వినోద్ చేసిన కృషి మహత్తరమైనది. విద్యార్థినీ-విద్యార్థులను, ఉపాధ్యాయులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు.

### సైనికరంగంలో అతని పాత్ర

1998లో 14 మంది జవాన్లను ఖతం చేసిన తర్రెం ఆంబుష్‌లో పాల్గొన్నాడు. 2006లో ఎన్ఎమ్‌డిసి గోదామ్ పై దాడి చేసి ప్రేలుడు పదార్థాలు జప్తు చేసి పిఎల్‌జిఎని సాయుధం చేసిన దాడిలో భాగం అయ్యాడు. టాహ్కవాడ ఆంబుష్‌లో పిఎల్‌జిఎ బలగాలను సమన్వయిస్తూ, ఎడ్వాన్స్ అయ్యి శత్రువుని చంపి ఆయుధాలను తెచ్చిన ఘటనలో ముఖ్యమైన భూమికని నిర్వహించాడు. 2013లో జరిగిన చారిత్రాత్మకమైన జీరంఘాటీ దాడిలో కా॥వినోద్ ముఖ్య

(తరువాయి 20వ పేజీలో.....)

# వీరమాత కామ్రేడ్ అనసూయమ్మకు నివాళి!

అనసూయమ్మ 2022, జనవరి 30న తన 97వ యేట హైదరాబాద్‌లో మృతిచెందారు. ఆమె భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, కేంద్రకమిటీ సభ్యుడు, అమరుడు కామ్రేడ్ సంతోష్ (మహేష్)కు కన్నతల్లి. 'క్రాంతి' ఆమెకు తలవంచి వినమ్ర శ్రద్ధాంజలి అర్పిస్తున్నది. ఆమె బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

అనసూయమ్మ దాదాపు 80 యేళ్ల క్రితం ఎర్రంరెడ్డి లక్ష్మారెడ్డి అర్ధాంగిగా వర్తమాన జనగామ జిల్లా కడవెండిలో అడుగుపెట్టింది. విసునూరు దొరలతో వీరంగవాడి, కరడుగట్టిన భూస్వామ్యానికి బీటలుబార్చిన తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య అమరత్వం రూపంలో తొలిత్యాగాన్ని అందించిన గ్రామంగా కడవెండి తెలంగాణ చరిత్రలో చెరిగిపోని ముద్రవేసుకుంది. పుట్టిన వర్గం, ముఖ్యంగా కులం రీత్యా ఆమె తొలియవ్వనం ఇంటి గడప లోపలే గడిచిపోయింది. ఇద్దరు బిడ్డలూ, ముగ్గురు కొడుకులకు తల్లి అయింది. అయితే ఆమె వ్యక్తిత్వం ఆమెను భర్త చాటు భార్యగా వుండనివ్వలేదు. పిల్లల పెంపకంలో, వాళ్లకు విద్యాబుద్ధులు చెప్పించడంలో, కుటుంబానికి చెందిన ఇతర వ్యవహారాల్లో ఆమెదే నిర్ణయాత్మక పాత్ర.



తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత తిరిగి జగిత్యాల జైత్రయాత్ర పల్లెలనూ, పట్టణాలనూ చుట్టుముట్టినప్పుడు కడవెండి వెంటనే స్పందించింది. సీపీఐ (ఎం-ఎల్) రాజకీయాలకు ప్రభావితం అయింది. 1980ల ప్రారంభంలో ఆ వూళ్లోకి రాడికల్ రాజకీయాలు ప్రవేశించాయి. ఆమె ముగ్గురు కొడుకులూ ఎం-ఎల్ రాజకీయాలతో మమేకం అయ్యారు. ఒకరు చంద్ర పుల్లారెడ్డి పక్షం తీసుకుంటే, ఇద్దరు రాడికల్స్‌గా మారారు. ఆమె రాడికల్ రాజకీయాలను అభిమానించింది, ప్రేమించింది, సొంతం చేసుకుంది. చంద్ర పుల్లారెడ్డి అనుయాయులను తీవ్రంగా విమర్శించింది. ఆ ఇల్లు ఒక విప్లవ కేంద్రంగా మారింది. ఆనాడు విరసం, జననాట్య మండలి నేతృత్వంలో ఆ వూళ్లో జరిగిన ప్రతి కార్యక్రమానికీ ఆమె చేయూతనిచ్చింది. ఆ కార్యకర్తలకు తన ఇంట్లో ఆశ్రయాన్ని ఇచ్చింది. 'గ్రామాలకు తరలండి'లో భాగంగా ఆ వూరికి వచ్చిన రాడికల్ పిల్లలకు అన్నం పెట్టింది. అలా ఆనాటి రాడికల్ పిల్లలు ఆమెలో గోర్కీ 'అమ్మ'ను చూసుకున్నారు. ఆ తర్వాత పెరిగిన నిర్బంధంలో తరచూ ఇంటి మీద జరిగే పోలీసు దాడులను ఆమె ధైర్యంగా ఎదుర్కొంది. పోలీసు అధికారులతో ధిక్కార స్వరంతో మాట్లాడే ఆమెను చూస్తే ఊరంతా అబ్బురపడేది. 1984లో ఒకేరోజు తేడాతో ఆమె ఇద్దరు కొడుకులూ అరెస్టయ్యారు. ఆ దుఃఖాన్ని ఆమె ధైర్యంగా అధిగమించింది. ఆ తర్వాత జైల్లో వున్న కొడుకులను తరచుగా కలుస్తూ, వాళ్లకు నైతికంగా మద్దతునిస్తూ, వాళ్ల నుండి ప్రేరణను పొందుతూ, ఆ ప్రేరణను వూళ్లో వ్యాపింపజేసింది. కొడుకులు జైల్లో వున్నా ఆమె ఇల్లు 'అక్కలకూ, అన్నలకూ' ఆశ్రయంమిస్తూనే వుండింది. ఆ వూరికొచ్చే దళానికి ఆమె పెద్ద దిక్కుగా మారింది. ఎంతో మద్దతునిచ్చింది. జబ్బుచేసిన దళసభ్యులను తన ఇంట్లో పెట్టుకొని విప్లవానికి సేవ చేసింది. నిత్య నిర్బంధం, పోలీసు దాడుల మధ్య కూడా తన ఇల్లును విప్లవకారులకు ఉక్కుకోటగా మలిచింది. ఆ ప్రాంతంలో పని చేసిన కామ్రేడ్స్ మాటల్లో చెప్పాలంటే ఆమె ఒక సెల్ సభ్యురాలి వలె పార్టీకి ఎన్నో రకాలుగా సేవలందించింది.

కొన్నాళ్ల తర్వాత పీపుల్స్‌వార్ రాజకీయాల్లో కొనసాగుతున్న ఒక కొడుకు పోలీసుల ముందు లొంగిపోయాడు. ఆ తర్వాత కూడా విప్లవం పట్ల ఆమె విశ్వాసం చెక్కుచెదరలేదు. ఆ విప్లవ రాజకీయాలతోనే కొనసాగింది.

1999, డిసెంబర్ 2న ఆమె జీవితంలో శోక సముద్రం ఉప్పొంగింది. నాటి కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్యాం, మురళిలతో పాటు ఆమె చిన్న కొడుకు కామ్రేడ్ మహేష్ అమరత్వం చెందిన రోజది. ఆ కడుపుకోతను ఆమె నిబ్బరంగా ఎదుర్కొంది. తన కొడుకు ఎన్‌కౌంటర్‌లో చనిపోలేదనీ, అది ప్రభుత్వం చేసిన క్రూర హత్యనీ, న్యాయవిచారణను డిమాండ్ చేస్తూ హైకోర్టులో న్యాయ పోరాటం చేసింది. రీపోస్ట్‌మార్టం జరిపే దాకా కొడుకు మృతదేహాన్ని తీసుకుపోనని ఖరాఖండిగా చెప్పింది. ఆమె పట్టుదల

# తెలంగాణలోని మూలవాసీ ప్రజల విస్థాపనకు వ్యతిరేకంగా పోరాడుదాం

తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో గల వేలాది మూలవాసీ బ్రతుకులపై ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ అటవీ శాఖలు గత రెండేళ్లుగా వరుసగా దాడులు జరుపుతున్నవి. ఆ ప్రజలు గత 15 యేళ్లకు పైగా సాగు చేసుకుంటున్న అటవీ భూములను కైవశం చేసుకోవడానికి వారి పంట పొలాలపై దాడులు చేస్తూ వాటిని నాశనం చేస్తున్నారు. అక్కడ అడవుల పెంపకాన్ని చేపడుతున్నారు. ఆ ప్రజల ఇండ్లపై దాడులు చేస్తున్నారు. వారిని అరెస్టులు చేస్తున్నారు. వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు.

దండకారణ్యంలోని బస్తర్ ప్రాంతంలో 2005 మధ్యలో ఛత్తీసగఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా స్థానిక ఆదివాసీ ప్రజా వ్యతిరేక శక్తులను చేరదీసి మహేంద్ర కర్మ నాయకత్వాన శ్వేత బీభత్సాన్ని సృష్టించారు. ఆ బీభత్సం దాదాపు నాలుగేళ్లు సాగింది. అది కొనసాగించిన ఉగ్ర చర్యల కాలంలో వాటికి తట్టుకోలేక పోయిన వేలాది మంది ప్రజలు తమ గ్రామాలను వదిలి పొరుగు రాష్ట్రాలకు పోక తప్పలేదు.

బస్తర్‌లోని ముఖ్యంగా సుక్మా, బీజాపుర్, దంతెవాడ జిల్లాల ప్రజలు ఆ దాడుల సమయంలో ప్రధానంగా మూడు రకాలుగా చీలిపోయారు. ఒక సెక్షన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సల్వాజుడుం 'సహాయ' (చిత్రహింసల) శిబిరాలలోకి వెళ్లారు. ఒక సెక్షన్ సల్వాజుడుం దాడులకు వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమంలో దృఢంగా, అత్యంత అంకితభావంతో నిలిచారు. మరో సెక్షన్ పొరుగు రాష్ట్రాలలోకి వెళ్లారు. అలా వెళ్లిన వారిలో అత్యధికులు ఆనాటి ఆంధ్రప్రదేశ్‌కు (వర్తమాన ఉభయ తెలుగు రాష్ట్రాలు) వెళ్లారు. అక్కడికి వెళ్లడంలో ముఖ్యంగా వారికి అక్కడ అంతకు ముందు నుండే ఉంటూ స్థిర నివాసాలు ఏర్పర్చుకున్న తమ చుట్టపక్కాలు ఆ ఆపత్కాలంలో వారికి ఆశ్రమం కల్పించడం చాలా తోడ్పడింది. అక్కడికి చేరిన పిదప యేళ్ల తరబడి వారిపై ఆధారపడి ఉండలేక, ప్రభుత్వం నిర్వహిస్తున్న చిత్రహింసల శిబిరాలలోకి చేరడానికి ఇష్ట పడక వారు తమ జీవిక కోసం అక్కడే అటవీ భూములను సాగులోకి తెచ్చుకొని సేద్యం చేయసాగారు.

ఆర్థిక సంక్షోభ పరిస్థితులు రోజు రోజుకు విషమంగా మారుతుండడంతో వారు కాస్తో కూస్తో సంపాదించుకొని సాగు చేసుకుంటున్న భూములను వదిలి తిరిగి తమ పాత గ్రామాలకు వెళ్లడానికి సుముఖంగా లేరు.

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ నుండి దశాబ్దంన్నర క్రితం వెళ్లిన మూలవాసులను ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆదివాసులుగా గుర్తించడం లేదు. వాస్తవంగా వారంతా నిస్సందేహంగా నూరు శాతం మూలవాసులే. అయినప్పటికీ వారిని ఆ ప్రభుత్వ రికార్డులలో అలా గుర్తించడమే లేదు. వ్యవహారికంలో బస్తర్ ఆదివాసులను తెలుగు ప్రజలు చారిత్రికంగా గుత్తికోయలుగా పిలుస్తుంటారు. కానీ, ఉభయ తెలుగు రాష్ట్రాలలో దురుద్దేశపూర్వకంగానే గుత్తి కోయలను రికార్డులలో 'గుత్త' కోయలుగా నమోదు చేశారు. దానితో ఇక వారిని అక్కడ ఆదివాసులుగా గుర్తించడం లేదు. ఆదివాసీలకు వర్తించే చట్టాలేవి వారికి వర్తించవంటున్నారు. వారిని పెసా నుండి, అలాగే అటవీ హక్కులపై యాజమాన్య హక్కులు లభించే నూతన అటవీ చట్టం- 2005 నుండి వారిని వంచిస్తున్నారు. వారిపై కొరోనా ప్రారంభ కాలం నుండి దాడులు మొదలయ్యాయి. ఏనాటికానాడు అవి తీవ్రతరమవుతున్నాయి. ఒకవైపు కొరోనా,

(తరువాయి 48వ పేజీలో.....)

ముందు తలవంచిన ప్రభుత్వానికి రీపోస్ట్‌మార్టం చెయ్యక తప్పలేదు. ఆ తర్వాత కొడుకు మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లి విప్లవ సాంప్రదాయాలతో అంత్యక్రియలు జరిపించింది. పితృస్వామ్యాన్ని ధిక్కరిస్తూ కాళోజీతో కల్సి కొడుకు చితికి నిప్పు పెట్టింది. ఆ రోజు జరిగిన సంస్మరణ సభలో ఆమె చేసిన ప్రసంగం అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిలో ఉత్తేజం నింపింది. ఆ తర్వాత కొడుకు స్థూపం కట్టుకోవడానికి పోలీసు రాజ్యంతో తీవ్రంగా పోరాడింది. స్థూప నిర్మాణాన్ని అడ్డుకోవడానికి గాను బహిరంగ స్థలంలో ఎక్కడా అనుమతినివ్వని పోలీసుల దుర్మార్గానికి ఆమె తలవంచలేదు. తన ఇంటి ప్రాంగణంలోనే స్థూపాన్ని కట్టించింది. ఏటా డిసెంబర్ 2న స్మారక సభ జరిపించింది.ప

ఒకనాడు ఇంటి నాలుగు గోడలకే పరిమితమైన ఆమె, ఆ తర్వాత విప్లవకారులకు అండగా నిలవడమే కాదు, ఆ వూరికి సంబంధించిన అన్ని సామాజిక కార్యకలాపాల్లో జోక్యం చేసుకొనేది. ప్రజా పంచాయితీల్లో పాల్గొని న్యాయం పక్షాన నిలబడి నిర్భీతిగా మాట్లాడేది. ఆమె మాట క్లుప్తంగా, సూటిగా, నిక్కచ్చిగా, కుండబద్ధలు కొట్టినట్టుగా వుండేది. అందుకే ఆమెంటే ఇరువర్గాల నుండి డబ్బులు మింగి పంచాయితీలు చేసే మధ్యవర్తులకు భయం. పీడిత ప్రజలకు అపారమైన గౌరవం. పెద్దలంతా ఆమెను 'సూర్యమ్మ గారూ' అని పిలిస్తే, చిన్న వాళ్లంతా 'అమ్మా' అని పిలిచేవాళ్లు. 'అమ్మ' ఆమె సర్వనామంగా మారింది.

ఆమెతోటి సాటి కులం మహిళలు కేవలం ఇంటి పనికే పరిమితమయ్యేవారు. ఆమె మాత్రం ఆ కట్టుబాట్లను తెంచుకుని పొలానికి వెళ్లి దగ్గరుండి వ్యవసాయం చేయించేది.

ఈ విధంగా విశిష్టమైన వ్యక్తిత్వంతో ఆమె ఒక ప్రత్యేకమైన మహిళగా ఆ వూరి ప్రజలపై, ఆ వూరితో సంబంధాలున్న విప్లవకారులపై తనదైన ముద్ర వేసుకుంది. అణగారిన వర్గాల పక్షాన నిలబడి తన జీవితాన్ని సార్థకం చేసుకుంది.

కామ్రేడ్ అనసూయమ్మకు జోహార్లు! ❍

# సమాధాన్ దాడుల్లో భాగంగా జరిగిన ఘటనలు మావోయిస్టుల అమరత్వాలు

డిసెంబర్ 28 నాడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెసర్లపాడులో డీఆర్‌జీ బలగాలతో కలసి తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు చేసిన దాడిలో ఆరుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. కామ్రేడ్స్ రజిత, రాజేశ్ సహా గ్రామస్థులను (నలుగురు మహిళలను, ఇద్దరు పురుషులను) కాల్చి చంపారు. జనవరి 18 నాడు తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులలోని ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలెం వాగు ప్రాజెక్ట్ సమీపంలో కర్రి గుట్టల వద్ద జరిగిన ఎదురు కాల్పులలో ముగ్గురు కామ్రేడ్స్ అమరులయ్యారు. వారిలో గడచిన రెండు దశాబ్దాలుగా విప్లవోద్యమంలో అత్యంత అంకితభావంతో పనిచేస్తున్న వాజేడు-వెంకటాపురం ఏసీ కార్యదర్శి కామ్రేడ్ శాంతక్క (మడకం సింగి), ఇల్లందు-నర్సంపేట కమాండర్ కామ్రేడ్ బుచ్చన్న (భూపాల్‌పల్లి జిల్లా రేగొండ మండలం జగ్గయ్యపేటలో పేద శ్రమ జీవుల కుటుంబంలో జన్మించిన కొమ్ముల నరేశ్), కామ్రేడ్ కైలాస్ (మూయాల్, దంతెవాడ జిల్లా బీకుపాల్ గ్రామ ఆదివాసీ యువకుడు) అమరులయ్యారు. పీఎల్‌జీఏ గెరిల్లాల వీరోచిత ప్రతిఘటనలో ఒక గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ గాయపడ్డాడు. పోలీసులతో జరిగిన కాల్పులలో అసువులు బాసిన విప్లవ గెరిల్లాల స్మృతిలో 22 జనవరి నాడు ములుగు జిల్లా బందుకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

డిసెంబర్ 18 నాడు దర్భ డివిజన్‌కు చెందిన ఇద్దరు మహిళా కామ్రేడ్స్‌ను కామ్రేడ్ ఇడిమే కామ్రేడ్ పొజ్జేను అరన్‌పుర్ సమీపంలోని గొండెరస్ వద్ద డీఆర్‌జీ గూండా పోలీసులు హత్య చేశారు. జనవరి 18 నాడు దంతెవాడ-సుక్మా సరిహద్దులో కట్టెకళ్యాణ్ సభ్యురాలు కామ్రేడ్ మున్నీ అమరులయ్యారు.

బిహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో మదన్‌పుర్ ప్రాంతంలో కల పచ్‌రుఖియా కొండలలో కోబ్రా బలగాలతో 5 జనవరి నాడు జరిగిన ఎదురుకాల్పులలో ఒక గెరిల్లా కామ్రేడ్ అమరుడయ్యాడు. దీనికి వ్యతిరేకంగా ఝార్ఖండ్‌లోని గుమ్లా జిల్లాలో గెరిల్లాలు 27 వాహనాలను దగ్ధం చేశారు.

సుక్మా జిల్లా తింపురంలో చింతల్‌నార్ పోలీసులు జనవరి 30నాడు దాడి చేసి గ్రామ యువకుడు మడ్కాం జోగాను బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారు. చింతల్‌నార్ పోలీసులు నక్సల్ నిర్మూలనా గాలింపు చర్యల పేరుతో తింపురం, మోర్‌పల్లి, తాడ్‌మెట్ల, ఫులన్‌పల్లి గ్రామలపై వరుసగా దాడులు చేస్తూ తింపురంలో పొలం పనులు చేసుకుంటున్న ఆదివాసీ రైతాంగంపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఆ కాల్పుల మధ్య తమకు దొరికిన వారిలో మడ్కాం జోగాల్‌ను హత్య చేసి మరో 12 మందిని తమ వెంట తీసుకెళ్లి పోలీస్ స్టేషన్‌లో తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. పోలీసులు తమ గ్రామ యువకుడిని హత్య చేయడాన్ని అక్కడి ప్రజలంతా ఖండించి దానిపై న్యాయవిచారణ జరిపించాలనీ దోషులైన హంతక పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

2021 నవంబర్ 7నాడు కలహండి జిల్లా సగదా రిజర్వు అడవిలో పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులలో ఒక గెరిల్లా కామ్రేడ్ అమరుడయ్యాడు. సోనబెడా అడవులలో పోలీసులు ముమ్మర గాలింపులను చేపట్టగా జనవరి 9 నాడు గెరిల్లాలకు పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఆ మరుసటి రోజు జనవరి 10 నాడు స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్‌ఓజీ), డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డీవీఎఫ్)లు కలసి మళ్లీ సంయుక్తంగా నువపాడ జిల్లా ఛత్తీస్‌గఢ్ సరిహద్దులలోని కొమ్మ పోలీసు స్టేషన్ పరిధిలో చేపట్టిన గాలింపు చర్యలలో భాగంగా జరిగిన దాడిలో నలుగురు గెరిల్లాలు అమరులయ్యారు.

27 ఫిబ్రవరి నాడు ప్రజామిలీషియా కార్యకర్తల ఆనుపానుల గురించి ఉప్పందిన వెంటనే అనేక పోలీసు స్టేషన్‌లకు చెందిన బలగాలతో పాటు జిల్లా ముఖ్యాలయం నుండి తరలివచ్చిన డీఆర్‌జీ గూండా వాహిని, సీఆర్పీఎఫ్ జవాన్‌లు బీజాపుర్ జిల్లా దుర్గ అడవులలో (గంగాలూర్ ఏరియా) నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు మహిళలను హత్యచేశారు.

1 మార్చ్ నాడు దంతెవాడ జిల్లా కట్టెకళ్యాణ్ ఏరియాలో తుమ్కపాల్ వద్ద పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులలో 31వ ప్లాటూన్‌కు చెందిన గెరిల్లా సభ్యుడు కామ్రేడ్ లక్మా కోవాసీ అమరుడయ్యాడు. కామ్రేడ్ లక్మా కట్టెకళ్యాణ్ ఏరియాలోని కొదోపాల్ గ్రామానికి చెందినవాడు.

15 మార్చ్ నాడు కట్టెకళ్యాణ్ ఏరియాలో గెరిల్లాల కదలికలపై సమాచారం అందుకున్న దంతెవాడ, సుక్మా జిల్లాల పోలీసులు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా గెరిల్లాలు కామ్రేడ్స్ మంజుల, పూనెం గంగీ లు అమరులైనారు. ❍

**దోపిడీ పాలక వర్గాలు ప్రజలపై తలపెట్టిన యుద్ధాన్ని ప్రజా సాయుధ ప్రతిఘటనతో యుద్ధంతో ఓడిద్దాం**

# మధ్య రీజియన్‌లో రాజ్య బీభత్సం- ప్రజల పోరాటాలు

## ఒడిశా రాష్ట్రం

మాలీ కొండలలో కువీ ప్రజల పోరాటం-

హిండాల్కోకు వ్యతిరేకంగా కువీ ప్రజలు జీవన్మరణ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కానీ కార్పొరేట్ శక్తులు తమ కుట్రలు కూహకాలతో గూండాలను, దళారీలను పెంచి పోషిస్తూ పీడిత ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. మాలీ పర్వత సమితిని ఏర్పర్చుకొని వారు కొనసాగిస్తున్న పోరాటానికి రాష్ట్ర వ్యాపిత ప్రజాహిత శక్తులు, ఆదివాసీ శ్రేయోభిలాషులు అండగా నిలిచారు. పోలీసులు 22 మంది ఆదివాసులను, వారికి అండగా నిలిచినవారిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మైనర్ పిల్లలు కూడ వున్నారు.

మల్కన్‌గిరి జిల్లాలోని 5 గ్రామపంచాయతీలకు (మారుపాక, నీలిగుడా, గోరకుంటా, మాటేరు, తాండపల్లి) చెందిన 2 వేలకు పైగా ప్రజలు ఒడిశా మైనింగ్ కార్పొరేషన్ వారు మారుపాక, నీలిగుడాలలోని 200 ఎకరాలలో సున్నపు రాయి తవ్వకాలను వ్యతిరేకిస్తూ ధర్నా జరిపారు. తమ పంచాయతీల ప్రజలకు తెలియకుండానే 2015-16 లలో ప్రభుత్వం ఆ భూమిని వేలం వేసిందనీ అది చెల్లదనీ వారు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, ఎంతటి నిర్బంధ దాడులకు పూనుకున్నా తమ అడవులను సున్నపురాయి తవ్వకాలకు ఇచ్చేది లేదని నినదించారు. ఇప్పటికే ఆ ప్రాంతంలోని 9 పంచాయతీల ప్రజలు చిత్రకొండ రిజర్వాయర్ మూలంగా నిర్వాసితులయ్యారనీ వారికి ఎలాంటి పునరావాసం కల్పించలేదనీ ప్రజలు పేర్కొన్నారు.

**ఒడిశాలో గ్రామ పంచాయతీ ఎన్నికల బహిష్కరణకు పిలుపు:**

2022 ఫిబ్రవరిలో ఒడిశాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. కానీ, ఈ ఎన్నికలను బహిష్కరించాల్సిందిగా ఎక్కడికక్కడే సీపీఐ (మావోయిస్టు) డివిజన్ కమిటీలు పిలుపునిచ్చాయి. కేకేబీఎన్ నుండి ఎంకేబీ డివిజన్‌ల వరకు అన్ని కమిటీలు ఎన్నికల బహిష్కరణపై విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టాయి. ప్రజలు స్వచ్ఛందంగా పంచాయతీ ఎన్నికలలో పాల్గొనలేదు. కాకపోతే వివిధ రకాల వత్తిళ్ళు, ప్రలోభాలతోనే వారు ఓటు వేయక తప్పలేదనీ, చాలా చోట్ల విప్లవ ప్రజా సంఘాల కార్యకలాపాలు బలహీనంగా వుండడం కూడ అందుకు దోహదం చేసిందనీ ఎన్నికల సరళిపై తమ అవగాహనను తెలిపాయి.

ఎన్నికల సందర్భంగా అత్యంత దౌర్జన్యంగా ప్రజలతో ఓట్లు వేయించుకోవడానికి వచ్చే పోలీసుల నుండి రక్షణకు అక్కడక్కడ పీఎల్‌జీఏ గెరిల్లాలు అమర్చిన మందుపాతరల తాకిడికి గురై కంధమాల్ జిల్లాలో ఇద్దరు సాధారణ యువకులు (ఒకరు స్థానిక విలేకరి) ప్రాణాలు కోల్పోవడం విచారకరం అని అక్కడి కమిటీ తెలిపింది.

## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం

దండకారణ్యంలో గత 10 మాసాలకు పైగా అనేక చోట్ల ప్రజలు తమ డిమాండ్ల సాధనకై ఎడతెరిపి లేకుండా సమరశీల వుద్యమాలు కొనసాగిస్తున్నారు. 2021 మే 12 నాడు మొదలైన సిలింగేర్ పోలీసు క్యాంపు వ్యతిరేక ప్రజా పోరాటం నేటికీ కొనసాగుతోంది. దాని ప్రేరణతో ఏంపురం, గొంపాడు, సింగారం, సార్కెన్‌గూడ, పూస్‌నార్ (పొంబాడ్), బూర్గీ, వెచ్చపాల్‌లలో ప్రజలు తమ దీర్ఘకాల సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తున్నారు. డిసెంబర్ 7 నుండి కాంకేర్ జిల్లా వెచ్చఘాట్‌లో ప్రజాందోళన ప్రారంభమైంది. ఆ క్రమంలోనే భైరంగఢ్‌కు 8 కిలో మీటర్ల దూరంలోని పూంఢ్రిలో తాకిలోడ్, బేల్నార్, మర్కపాల్, బగోళీ, రేఖవాయ, సత్వా తదితర పదుల గ్రామాల ప్రజలు జమై భైరంగఢ్ బ్లాక్ కేంద్రంలో ర్యాలీ, ధర్నా చేయాలని బయలుదేరగా పోలీసులు వారిని దారిలోనే కొరోనా నెపంతో అడ్డుకున్నారు. వారు జల్, జంగల్, జమీన్ బచావో, రోడ్లు, వంతెనల నిర్మాణాలను నిలిపివేయండంటూ నినాదాలు ఇవ్వసాగారు. తమ ప్రాంతంలో రూపొందుతున్న రోడ్లు, పులియాలు తమ అడవులలోని ప్రాకృతిక సంపదలను తరలించుకుపోవడానికే తయారవుతున్న రాజమార్గాలనీ, అవి తమకు అవసరం లేదనీ నినదించారు. పెద్ద ఎత్తున లేబర్‌ను తరలిస్తూ భారీ పోలీసు బందోబస్తుతో నిర్మాణ పనులు కొనసాగిస్తున్న ప్రభుత్వానికి కొరోనా సోకుతుందనే చింత లేదు కానీ ప్రజల జీవన్మరణ పోరాటాలను అడ్డుకోవడంలో కొరోనా దివ్యాస్త్రంగా పనిచేస్తుందనీ, మేం చావుకైనా సిద్ధమే కానీ మా



అడవులను వదిలేది లేదనీ చాటారు. ఈ క్రమంలో బీజాపుర్ జిల్లా చెర్‌కంటి వద్ద మూడు వాహనాలను దగ్ధం చేశారు. పామేడ్ ఏరియాలోని చింతవాగుపై బ్రిడ్జి నిర్మాణంలో వున్న వాహనాలను ప్రజలు తగులపెట్టారు.

భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారి సునీల్ దత్ రెండు రాష్ట్రాలకు వారధిగా నిలిచిన చింతగుప్ప-దుమ్ముగూడెం మధ్యలో కల గుబ్బలమంగీ వాగుపై నిర్మిస్తున్న వంతెన పూర్తి కావస్తున్నదని తెలిపాడు. ఈ నిర్మాణ పనులను పెద్ద ఎత్తున ప్రజలు, గెరిల్లాలు కలిసి ఫిబ్రవరి 22న అడ్డుకున్నారు. నిర్మాణ పనులలో వున్న *జోసెఫ్ సిరిల్ బంఫోర్డ్* (జేసీబీ) తవ్వకపు వాహనం సహా నాలుగు ట్రాక్టర్లను, ఒక కంకర మిక్సింగ్ యంత్రాన్ని ధ్వంసం చేశారు.

## ప్రజా సమూహాలపై దాడులతో పోరాటాలను అడ్డుకోలేరు

'బస్తర్ మే నరసంహార్ బంద్ కరో' ఇది నేటి జన రణ నినాదంగా మారింది. సిలింగేర్‌లో వేలాది ప్రజలపై స్వయాన డీఐజీ సుందర్‌రాజ్ పీ. ఆదేశాలపై పోలీసులు కాల్పులు జరిపి నలుగురు మూలవాసీ ప్రజలను పొట్టనపెట్టుకున్నారు. గత రెండేళ్లకు పైగా బస్తర్‌లోని అనేక ప్రాంతాలలో ప్రజలు తమ న్యాయమైన హక్కుల సాధనకై చట్టాల అమలుకై దృఢంగా పోరాడుతున్నారు. వారి పోరాట చేవను దెబ్బతీయడానికి పోలీసులు భౌతిక దాడులు సహ అనేక కుట్రలు కూహకాలకు ఒడిగడుతున్నారు. అయినప్పటికీ ప్రజలు పోలీసుల దౌర్జన్యాలను, లాఠీ-గోళీలను ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాడుతున్నారు. దానితో గతంలో ఎన్నడూ లేని విధంగా వారి పోరాటాల పట్ల దేశ వ్యాపితంగా మూలవాసీలు, వారి పోరాట సంస్థలు, ఇతర ప్రజా పోరాట సంఘాలు, రైతు సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి, మేధావులు, ఆదివాసీ శ్రేయోభిలాషులు తమ సంఘీభావాన్ని తెలియచేస్తూ 'మీరు ఒంటరిగా లేరు-మేం ఉన్నాం మీ వెంటా' అంటూ పోరాట మార్గాన నిలుస్తున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో వారి చెంతకు చేరుతున్న విపక్షాలూ వున్నాయి. ఆ విధంగా బస్తర్ ప్రజలకు దేశం అండగా నిలవడం, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై వారు రాజీ లేని పోరాటాలను కొనసాగించడం, మంత్రులు, ముఖ్య మంత్రి మంతనాలు జరుపుతున్నప్పటికీ వారిలో రవ్వంతైనా ప్రజా సమస్యల పట్ల కన్‌సర్న్ లేకపోవడంతో వారిని ప్రజలలో ఎండగడుతుండడంతో ప్రస్తుతం పోలీసులు మరో నీచమైన ఎత్తుగడతో బూర్గీలో పోరాట ప్రజా సమూహంపై దాడికి ఒడిగట్టారు.

బీజాపుర్ జిల్లా గంగాలూర్ ఏరియా బూర్గీలో గత ఐదు మాసాలుగా మూలవాసీ ప్రజలు తమ డిమాండ్‌పై దృఢంగా నిలిచి పోరాడుతున్నారు. వారు సిలింగేర్ ప్రజా పోరాట మార్గాన నిలిచి తమ పంచాయతీలో (పూసునార్/పొంబాడ్) ప్రతిపాదిత పోలీసు క్యాంపును వ్యతిరేకిస్తున్నారు. వారు 2021 అక్టోబర్ 7 నుండి అనేక రకాలుగా తమ డిమాండ్‌ను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నారు. జిల్లా ముఖ్యాలయానికి వెళ్లి తమ డిమాండ్‌ను అధికారులకు తెలిపారు. వివిధ రూపాలలో నిరసనను వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ పోలీసులు తమ పథకం ప్రకారం వారు నూతన పోలీసు క్యాంపుల నిర్మాణానికి శరవేగంగా పూనుకుంటున్నారు. పొంబాడ్‌లో క్యాంపు నిర్మాణానికి కావలసిన సామగ్రినంతా గంగాలూరుకు చేర్చి ఏ క్షణానైనా నిర్మాణ పనులను ప్రారంభించడానికి సర్వ సన్నద్ధంగా వున్నారు. కానీ, వారికి వేలాది ప్రజలు ఆటంకంగా నిలిచారు. ఆ అడ్డు తొలగించుకోవడానికి పోలీసులు కొత్త ఎత్తుగడతో పోరాట ప్రజా సమూహంపై దాడికి పూనుకున్నారు.

బూర్గీలో నిరవధిక ధర్నా కొనసాగిస్తున్న వందలాది జన సమూహంపై రాత్రి వేళ పోలీసులు ప్రత్యేకించి ఉన్నతాధికారుల పెంపుడు కుక్కలు డీఆర్‌జీ గూండాలు మోర్టార్ షెల్స్‌తో దాడి చేశారు. నిద్రలోనున్న ప్రజలపై బాంబుల దాడి జరుగుతుంటే, స్త్రీలు, పిల్లలు భీతావహులై ఆత్మరక్షణకై ఆ స్థలం నుండి తప్పుకున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా బస్తర్ ఒక రణభూమిగా మారడంతో కాల్పుల వేళ ఏం చేయాలో తెలిసిన ప్రజలు తుపాకీ కాల్పులైతే ప్రోన్ పొజిషన్‌లోకి వెళ్లడం మామూలైంది. కానీ, ఇపుడు పైనుండి షెల్స్ పడుతుండడంతో, చీకట్లో ఎటు తప్పుకోవాలో తోచలేదు. అయినప్పటికీ ఆ స్థలానికి దూరంగా వెళ్లారు. అక్కడి తాటికమ్మలపై షెల్స్ పడడంతో వాటికి నిప్పంటుకున్నది. దానితో వారి తిండి సామానులు, ఆ గుడిసెలలో పెట్టుకున్న ఇతరత్ర రోజువారి తిండి సామానులు కాలిబూడిదయ్యాయి. పోలీసు గుండాలు తెల్లవార్లు అక్కడే వుండి దాడి చేసి వెళ్లి పోతుండగా ప్రజలు వారిని గుర్తు పట్టారు. వారి పేర్లు సైతం మీడియాకు వెల్లడించారు. తమది న్యాయమైన పోరాటం అంటూ, తమపై పోలీసుల దాడి క్షమార్హం కాదనీ, దానికి ఉన్నతాధికారులే జవాబుదారీ వహించాలనీ నిర్ద్వంద్వంగా కోరుతున్నారు. అక్కడ దాడి జరిపింది పీఎల్‌జీఏ గెరిల్లాలంటూ పోలీసులు పుకార్లు వ్యాపింపచేయడం దొంగే దొంగ, దొంగ అని అరిచిన చందంగా వుందంటూ వారు గుర్తు పట్టిన డీఆర్‌జీ గూండాల పేర్లన్నీ వరుసన చెపుతున్నారు. అంతేకాకుండా అక్కడ పడి పేలకుండా మిగిలిపోయిన షెల్స్‌ను మీడియాకు ప్రదర్శించారు. వాటిపై చాలా స్పష్టంగా అధికారిక గుర్తింపు నంబర్లు వున్నాయి. ఇన్ని వున్నప్పటికీ, ఇంత చెపుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తమ పాటే తాము పాడుతూ గెరిల్లాలపైకి ఆ నేరాన్ని నెట్టడం కొత్తేమి కాదు. తొమ్మిదేళ్ల క్రితం సార్కెన్‌గూడలో 17 మంది గ్రామస్తులను చంపి వారంతా నక్సలైట్లే అని ప్రకటించిన పోలీసులు, ఎనిమిదేళ్ల కింద ఎడ్స్‌మెట్టలో ఏడుగురు గ్రామస్థులను చంపి వారంతా నక్సలైట్లని అనగలిగిన పోలీసులు ఇపుడు బూర్గీ పోరాట ప్రజా సమూహంపై బాంబులు వేసిన నేరాన్ని నక్సలైట్ల మీదికి తోయడంలో వింతేమీ లేదు. గత అన్ని హత్యాకాండలలో నేరస్థులు పోలీసులేనని, చనిపోయిన వారంతా గ్రామీణ ప్రజానీకమేనని ప్రభుత్వ కమీషన్‌లే వెల్లడించినప్పటికీ యేండ్లు గడచిపోతున్నా ఏ ఒక్క ఖాకీవాడిపై చట్ట ప్రకారం ప్రభుత్వం చర్య తీసుకోవడం లేదు. బూర్గీ పోరాట

ప్రజల డిమాండ్‌లలో అది కూడ ఒకటిగా వుంది. ఇపుడు జరిగిన ఘోరానికి ఏ పోలీసులు బాధ్యత వహిస్తారు! అందుకే ప్రజలే పోరాడి వారికి గట్టిగా బుద్ధి చెపుతారనీ ఆశిద్దాం.

రాష్ట్ర వ్యాపితంగా ఆదివాసీ ప్రజలు *'జల్ జంగల్ జమీన్'* కొరకు ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే రాష్ట్ర గవర్నర్ ఆదివాసీ మహిళ అనసుయా ఉయికే నిన్నటి వరకు వారి చట్టబద్ధ పోరాటాలను ప్రోత్సహించిన ఆవిడ అంతర్జాతీయ మహిళా దినం మార్చ్ 8 నాడు బడ్జెట్ సెషన్‌ను ప్రారంభిస్తూ రాష్ట్రంలో తన ప్రభుత్వం 46 మంది నక్సలైట్లను హత మార్చిందనీ 555 మందిని లొంగ దీసుకుందనీ తెలుపుతూ తన రబ్బర్ స్టాంప్ ప్రతిభను చాటుకుంది. ఇంతేకాదు, ఆమె తన ప్రభుత్వం రాష్ట్రంలోని 14 ప్రబల ఆదివాసీ జిల్లాలలోని 25 పంచాయతీ సమితిలకు (మండలం) 1,735 కోట్లతో కొత్తగా *'చిరాగ్ ప్రాజెక్ట్'*ను ప్రారంభించామనీ దీనితో వారి జీవికకు హామీ లభిస్తుందనీ ఆమె సర్కారీ పాట పాడింది.

మన దేశంలోని జీవ వైవిధ్యానికి, సమృద్ధికి పేరుగాంచిన అడవులలో హస్‌దేవ్ అరణ్యాలు ఒకటి. ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని హస్‌దేవ్ అడవులలో గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా గోండు, కుంవర్, ఉరావ్, లోహర్ సహ అన్ని రకాల ఆదివాసీ తెగ సముదాయాలు పోరాట మార్గాన్ని చేపట్టాయి. వారు 2021 అక్టోబర్‌లో రాష్ట్ర రాజధానీ రాయపూర్‌కు పాదయాత్ర చేసి తమ డిమాండ్లను అధికారులకు తెలిపారు. లక్షా డెబ్బైవేల ఎకరాల విస్తీర్ణంలోని అడవులలో దాదాపు పదివేల కుటుంబాలు నివసిస్తున్నాయి. వారంతా ఈ అడవులు మావేనని నినదిస్తున్నారు. దేశంలోని 193 బొగ్గు గనులను విస్తరించడంతో పాటు నూతనంగా 55 గనుల తవ్వకాలకు ప్రభుత్వం వేలం వేయడంతో ఈ హస్‌దేవ్ అడవులు చాలా ప్రభావితం అవుతున్నవి. ఆదివాసీల అస్థిత్వ సమస్యగా మారడంతో వారు ఉద్యమాలకు నడుం బిగించారు.

### గడ్‌చిరోలీ జిల్లా భామ్రాగఢ్ తాలుకా ధోడ్‌రాజ్ పోలీసు స్టేషన్ ముందు ప్రజల ధర్నా

2022 జనవరి 21నాడు భామ్రాగఢ్ తాలుకాలోని నెల్గొండ ప్రాంత ప్రజలు తమ అడవుల నుండి అన్ని రకాల వనరులను తరలించుకు పోవడానికి ప్రభుత్వం ప్రారంభించిన రోడ్డు పనులను అడ్డుకున్నారు. ఆ పనులకు తమ గ్రామసభల అనుమతిలేదని వారు వాటిని వ్యతిరేకించినప్పటికీ పోలీసుల కావలాతో పనులు కొనసాగించడంతో ఆగ్రహం చెందిన ప్రజలు 20 వాహనాలకు నిప్పంటించారు. ఈ ఘటనలో పోలీసులు దాదాపు 10 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఇది జిల్లా విద్యార్థి లోకాన్ని, స్థానిక ప్రజలందరినీ ఆలోచింపచేసింది. నిజానికి ఆ చర్యకు విద్యార్థులకు ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేనప్పటికీ పోలీసులు విద్యార్థులను అరెస్టు చేయడంతో ఫిబ్రవరి 21 నుండి విద్యార్థులు సహ వేలాది ప్రజలు పోలీసు చర్యను ఖండిస్తూ గ్రామసభల నాయకత్వంలో విద్యార్థుల విడుదలకై ధర్నా ప్రారంభించారు. ఐదు రోజుల ధర్నా



అనంతరం అధికారులు విద్యార్థుల విడుదలకు హామీ ఇవ్వడంతో ప్రజలు ధర్నా నిలిపివేశారు.

### సింగరేణి కార్మికుల 72 గంటల సమ్మె

తెలంగాణలో సింగరేణిని నల్ల బంగారంగా వ్యవహరిస్తారు. అక్కడి బొగ్గు గనులు 1920 నుండి గడచిన 101 సంవత్సరాల చరిత్రలో ఎంతగానో విస్తరించాయి. ప్రతియేటా డిసెంబర్ 23 సింగరేణి ఆవిర్భావ దినం పాటిస్తారు. సింగరేణి కార్మికులు ఆ సంస్థకు అనేక లాభాలు సమకూర్చి పెడుతున్నప్పటికీ వారి జీవితాలు మాత్రం అనేక సమస్యల మధ్య కడతేరుతున్నాయి.

నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014లో అధికార పీఠాన్ని అందుకోవడానికి యూపీఏ హయాంలో వెలుగు చూసిన పలు కుంభకోణాలలో కోల్ బ్లాకుల కుంభకోణం ఒకటి. మోదీ అధికారాన్ని అందుకున్న వెంటనే మహా ఆర్భాటంగా బొగ్గు బ్లాకుల కుంభకోణంపై అనేక ప్రకటనలు వెలువరించాడు. కానీ, నిజానికి ఆయనది వ్యాపార సరళి రాజకీయాలే కావడంతో దేశంలో గత 8 యేళ్లలో ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేట్‌పరం కావడం ఏయేటికాయేడు తీవ్రతరమవుతోంది. వాటిలో బొగ్గు బ్లాకులు ఒకటి. కేంద్రం వెంటనే 88 బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేసి కోల్ ఇండియా, సింగరేణి కంపెనీలకు గనులు కేటాయించి బొగ్గు ఉత్పత్తికి సహకరించాలనీ కార్మికులు కోరుతున్నారు. సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి, సంస్థలో కేంద్ర ప్రభుత్వానికి వున్న 49 శాతం వాటాలను రాష్ట్ర ప్రభుత్వమే కొని సింగరేణిని అదే నడిపించాలి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిపడిన 13 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. కొత్త బావులు, కొత్త ఉద్యోగాల కోసం ఆ నిధులను కేటాయించాలి. రాంపూర్, మణుగూరు ప్రమాద బాధితులకు రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సింగరేణి ప్రమాదాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. 2013 జనవరి నుండి ఇవ్వాల్సిన హైపవర్ కమిటీ వేతనాల ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలి. 2019 నుంచి సుప్రీం కోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. కొరోనా వల్ల మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. కొరోనా బాధితులకు 18 రోజుల వేతనం ఇవ్వాలి.

### అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రచారం

దేశంలో ద్రవ్యోల్బణంతో ఆదాయం తగ్గి రెండేళ్లుగా ఖర్చులు పెరుగుతున్నది తెలిసిందే. 2022 జనవరిలో అంటే సరిగా బడ్జెట్‌కు కొద్ది వారాల ముందు ప్రజలు తమ దైనందిన అవసరాలకు వినియోగించుకునే బిస్కెట్, బ్రెడ్, గుడ్లు, కేక్‌లాంటి సాధారణ ప్యాకేజీ ఆహార పదార్థాల ధరలు 8-15 శాతం పెరిగాయి. వ్యవసాయ వస్తువుల ధరలు పెరగడం, లాజిస్టిక్స్, ప్యాకేజింగ్ పరికరాల ధరలు వ్యయం పెరుగడంతోనే వాటి ధరలు పెంచక తప్పలేదని వాటి ఉత్పత్తిదారులు బడా కార్పొరేట్ శక్తులు బ్రిటానియా, ఐటీసీ, పార్లె, హిందుస్తాన్ యూని లివర్‌లు ప్రకటించాయి. పెట్రోలియం ఉత్పత్తుల రేట్లు 40 శాతం పెరిగిపోయాయి. ఆహార ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. టోకు ధరలు గత 12 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా 14.23 శాతానికి పెరిగాయి.

రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసాధారణ స్థాయిలో పెరుగుతున్న ధరలకు కళ్లెం వేయలేకపోతున్నాయనీ, ధరలను నియంత్రించేదుకు మార్గాలు



అన్వేషించాల్సింది పోయి కేంద్రం, రాష్ట్రాలు పరస్పర ఆరోపణలతో రైతుల ఉసురు తింటున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఏడాదిలో యూరియా ధర 143.82 శాతం, డీఏపీ ధర 84.32 శాతం, ఎంవోపీ ధర 21.74 శాతం, అమ్మోనియం ధర 189.13 శాతం, సల్ఫర్ ధర 216.87 శాతం, పాస్పరస్ యాసిడ్ ధర 68.36 శాతం, రాక్ పాస్పేట్ ధర 45.45 శాతం పెరిగాయి. యాభై కిలోల 20:20:0:13 బస్తా ధర రూ. 1,300 ఉండగా, రూ. 75 పెంచి రూ. 1,375 చేశారు. 28:28:0 పాత ధర రూ. 1,725 ఉండగా రూ. 1,900 కు చేరింది. 15:15:15:09 ధర రూ. 1,150 నుంచి రూ. 1,450కి పెరిగింది. పొటాష్ ధర రూ. 1,040 నుంచి రూ. 1,700కు ఎగబాకింది. 2021 చివరి మూడు మాసాలతో 2022 రెండు మాసాలను కలిపి మొత్తం 5 నెలల్లో తెలంగాణలో 9,022 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినారు. ఈ దోపిడీ వ్యవస్థలో ధరలను అరికట్టాలన్నా, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలన్నా, అన్నదాతల (ఆత్మ)హత్యలు (నిజానికి ఇవి వ్యవస్థీకృత హత్యలు) నిలిచిపోవాలన్నా ప్రజలు పోరాడకుండా సాధ్యం కాదనీ, వారంతా మరింత పట్టుదలతో మరింత సమరశీలంగా పోరాటాలకు నడుం బిగించాలనీ విప్లవోద్యమం విప్లవ ప్రజలను జాగరూకులను చేస్తున్నది.

గడ్‌చిరోలీ జిల్లాలోని మర్దన్‌టోలలో (పారెవా) జరిగిన ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తూ 10 డిసెంబర్ నాడు యంయంసీ కమిటీ మూడు రాష్ట్రాల - మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛతీస్‌గఢ్ - బంద్‌కు పిలుపునిచ్చింది.

## ఎదురుకాల్పుల కట్టుకథలు

2022 జనవరి 23 నాడు రాత్రి నారాయణ్‌పుర్ జిల్లా బరండా గ్రామ పరిసరాలలో పోలీసులు కాల్పులు జరిపి ఒక యువకున్ని హత్య చేసి ఎదురుకాల్పులలో మావోయిస్టు మరణం అని గణతంత్ర దిన వేడుకలకు ముందు తమ గొప్పతనంగా చాటుకున్నారు. శవం పక్కన ఒక బర్మార్ సహ రోజువారిగా వినియోగించే తిండి సరుకులు, మందులు సమకూర్చారు. కానీ పూర్తిగా తెల్లవారక ముందే గ్రామస్తులు వాస్తవాలతో వీధుల్లోకి వచ్చారు. హతుడు తమ గ్రామానికి చెందిన మాను నొరోటీ అనే యువకుడనీ, రాత్రి వేటకు వెళ్లాడనీ, మృతుడి అన్న రేనురాం నొరోటీ డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వు గార్డు) కొలువులో ఉన్నాడనీ, మృతుడు కూడ కొత్తగా ఏర్పడనున్న బస్తర్ ఫైటర్స్‌లో పోలీసు ఉద్యోగానికి ప్రయత్నం చేస్తున్నాడనీ, మావోయిస్టు కానేకాదని మీడియా ముందు అన్ని వివరాలు వెల్లడించి పోలీసు అధికారులకు తెలిపారు. కానీ, అధికారులు ఎప్పటిలాగే మావోయిస్టులు రెచ్చగొట్టడంతో మృతుని కుటుంబీకులు పోలీసులపై తప్పుడు నేరారోపణలు చేస్తున్నారనీ దబాయించారు. అయినప్పటికీ గ్రామస్తులు వదలలేదు. మృతుని కుటుంబం 2014నుండి విప్లవ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వుంటూ తమ స్వంత ఊరు వదిలి బరండా చేరారనీ ఈ ఘటనతో నక్సలైట్లకు ప్రమేయమే లేదనీ గట్టిగా వాదించారు. దీంతో బేజారెత్తిన అధికారులు పోలీసుల వలన పొరపాటు జరిగిందని వారం రోజుల తరువాత ఒప్పుకున్నారు. మృతుని కుటుంబానికి లక్ష రూపాయలు చెల్లించి చేతులు దులుపుకున్నారు. కానీ, సామాజిక కార్యకర్తలు దోషులైన పోలీసులను హత్యానేరం కింద విచారించాలనీ, మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు.

మాను నొరోటి పోలీసు హత్య వార్త జిల్లాలో ఇంకా వేడి చల్లారకముందే 2022 ఫిబ్రవరి 17నాడు ఉత్తర బస్తర్‌లోని (నారాయణ్‌పుర్ జిల్లా) కోసరోండ అడవులలో నక్సలైట్లకు, బీఎస్‌ఎఫ్ జవాన్‌లకు మధ్య రాత్రి సమయంలో 40 నిముషాల పాటు 500 రౌండ్లకు పైగా కాల్పులు జరగగా చీకట్లో నక్సలైట్లు తప్పుకున్నారనీ, ఉదయాన్నే ఆ స్థలాన్ని పరిశీలించగా అక్కడ నెత్తురు మరకలున్నాయనీ, చాల మంది నక్సలైట్లు గాయపడి వుంటారనీ, వారి దైనందిన సామానులు దొరికాయనీ పోలీసులు వార్త విడుదల చేశారు. కానీ, వాస్తవాలు ఇందుకు పూర్తిగా భిన్నంగా వున్నాయి. ఆ ప్రాంతంలో గెరిల్లాల కదలికల గురించి సమాచారం చేరడంతో

పోలీసులు హుటాహుటిన గాలింపు చర్యలకు బయలుదేరిన రెండు క్యాంపుల పోలీసుల మధ్య భారీ కాల్పులు చోటుచేసుకున్నాయి. లింగంపెల్లి కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన 'వీర' జవాన్‌ల మరణానికి దారి తీసిన కారణాల దర్యాప్తు ఇంకా వెలుగు చూడకముందే మరోచోట ఇలాంటి కాల్పులు జరగడంతో అధికారులు ముందే సర్దుకొని అతి తెలివిగా ఆ కాల్పుల ఘటనను నక్సలైట్లకు అంటగడుతూ కట్టుకథను విడుదల చేశారు.

## మావోయిస్టుల ప్రతిఘటన

జనవరి 4న ఝార్ఖండ్‌లోని పశ్చిం సింగ్‌భూం జిల్లా మనోహర్‌పూర్ నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ గురుచరణ్ నాయక్‌పై పీఎల్‌జీఏ గెరిల్లాలు దాడి చేయగా తృటిలో ఆయన తప్పుకొని బయటపడగా ఆయన రక్షణ సిబ్బందిపై దాడి చేసి మూడు ఏకే 47 రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నారు. 2012లో కూడ బీ.జే.పీ. ఎంఎల్ఏ తప్పుకున్నాడు.

కటాఫ్ ఏరియా లేద విచ్ఛిన్నాంచల్‌ను ముద్దుగా స్వాభిమాన్ అంచల్‌గా ప్రభుత్వం, పోలీసులు పేర్కొంటూ అక్కడ రెండు నూతనంగా బీఎస్ఎఫ్ క్యాంపులను ఏర్పరిచారు. అక్కడి ప్రజల జీవితాలు పోలీసు తుపాకుల పహరాలో గడపక తప్పడం లేదు. అక్కడి ప్రజలు గంజాయి సాగు చేస్తున్నారనీ పోలీసులు వారిని హింసిస్తూ దాడులు చేస్తున్నారు. వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ జీవికను కల్పించకుండానే గంజాయి పంటను నాశనం చేస్తున్నారు. నిజానికి వారు ఆ పంట వేయడం వైపు నెట్టబడడానికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణంగా ఏఓబీ కార్యదర్శి కామ్రేడ్ గణేశ్ స్పష్టం చేశాడు. ఈ పంట వ్యాప్తిలో పోలీసుల-రాజకీయ నాయకుల-నేర జగత్తు ప్రోత్సాహం తక్కువేమి కాదు. తమతో దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్న పోలీసులను అడ్డుకోవాలనీ కంధమాల్ జిల్లాలో బలిగూడలో గెరిల్లాలు పోస్లర్లు వేసి ప్రజలను చైతన్యపరిచారు. వాస్తవం ఇలా వుండగా మరోవైపు గంజాయిని మావోయిస్టులు సమర్థిస్తున్నారంటూ తప్పుడు ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. పోలీసులు 2022 జనవరిలో ముమ్మర గాలింపులను కొనసాగిస్తూ కదగండి వద్ద మూడు డంపులను నెలరోజులలోనే స్వాధీనం చేసుకున్నారు. ఇదే ప్రాంతంలోని గణబెడ వద్ద పోలీసులను లక్ష్యంగా చేసుకొని అమర్చినారంటూ మందు పాతరలను వెలికితీసినట్టు ప్రకటించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లా దేవ్ డోంగర్ అడవిలో పీఎల్‌జీఏ గెరిల్లాలతో జనవరి 2నాడు జరిగిన ఎదురు కాల్పులలో స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన యువరాజ్ సాగర్ అనే జవాన్ గాయపడినాడు.

బీజాపూర్ జిల్లా కుట్రు పోలీస్ స్టేషన్ పరిధిలో గల తుంగోలీ గ్రామానికి చెందిన ఆందో పోయాం అనేక సంవత్సరాలుగా గోపనీయ్ పోలీసు (రహస్య పోలీస్) గా వ్యవహరిస్తున్నాడు. వివిధ సందర్భాలలో గ్రామాల నుండి విప్లవ కార్యకలాపాల సమాచారాన్ని రహస్యంగా సేకరిస్తూ పోలీసులకు చేరవేస్తున్నాడు. ఆందో యధావిధిగా తన రహస్య సమాచార సేకరణ నిమిత్తం బయలుదేరగా ప్రజా మిలీషియా చేత చిక్కి 22 జనవరి నాడు మరణశిక్ష అనుభవించాడు. ఆయన శవాన్ని మిలీషియా కార్యకర్తలు బీజాపూర్ పరిసరాల్లో వదిలారు.

బీజాపూర్ జిల్లా గంగాలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధనోరా గ్రామ సమీపంలో పీఎల్‌జీఏ గెరిల్లాలు సీఏఎఫ్ (ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్)కు చెందిన జవాన్ అర్జున్ కుడియామీని 24 ఫిబ్రవరి నాడు మట్టుబెట్టారు. కుడియామీ అనారోగ్యం పేరుతో ఊళ్లోకి వచ్చి అక్కడ జరుగుతున్న విప్లవ కార్యకలాపాల గురించి ఆరా తీయసాగాడు. ఇది పసిగట్టిన గ్రామస్తులు ప్రజామిలీషియాకు తెలుపగా వారా కుడియామీని శిక్షించి రెడ్డి రోడ్డుపై శవాన్ని వదిలారు. ఏ సాకుతో ఊళ్లోకి వచ్చినా, ప్రజలకు హాని తలపెట్టినా చివరకు ఇదే గతి పడుతుందనీ తెలిపారు.

సుక్మా జిల్లా (దక్షిణ బస్తర్) కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పొత్కపల్లిలో 2022 జనవరి చివరిలో నూతనంగా ఏర్పాటుచేసిన పోలీసు క్యాంపుపై 28 ఫిబ్రవరి నాడు గెరిల్లాలు జరిపిన కాల్పులలో ఎస్‌టీఎఫ్ (స్పెషల్ టాస్క్ ఫోర్స్)కు చెందిన జవాన్ గాయపడినాడు. మార్చ్ 13నాడు కెర్లపాల్ ఏరియాలో పెట్రోలింగ్ జరుపుతున్న డీఆర్‌జీ బలగాలపై పీఎల్‌జీఏ గెరిల్లాలు చిచ్చోర్‌గూడ వద్ద అంబుష్ జరుపగా ఇద్దరు డీఆర్‌జీ జవాన్‌లు గాయపడ్డారు.

మార్చ్ 14నాడు నారాయణ్‌పూర్ జిల్లా సోన్పూర్ పోలీసు క్యాంపు పరిసరాలలో ప్రజలు వ్యతిరేకిస్తున్న రోడ్డు పనులకు తమ తుపాకులతో కాపలా కాస్తున్న పోలీసులపై పీఎల్‌జీఏ గెరిల్లాలు మందుపాతరను పేల్చి కాల్పులు జరుపగా ఐటీబీపీకి చెందిన ఒక అధికారి మరణించగా, ఒక జవాన్ తీవ్రంగా గాయపడినట్లు అధికారులు ప్రకటించారు. కానీ, ప్రత్యక్ష కథనాల ప్రకారం ఆ దాడిలో ఇద్దరు మరణించగా ఆరుగురు గాయపడినట్టు ప్రజలు చెప్పుకుంటున్నారు.

## మార్చ్ 10 బంద్‌ను జయప్రదం చేసిన ప్రజలకు జేజేలు

సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా ఉక్రెయిన్ పై రష్యా దాడిని ఖండిస్తూ మార్చ్ 10 బంద్‌ను జయప్రదం చేసిన ప్రజలకు జేజేలు. ఉక్రెయిన్‌పై సామ్రాజ్యవాద రష్యా దాడికి దిగడంతో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) బిహార్-ఝార్ఖండ్-ఉత్తర్ ఛత్తీస్‌గఢ్-ఉత్తర్ ప్రదేశ్ సరిహద్దుల రీజినల్ కమిటీ బిహార్‌లోని మగధ్ డివిజన్, ఉత్తర మరియు దక్షిణ ఛోటా నాగ్‌పూర్ డివిజన్‌లు సహా ఝార్ఖండ్‌లోని పలాము డివిజన్‌ల బంద్‌కు పిలుపునిచ్చింది.

## మార్చ్ 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం, మార్చ్ 10 సావిత్రీబాయి పూలే సంస్మరణ దినం

మార్చ్ 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దిన వేడుకలు, మార్చ్ 10 భారత పీడిత తాడిత మహిళల తొలి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే సంస్మరణ దినం పాటించిన ప్రజలకు ప్రత్యేకించి

మహిళలకు క్రాంతి పత్రిక ముందుగా విప్లవాభివందనాలు తెలియచేస్తోంది.

దండకారణ్యంలో హిందుత్వ విధానాలకు వ్యతిరేకంగా మార్చ్ 8 జరుపాలనీ దండకారణ్య మహిళా సబ్ కమిటీ నిర్ణయించింది. దానిననుసరించి అన్ని డివిజన్‌లలో పెద్ద ఎత్తున కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లతో ప్రచారం జరిగింది. క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘం అనేక చోట్ల ప్రజల మధ్య వందలాది తమ కార్యకర్తలతో సభలు, సమావేశాలు నిర్వహించాయి. గడచిన యేడాది కాలంలో పోలీసుల తూటాలకు బలైన అనేక మంది మహిళా అమరులను స్మరించుకొని వారి స్మృతిలో విప్లవ జోహార్లర్పించారు. దండకారణ్యంలో తీవ్రతరమవుతున్న రాజ్యహింసను ఎదుర్కొంటూనే ప్రజా వుద్యమాలలో విప్లవ మహిళలు ముందుండాలనీ కోరారు.

గడ్‌చిరోలీలోని వివిధ సెక్షన్ల మహిళలతో కలిసి క్రాంతికారి ఆదివాసీ మహిళలు భారత పీడిత తాడిత మహిళల తొలి ఉపాధ్యాయినీ ఆదర్శమయి సావిత్రీబాయి పూలేను ఆమెతో పాటు భుజం భుజం కలిపి నిలిచిన ఫాతిమా షేక్‌ను సావిత్రీబాయి పూలే 124వ వర్ధంతి రోజు మార్చ్ 10 నాడు స్మరించుకున్నారు. దేశం బ్రాహ్మణీయ హిందుత్వ శక్తుల అధికార వలలో బందీయై విలవిలలాడుతున్న వర్తమాన తరుణంలో, మహిళలు మనువాద నీతుల మధ్య నలిగిపోతూ తేనెపూసిన విషపు గుళికల లాంటి చట్టాల చట్రంలో ఛిద్రమవుతున్న జీవితాలను భరించలేక పోతున్నారు. హిందుత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడే వారెవరైనా సావిత్రీబాయి పూలే అడుగుజాడలలో నిజమైన మహిళా విముక్తికి పోరాడాలనీ వక్తలు పిలుపునిచ్చారు. ఆ వీరమాత స్మృతిలో ఆదివాసీ సేవా సమితి వారు మహిళల సమస్యలపై సేకరించిన వ్యాస సంకలనాన్ని, సావిత్రీబాయి పూలే స్మరణలో నృత్య రూపాలతో కూడిన పాటల చిప్‌ను విడుదల చేశారు.

### ప్రహార్ 3 సైనిక దాడిలో కొత్త క్యాంపుల విస్తరణ:

దేశంలోని మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలలో నూతన పోలీసు క్యాంపుల నిర్మాణం శరవేగంగా జరిగిపోతున్నది. ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేపట్టిన ప్రహార్-3 దాడిలో భాగంగా రూపొందుతున్న కొత్త పోలీసు క్యాంపులతో పాటు అనేక ఫార్వర్డ్ ఆపరేషనల్ బేస్‌లను (ఎఫ్.ఓ.బీ) ఏర్పరుస్తున్నారు. 24 ఫిబ్రవరి నాడు సీఆర్పీఎఫ్ అధికారులు విడుదల చేసిన నివేదిక ననుసరించి ఇప్పటికి రాష్ట్రంలోని మావోయిస్టు వుద్యమ ప్రాంతాలలో 34 ఎఫ్.ఓ.బీలు ఏర్పడగా 2022 చివరి నాటికి మరో 25 ఎఫ్.ఓ.బీలు ఏర్పడనున్నాయి. వీటిలో 11 ఏర్పడినాయనీ మిగితా 14 త్వరలో యేడాది చివరి నాటికి ఏర్పరుస్తామనీ తెలిపారు. సీఆర్పీఎఫ్ అధికారుల మార్చ్ 2021 పథకం ప్రకారం బెజ్జీ-చింతగుప్ప మార్గం, కిష్టారం- చింతల్నార్ మార్గం, బాసగూడెం-పామేడ్ మార్గం, బాసగూడెం-జగర్‌గుండా మార్గం, ఊసూర్-పామేడ్ మార్గంలపై ఆరేసి ఎఫ్.ఓ.బీలను ఏర్పర్చాలి. అయితే, బెజ్జీ-చింతగుప్ప మార్గంపై హెల్లాడ్‌మడుగు, కొల్లాయిగూడ, కరిగుండం, పోతక్‌పల్లిలలో; కిష్టారం-చింతల్నార్ మార్గంపై మినప, ఎల్మగుండా, ముకురం నాలాలలో; బాసగూడ-పామేడ్ మార్గంపై తర్రెం, మోకుర్‌లలో; ఊసూర్-పామేడ్ మార్గంపై ధర్మవరం, గల్గాంలలో ఎఫ్.ఓ.బీలను ఏర్పర్చడం పూర్తయింది. ఇక పెండింగ్‌లో వున్న బాసగూడ-పామేడ్ మార్గంపై సిలింగేర్‌లో; బాసగూడ-జగర్‌గుండా మార్గంపై టీ-జంక్షన్, కుందేడ్, వెదిరేలలో; ఊసూర్-పామేడ్ మార్గంపై నబీమీలో ఈ సంవత్సరం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ఎఫ్.ఓ.బీలన్నీ చాలా పకడ్బందీగా నిర్మిస్తున్నామనీ, బలగాలకు ఆధునిక ఆయుధాలతో, మందుగుండుతో, మందుపాతర నిరోధక వాహనాలతో, ఆధునిక వైద్య సదుపాయాలతో సిద్ధం చేస్తున్నట్టు స్పష్టం చేశారు. జగర్‌గుండా రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి సిలింగేర్‌లో ఇప్పటికే ఏర్పడి వున్న ఎఫ్.ఓ.బీని దంతెవాడ అధీనంలోకి తీసుకుంటున్నట్టు తెలిపారు.

పోలీసు, అర్ధసైనిక అధికారులు పదే పదే సమావేశాలు నిర్వహిస్తూ మావోయిస్టుల నిర్మూలనా పథకాలను ఊదరగొడుతున్నారు. జాతీయ భద్రతా సలహాదారు కే. విజయ్‌కుమార్ మాడ్ కొండలలోని సోన్పూర్ వరకు వచ్చి ప్రహార్ 3 కు తగిన పథక రచన చేశాడు. వివిధ స్థాయిలలో పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారుల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంతో బీఎస్ఎఫ్ డీజీ మరియు ఛత్తీస్‌గఢ్-ఒడిశా రీజన్ ఇంచార్జీ ఎస్సార్ భట్టీ 'గణతంత్రదినం' వేడుకలకు ముందు 24 జనవరినాడు రాయపుర్‌లోని తన కమాండ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఒడిశాలో మావోయిస్టుల ప్రభావం తగ్గిందనీ దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లో త్వరలో సమసి పోతుందనీ భవిష్యవాణి చెప్పాడు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పుర్, కొండగాం, కాంకేర్ జిల్లాలలో 2009-10 నుండి బీఎస్ఎఫ్ స్థానిక పోలీసులతో కలిసి ప్రధానంగా సైనిక చర్యలు సహ అన్ని కార్యక్రమాలలో, నిర్మాణ పనులలో పాలుపంచుకుంటున్నదనీ తెలిపాడు. కాంకేర్‌లో 45 రోడ్ల నిర్మాణ పనులను, 9 బ్రిడ్జిలను నిర్మిస్తున్నదనీ, 91 మొబైల్ టవర్లను ఏర్పర్చిందనీ తెలిపాడు. తమ బలగాలకు సంబంధించి 8 కమాండ్‌లు మొహరించబడి కమాండ్ ఆపరేషనల్ బేసెస్ (సీఓబీ) కింద పని చేస్తున్నాయనీ రెండు డీఐజీ కార్యాలయాలను కాంకేర్, భానుప్రతాప్‌పుర్‌లకు తరలించామని వివరించాడు. గత పదేళ్లలో 38 మంది బీఎస్ఎఫ్ జవాన్‌లు ప్రాణాలు కోల్పోయారనీ తెలిపాడు.

### రాజకీయ ఖైదీల విడుదలకై విశ్వవ్యాప్త ప్రచార కెంపెయిన్

మన దేశంలో దాదాపు నాలుగున్నర లక్షల మంది ఏ నేరమూ రుజువుకాకుండానే విచారణాధీనంలో కటకటాల వెనుక మగ్గుతున్నారు. వారిలో 7,128 మంది ఐదేళ్లకు పైగా విలువైన జీవిత కాలాన్ని జైళ్లు హరించివేయగా, అంతకు రెట్టింపు సంఖ్యలో 16,603 మంది 3-5 ఏళ్ల జీవితాన్ని కటకటాల మధ్య

నష్టపోయారు. ఇంతకు ఇంచుమించు రెట్టింపు సంఖ్యలో 29,194 మంది దాదాపు రెండేళ్లుగా కటకటాలు లెక్కిస్తూ గడుపుతుంటే, దీనికి దాదాపు రెట్టింపు సంఖ్యలో 54,287 మంది రెండేళ్ల లోపు వారు ఏ నేరమూ రుజువు కాకుండానే జైళ్లలో మగ్గుతున్నారు. జైలు పాలైన వారిలో అధిక సంఖ్యలో హిందుత్వ శక్తుల పాలిత రాష్ట్రాలలోనే వరుసగా ఉత్తర ప్రదేశ్, బిహార్, మధ్య ప్రదేశ్‌లలోనే వుండడం గమనార్హం. వీరిలో విప్లవకారుల సంఖ్య గణనీయంగానే వుంటుంది. అలాగే మావోయిస్టు విప్లవోద్యమ ప్రాంతాల ప్రజలు ప్రత్యేకించి మూలవాసీ ప్రజలు, దళితులు, మహిళలు ఆ తరువాత దేశ వ్యాప్తంగా హిందుత్వ శక్తుల దాడులను ఎదుర్కొంటున్న మత మైనార్టీలకు చెందినవారు (ముస్లింలు) వుంటారు. భారతదేశంలో హిందుత్వ శక్తుల దాడులకు గురవుతూ తప్పుడు కేసులలో కటకటాల పాలైన వారి విడుదల కోసం ముఖ్యంగా రాజకీయ ఖైదీల విడుదల కోసం *మార్చ్ 23 నుండి సెప్టెంబర్* 13 వరకు అంతర్జాతీయ ప్రచార కేంపెయిన్ ప్రారంభమవుతోంది. ఆ కెంపెయిన్ నిర్వాహకులకు అన్ని వుద్యమ ప్రాంతాల వివరాలను అందించాలనీ క్రాంతి పత్రిక విజ్ఞప్తి చేస్తోంది. వారి ఈ-మెయిల్ చిరునామా దిగువనిస్తున్నాం.

మన దేశంలో మార్చ్ 23కు గల ప్రాధాన్యత తెలిసిందే. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి ముగ్గురు విప్లవకారులు కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరిశిక్షను అనుభవించిన రోజు మార్చ్ 23. కాగా సెప్టెంబర్ 13, ఆ వీరయోధులతోనే కలిసి దాదాపు 64 రోజులు జైళ్లో తమ డిమాండ్ల సాధనకై నిరహారదీక్ష పూని చివరకు అసువులు బాసిన కామ్రేడ్ జతీన్‌దాస్ అమరత్వ దినం. వారి డిమాండ్లలో దేశ విప్లవకారులను రాజకీయ ఖైదీలుగా గుర్తించాలనేది ముఖ్యమైనది. ఆ డిమాండ్ నేటికీ దోపిడీ పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థలో సాధించుకోలేకపోయాం. దేశ వ్యాపితంగా జైళ్లలో వివిధ సందర్భాలలో పోరాడుతున్న విప్లవకారుల ప్రధాన డిమాండ్లలో నేటికి అది ఒక ప్రధాన డిమాండ్‌గానే వుంటున్నది.

మన దేశంలో మార్చ్ 23ను నేటికీ మనమంతా సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా, సెప్టెంబర్ 13ను రాజకీయ ఖైదీల హక్కుల దినంగా పాటిస్తున్న విషయం విదితమే. మన దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ కిషన్‌దా, ఆశుతోష్, శోభాదీ, సుమిత్‌దా, కృష్ణమూర్తి (భగత్), కంచన్‌దాల నుండి గ్రామాలలోని పార్టీ కార్యకర్తల వరకు వివిధ స్థాయిలలోని అనేక మంది పార్టీ కార్యకర్తలు జైళ్లలో అమానవీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అనేక మందిపై కోర్టులలో అన్యాయమైన తీర్పులు వెలువరిస్తూ కఠిన కారావాస శిక్షలు, జీవిత ఖైదు శిక్షలు విధిస్తున్నారు. విప్లవ ప్రజాసంఘాల, విప్లవ ప్రజా కమిటీల కార్యకర్తలు కూడ గణనీయమైన సంఖ్యలోనే వున్నారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ నర్మద ముంబాయిలోని ఆర్థర్ రోడ్ క్యాన్సర్ ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య పదుల కొద్ది తప్పుడు కేసులలో నిందితురాలుగా అనేక యాతనలను అనుభవిస్తున్నది. ఆమె సహచరుడు డీకేఎస్‌జడ్‌సీ సభ్యుడు కామ్రేడ్ కిరణ్ ఏడు పదులు దాటిన వృద్ధాప్యంలో ముంబాయిలోని తలోజా జైలులో అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ బెయిల్‌కైనా నోచుకోకుండా చెప్పనలవి కానీ యాతనలు భరిస్తున్నాడు. అంతర్జాతీయంగా చేపట్టిన *'రాజకీయ ఖైదీల విడుదల ప్రచార కేంపెయిన్'*లో వివిధ దేశాలలోని రాజకీయ ఖైదీల విడుదల డిమాండ్‌ను కూడ చేర్చి ప్రపంచ వ్యాపిత విప్లవకారుల విడుదలకై నినదిద్దాం.

**.వందేళ్ల రాజకీయ ఖైదీల సంఘీభావ దినం సందర్భంగా రాజకీయ ఖైదీలందరికి వారి విప్లవ పట్టుదలకు, సమరశీల పోరాటాలకు జేజేలు**

1923 లో మూడవ ఇంటర్నేషనల్ 18 మార్చ్‌ను రాజకీయ ఖైదీల సంఘీంభావ దినంగా ప్రకటించింది. అప్పటినుండి ప్రపంచవ్యాపితంగా 18 మార్చ్ రాజకీయ ఖైదీల సంఘీభావ దినంగా పాటించడం పరిపాటైంది. జైళ్లలోని విప్లవకారులు, కమ్యూనిస్టులు పోరాటాలకు ప్రతీకలుగా కేవలం పట్టుదల, ప్రతిఘటనలకు మాత్రమే పరిమితం కారు, వారు జైళ్లలో తమ ప్రాణాలనైనా ఫణంగా పెట్టి ఆ పోరాటాలను కొనసాగిస్తూ వారు జైళ్ళకు 'యుద్ధ కందకాలుగా వన్నె తెస్తారు.' అనేది ఒక చారిత్రిక సత్యం. గడచిన శతాబ్దంలో అసమాన త్యాగాలు ప్రదర్శించి, కోట్లాది విప్లవ ప్రజల, ఎర్రసైనికుల ప్రాణ త్యాగాలతో, ప్రపంచ కార్మిక వర్గం అనేక విజయాలు సాధించింది. నవంబర్ 8 రష్యా విప్లవం, 1 అక్టోబర్ చైనా విప్లవం, రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజాన్ని మట్టి గరిపించిన ఎర్ర సైనికులు, వీర వియత్నాం సహ 16 కు పైగా దేశాలలో ఎర్ర కేతనాన్ని ఎగురవేసిన కార్మికవర్గ విజయాలలో కటకటాల వెనుక మొక్కవోని ధైర్య సాహసాలతో శత్రు శిబిరాన్ని యుద్ధ క్షేత్రంగా మలచుకున్న, విప్లవ పాఠశాలగా తీర్చిదిద్దుకున్న విప్లవకారుల, కమ్యూనిస్టుల కృషి అద్వితీయమైనది. వారి త్యాగాలకు జేజేలు. వారి సాహసాలకు సలాం. లాల్‌సలాం. వారి ఆదర్శాలతో, వారి ఆశయాల సాధనకై తుదివరకు పోరాడుతూ 21వ శతాబ్దం కూడ విప్లవాలదేనని చాటుదాం.

---

**నిర్బంధాలు, నిషేధాలు విప్లవాన్ని ఆపలేవు. విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది.**
**దేశాలు స్వతంత్రాన్ని, జాతులు విముక్తిని, ప్రజలు విప్లవాన్ని కోరుతున్నారు.**

# విప్లవకారుల అరెస్టులు, లొంగుబాటు పథకాలు:

కేరళంలోని కన్నూర్‌లో పప్పిన్‌స్సెరిలో కామ్రేడ్ రాఘవేంద్రన్ (32)ను ఎన్‌ఐఏ వారు అరెస్టు చేసి కేరళం పోలీసుల కస్టడీకి ఇచ్చారు. ఆయనపైన అనేక తప్పుడు కేసులను మోపుతూ నిరంకుశ ఉపాను ప్రయోగించారు. ఆ తరువాత రెండు రోజులకు కేంద్ర కమిటీ సభ్యుడు పశ్చిమ కనుమల రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ బీ.జీ. కృష్ణమూర్తి (భగత్)తో పాటు కబనీ దళ కమాండర్ కామ్రేడ్ సావిత్రి (రజిత) ను అదే రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలోని సుల్తాన్ బతేరిలో అరెస్టు చేశారు. మరోవైపు ఝార్ఖండ్‌లోని కాంద్రా ఏరియాలోని సరాయికేల కర్సవాన్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కామ్రేడ్ ప్రశాంత్ బోస్ (కిషన్‌దా) తన జీవిత సహచరి కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ షీలా మరాండి (శోభాదీ)లను పోలీసులు అరెస్టు చేశారు. వీరి అరెస్టులను ఖండిస్తూ నవంబర్ 20 నాడు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. 19 నవంబర్ నాడు రాత్రి ఝార్ఖండ్‌లోని పశ్చిం సింగ్‌భూంలో లోతాపహాడ్-సోనువా స్టేషన్‌ల మధ్య హౌరా-ముంబాయి ప్రధాన రైల్వే లైన్‌పై పట్టాలను తొలగించి తమ నాయకుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు కలిగించకూడదనీ, వారికి తగిన వైద్య సౌకర్యం ఏర్పర్చాలనీ కోరుతూ నాలుగు రోజులు నిరసన దినాలుగా పాటించాలనీ పిలుపునిచ్చారు. ఆయన మీద మోపిన 100కు పైగా తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలనీ కోరారు. నవంబర్ 20 బంద్ ముఖ్యంగా ఝార్ఖండ్‌లోని గుమ్లా, లాతేహార్ జిల్లాలలో, రాంచీ జిల్లాలోని తమర్ బ్లాక్‌లో పెద్దెత్తున అమలైంది.

ఫిబ్రవరి 8 నుండి 25 వరకు ఝార్ఖండ్‌లోని లోహర్‌దగ్గా, పలాము, లాతేహార్ జిల్లాల పోలీసులు బుల్‌బుల్ అడవులలో *'ఆపరేషన్ డబుల్ బుల్'* పేరుతో స్పెషల్ ఏరియా కమిటీ మెంబర్ కామ్రేడ్ రవీంద్ర గంజూ ఏరివేత కెంపెయిన్‌ను చేపట్టి వందలాది పోలీసు, అర్ధసైనిక బలగాలు ముమ్మర గాలింపు చర్యలకు దిగినారు. ఆ గాలింపు చర్యల సందర్భంగా దాదాపు 10 సార్లు పోలీసులతో గెరిల్లాలకు ఎదురుకాల్పులు జరిగాయి. ఆ కాల్పులలో ఫిబ్రవరి 16నాడు బాల్‌గంజూ అనే కామ్రేడ్ అమరుడయ్యాడు. ఆ పది రోజుల ఏరివేత కెంపెయిన్‌లో డివిజనల్ కమిటీ మెంబర్ కామ్రేడ్ బల్రాం ఉరావ్ సహ 11 మంది కామ్రేడ్స్‌ను (దశరథ్ సింగ్ ఖేర్వార్, మర్కుస్ నగేషియా, శైలేశ్వర్ ఉరావ్, ముకేశ్ కోర్వా, వీరేన్ కోర్వా, శైలేంద్ర నగేషియా, సంజయ్ నగేషియా, షీలా ఖేర్వార్, బాలక్ గంజూ, సుదర్శన్ భుయియాన్‌లను) తమ అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు ప్రకటించారు. అనేక ఆయుధాలు, 1,700 తూటాలు, ఇతర విస్ఫోటక పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు.

గత 27 యేళ్లుగా విప్లవోద్యమంలో కొనసాగుతూ వివిధ స్థాయిలలో నాయకత్వం అందిస్తూ వచ్చిన ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు ఉమేశ్ యాదవ్ (విమల్ యాదవ్/ రాధేశ్యాం యాదవ్) 25 ఫిబ్రవరినాడు రాంచీ పోలీసుల ముందు లొంగిపోయాడు. ఈయన లొంగుబాటుతో కోయిల్‌శంఖ ప్రాంతంలో (పలాము, లాతేహార్, గఢ్వా, గుమ్లా, లోహర్‌దగ్గా, సిండేగా జిల్లాలు) విప్లవోద్యమానికి ఒక పెద్ద కుదుపులాంటిదని ప్రకటించి లొంగుబాటు పథకాలను ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. 1 మార్చి నాడు రాంచీ పోలీసుల ముందు సురేష్ సింగ్ ముండా లొంగిపోయాడు. ఈయన లొంగుబాటుతో కుంటి, చైబాసా, సరాయికేలా ఖార్సవాన్ జిల్లాలలో విప్లవోద్యయం పని అయిపోతుందనీ బిజేపీ ఆపరేషన్స్ అమోల్ వీ హొంకార్ ప్రకటించాడు. కానీ, విప్లవోద్యమంలోని బలహీనశక్తులు, తమ లోపాలను సరిదిద్దుకోలేని విచ్ఛిన్నకర శక్తులు తుదకు లొంగుబాటు మార్గం పట్టడం సహజమేననీ వీరి గురించి విప్లవ ప్రజలకు తెలియనిదేమీ కాదనీ, శత్రు ప్రచారం ప్రజలను కానీ, విప్లవ సంకల్పం కలిగిన కేడర్లను కానీ బలహీనపరచలేదనీ, ఉమేశ్‌లాంటి వాళ్లు లొంగిపోవడం కొత్తేమీ కాదని అక్కడి ఉద్యమ నాయకత్వం ప్రజలకు తేటతెల్లం చేసింది.

పశ్చిం బెంగాల్‌లోని నిఘా విభాగాలు బూటకపు స్వాతంత్ర్యదిన వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాపితంగా ఒక పథకం ప్రకారం తృణముల్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, మొబైల్ టవర్లపై, పోలీసు అర్ధ సైనిక బలగాల శిబిరాలపై మావోయిస్టులు దాడులకు పూనుకునే అవకాశం వుందంటూ అలర్ట్ చేశారు. మావోయిస్టులకు నిధులు సమకూరుస్తున్నావంటూ ఎన్‌ఐఏ పోలీసులు మహేశ్ అగర్వాల్ అనే వ్యాపారస్తున్ని సాల్ట్ లేక్ నుండి అరెస్టు చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించగా వారు తప్పుకున్నారు. ఇదే సందర్భంగా మనోజ్ తివారి అనే విప్లవ కార్యకర్తను అరెస్టు చేసినట్టుగా పోలీసులు ప్రకటించారు.

ఏఓబీలో జనవరి 7నాడు విశాఖపట్టణం జిల్లాలోని జీకే వీధి మండలం, సప్పర్ల జంక్షన్ వద్ద పెదబయలు ఏరియాకు చెందిన కామ్రేడ్ కొర్ర సింగ్రూను (సుందర్‌రావు, 52)ను సీలేరు పోలీసులు అరెస్టు చేశారు. ఆయన మీద అనేక తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు. నిజానికి ఆ కామ్రేడ్ తీవ్ర అనారోగ్యంతో తన స్వగ్రామంలోనే వుంటూ ప్రజల మధ్య, ప్రజల కోసం జీవిస్తున్నాడు. ఆయనను నేరస్థుడిగా ప్రచారం చేస్తూ పోలీసులు కట్టుకథలల్లుతున్నారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం నక్సలైట్ల లొంగుబాటు, పునరావాసం పథకంలో భాగంగా ఒక కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. అడవులలో గాలింపు చర్యలు చేపట్టే పోలీసులకు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న నక్సలైట్లలో నుండి సహకరించేవారికి నూతన విధానం ద్వార ఒక సంవత్సరకాలం పెరోల్ లభిస్తుందనీ తెలియజేస్తున్నారు. గాలింపు చర్యల సందర్భంగా వారు అత్యున్నత

నాయకత్వ కామ్రేడ్స్ గురించి సమాచారం ఇవ్వడం, తమ అంచనాల మేరకు వారి కదలికల గురించి తెలియజేయడం, పోలీసుల కళు్లు కప్పడానికి వారు అనుసరించే ప్లాన్‌లు, వారి ఆర్థిక వనరుల గురించి, ఆయుధాల సేకరణ గురించి తమ వద్దనున్న సమాచారాన్ని అందించి సహకరిస్తూ నిర్దిష్ట ఏరియాలో వారి నిర్మూలనలో తోడ్పడానికి పెరోల్ కాలాన్ని కోర్టులతో ప్రమేయం లేకుండా ప్రభుత్వమే ప్రసాదిస్తున్నట్టు రూపొందిస్తున్నారు. ఇలాంటి విధానం దేశంలోనే తొలిసారి మధ్యప్రదేశ్‌లో ప్రవేశపెడుతున్నట్టు చెపుతున్నారు. ఈ నూతన విధానంలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసు అధికారుల కమిటీలే లొంగుబాటుకు అర్హులా, కాదా అనే విషయాన్ని కూడ పరిశీలిస్తాయని చెపుతున్నారు. లొంగిపోయిన వారికి రూ. 5 లక్షలు లేదా వారిపై ప్రకటితమై వున్న రివార్డును అందిస్తామంటున్నారు. వారి జీవిక కోసం నెలకు రూ. 6,000 మూడేళ్ల వరకు అందిస్తామనీ పెళ్లి కాని వారి విషయంలో ప్రత్యేకించి రూ. 25 వేలు సమకూరుస్తామనీ తెలుపుతున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ఆరోగ్య బీమా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా ప్రకారం ఇళ్లు, ఆహార భద్రతా పథకంలో భాగంగా రేషన్ లభించేలా కొత్త విధానాన్ని మెరుగుపరుస్తున్నట్టు ప్రకటించారు. దీనితో పోలీసులలోని ఒక సెక్షన్ నూతన విధానం యువతను పెద్దెత్తున నక్సలైట్ల వైపు నెడుతుందనీ, అందులో చేరి వెనక్కి వస్తే అనేక రకాల ప్రభుత్వ రాయితీలు లభిస్తాయనే ఆశలు కల్పిస్తుందనీ విమర్శిస్తున్నారు. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ, సుక్మా జిల్లాలలో అమలవుతున్న *లోన్ వరట్* (ఇంటికి రండి), *పూనా నర్కుం* లొంగుబాటు కెంపెయిన్‌లు అనేకమందిని బలవంతంగా లొంగదీసుకుంటూ పొందే లాంటి యువతులపై అత్యాచారాలకు పాల్పడుతూ లాకప్‌లోనే హతమారుస్తున్న కేసులు వెలుగుచూస్తున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ వాటి గురించి అధికారులు ఎడతెగని ప్రచారాన్ని కొనసాగిస్తు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరుస్తూ దౌర్జన్యంగా యువతపై తమ పథకాలను ప్రయోగిస్తున్నారు.

ఒకవైపు లొంగుబాటు పథకాలకు మెరుగులు దిద్దుతూ మరోవైపు అనేక బూటకపు లొంగుబాట్లను ప్రకటించడం గత ఇరువై ఏళ్లుగా చూస్తున్నదే. ఇటీవల 3 ఫిబ్రవరి నాడు ఛత్తీస్‌గఢ్ పోలీసులు తెలంగాణ పోలీసులతో గొంతు కలిపి 'మడ్కం హిడ్మా లొంగుబాటు' అనే ఒక సంచలనాత్మక వార్తను ప్రచారం చేశారు. మావోయిస్టు విప్లవకారుల గురించి అందులో సుదీర్ఘకాలంగా ప్రజల మధ్య వుంటూ అత్యంత అంకితభావంతో విప్లవోద్యమంలో కొనసాగుతున్న నాయకత్వ కామ్రేడ్స్ గురించి చిలువలు పలువలల్లుతూ పుకార్లను (బూటకపు ప్రచారాన్ని) వ్యాప్తి చేయడంలో ఉభయ తెలుగు రాష్ట్రాల పోలీసులు మహా దిట్టలు. ఈ విషయం తెలిసిన వారంతా గెరిల్లా బటాలియన్ కమాండర్ కామ్రేడ్ హిడ్మా లొంగుబాటు పోలీసుల ప్రచారమే అయి వుంటుందనీ భావించారు. ప్రత్యేకించి తమ వృత్తి ధర్మంగా వాస్తవాలను వెలికితీసి ప్రజలకు తప్పనిసరిగా అందించాలన్న సోయి లేని మీడియా శక్తులు తానా అంటే తందానా అన్న చందంగా ఆ వార్తను విడుదల చేశారు. చివరకు దండకారణ్య స్పెషల్ జోన్ అధికార ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ వాస్తవాలను ప్రజలకు వివరించి పోలీసులలో నెలకొన్న హీన సంస్కృతి మానసికతను బట్టబయలు చేశాడు. మడ్కం హిడ్మా అనే ఒక గ్రామ యువకున్ని లొంగదీసుకున్న పోలీసులు ఆడిన నాటకాన్ని ఆయన ప్రజల ముందుంచాడు. వాస్తవానికి నిరుడు జీరగూడ మాటుదాడి (ఏప్రిల్ 4) వెన్వెంటనే సీఆర్పీఎఫ్ డీజీ యేదాదిలోగా హిడ్మా శవమో, లొంగుబాటో తప్పదని చేసిన సవాలు నేపథ్యంలో ఈ వార్తను చూడాల్సి వుంటుందని గెరిల్లాలు కోరుతున్నారు.

పోలీసులు తమ ఐదేళ్ల వ్యవధితో కూడిన ఆపరేషన్ సమాధాన్ దాడి గడువు ముగియ వస్తుండడం, తాము ఒక దాని వెనుక మరో ప్రహార్ సైనిక దాడులకు రూపకల్పన చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోవడమే కాకుండా తమ బలగాలలో పెద్దఎత్తున ఏయేటికాయేడు తమ విధుల పట్ల పెరుగుతున్న విరక్తి, మానసిక వత్తిళ్లతో ఎదురవుతున్న దుష్పరిణామాల నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు అనేక రకాల హీనమైన కొత్త విధానాలు, నైతిక, సామాజిక విలువలను మంట కలిపే వినాశకర పథకాలకు రూపకల్పన చేస్తున్నారు.కానీ, ఇవన్నీ వాటికన్నా వేగంగా, తీవ్రంగా చోటుచేసుకున్న సామాజిక సంక్షోభ పరిణామాల ఆ వార్తను విడుదల చేశారు. చివరకు దండకారణ్య స్పెషల్ జోన్ అధికార ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ వాస్తవాలను ప్రజలకు వివరించి పోలీసులలో నెలకొన్న హీన సంస్కృతి మానసికతను బట్టబయలు చేశాడు. మడ్కం హిడ్మా అనే ఒక గ్రామ యువకున్ని లొంగదీసుకున్న పోలీసులు ఆడిన నాటకాన్ని ఆయన ప్రజల ముందుంచాడు.

పోలీసులు తమ ఐదేళ్ల వ్యవధితో కూడిన ఆపరేషన్ సమాధాన్ దాడి గడువు ముగియ వస్తుండడం, తాము ఒక దాని వెనుక మరో ప్రహార్ సైనిక దాడులకు రూపకల్పన చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోవడమే కాకుండా తమ బలగాలలో పెద్దఎత్తున ఏయేటికాయేడు తమ విధుల పట్ల పెరుగుతున్న విరక్తి, మానసిక వత్తిళ్లతో ఎదురవుతున్న దుష్పరిణామాల నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు అనేక రకాల హీనమైన కొత్త విధానాలు, నైతిక, సామాజిక విలువలను మంట కలిపే వినాశకర పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. కానీ, ఇవన్నీ వాటికన్నా వేగంగా, తీవ్రంగా చోటుచేసుకున్న సామాజిక సంక్షోభ పరిణామాల ముందు విప్లవోద్యమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టలేకపోతున్నాయనీ గుర్తించడం వారి వల్ల కాని పని. వారు ఎన్ని రకాల కసరత్తులు చేసినా, కొన్ని సందర్భాలలో వుద్యమం తీవ్ర నష్టాలను చవి చూడవలసి వచ్చినప్పటికీ తిరిగి అనతికాలంలోనే వాటి నుండి బయటపడి ప్రజలను మరింత సమరశీలంగా విప్లవోన్ముఖులను చేస్తుందనీ చరిత్ర తెలుపుతోంది.

❍

# పరస్పర కాల్పులతో పోలీసుల మరణాలు , ఆత్మహత్యలు

దాదాపు గత 20 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలలో యేటా పదుల సంఖ్యలో పోలీసుల పరస్పర హత్యలు, ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్న విషయం జగమెరిగినదే. ఉద్యమ ప్రాంతాలలో విధులు నిర్వర్తించే అన్ని రకాల పోలీసు, అర్ధసైనిక బలగాలలో తీవ్రమైన ఆందోళన (పానిక్) నెలకొని వుంటుందనీ వారికి చికిత్స జరిపే పోలీసు వైద్యులే పదే పదే తెలుపుతుంటారు. వారు ఎదుర్కొనే మానసిక వత్తిళ్ల గురించి గత సంవత్సరం ఏప్రిల్ 3నాడు జీరగూడ దాడి సందర్భంగా గెరిల్లాలకు చిక్కిన కోబ్రా కమాండో రాకేశ్వర్ మన్హస్ వివరిస్తూ తన వేదనను వెలిబుచ్చాడు. ఆ భరించరాని మానసిక వేదన వెనుక దాగిన బడబాగ్నులు వివిధరూపాలలో బయటపడుతున్నాయనడానికి పరస్పర హత్యలు, ఆత్మహత్యలన్నీ ఈ దోపిడీ వ్యవస్థ సంకేతాలని అర్థం చేసుకోవాలి.

చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని బుర్కపాల్ క్యాంపులో కోబ్రా ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న నగాలాండ్‌కు చెందిన వాలంగ్ డిసెంబర్ 31 రాత్రి ఉరి పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడినాడు. డిసెంబర్ 28నాడు రాష్ట్ర పోలీసు సమన్వయ కమిటీ సమావేశం జరిపి రానున్న మూడు మాసాలలో మావోయిస్టు వ్యతిరేక గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని నిర్ణయం జరిగిన మూడో రోజే ఈ అధికారి ఆత్మహత్య గమనార్హం.

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సీఆర్పీఎఫ్ క్యాంపులో 30వ బటాలియన్‌కు చెందిన పోలీసు జవాన్ల మధ్య పరస్పర కాల్పులు జరిగాయి. సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్ చంద్రకు మెస్ ఇన్‌చార్జీ స్టీఫెన్‌కు మధ్య జరిగిన వాగ్వివాదం కాల్పులకు దారి తీసి తుదకు ఇద్దరి మరణానికి దారి తీసింది. నిజానికి అధికారులకు ఉద్యోగులకు మధ్య నలిగే దీర్ఘకాల సమస్యలే కారణం. స్టీఫెన్ తన ఏకే 47తో ఉమేశ్ చంద్రపై కాల్పులు జరిపి తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మల్కన్‌గిరి జిల్లా కలిమెల బ్లాక్‌లోని పొటేరు క్యాంపులో పోలీసు జవాన్ దుర్యోధన్ మాజీ తన సర్వీస్ రివాల్వర్‌తో ఆత్మహత్యకు పాల్పడినాడు.

2021 నవంబర్‌లో సుక్మా జిల్లా లింగంపెల్లి క్యాంపు పోలీసులు అర్ధరాత్రి 3 గంటలకు లేచి అడవుల గాలింపు చర్యలకు బయలుదేరుతుండగా ఒక పోలీసు జవాన్ తన ఆధునిక ఆయుధం ఏకే 47తో తోటి జవాన్లపై కాల్పులు జరుపగా నలుగురు జవాన్లు అక్కడే మృతి చెందగా మరో ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు.

### సమ్మెకు దిగిన పోలీసు కుటుంబాలు

గత నాలుగు దశాబ్దాలకు పైగా మన దేశంలోని అడవులు ముఖ్యంగా దండకారణ్యం, ఝార్ఖండ్, తెలంగాణ, ఒడిశా, మన్యం ప్రాంతాలు మావోయిస్టు విప్లవ ప్రజా పోరాటాలకు నిలయాలుగా మారాయి. ఆ ప్రజా పోరాటాలను అణచడానికి వేల సంఖ్యలో ఖాకీలను మొహరిస్తున్నారు. వారిలో క్రమంగా స్థానిక శక్తులే ప్రాబల్యం సంతరించుకుంటున్నాయి. నిజానికి ఇది దోపిడీ పాలక వర్గాల విభజించు పాలించు లేద ఎవరి కంట్లో వారి వేలు గుచ్చే దుర్నీతిలో భాగంగానే జరుగుతున్నది. కానీ, ఆ ప్రాంతాలలోని పోలీసుల కుటుంబాలపై వివిధ రూపాలలో విప్లవ పోరాటాల ప్రభావం ఎంతగానో వుంటుందనీ ఇటీవల బీజాపుర్‌లో సమ్మెకు దిగిన పోలీసు కుటుంబాలు పోరు సంకల్పమే వెల్లడి చేస్తున్నది. దండకారణ్యంలోని బీజాపుర్ జిల్లా (పశ్చిం బస్తర్) వివిధ రకాల ప్రజా పోరాటాలకు కేంద్రంగా నిలుస్తోంది. ఇటీవలి కాలాన్నే తీసుకున్నప్పటికీ పిట్టోడుమెట్ట (2019) తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజలు కదలడం నుండి డీబీటీకి వ్యతిరేకంగా తునికాకు కోత కూలీ నగదు చెల్లింపు, విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా కదలడం, జైలు పాలైన వారి విడుదలకు పోరాడడం, బైలాదిల్లా కొండలలోని 11 బీ డిపాజిట్‌ను ఎస్సార్ తదితర దళారీ పెట్టుబడిదారులకు తవ్వకాలకు ఇవ్వడం, పొంబాడ్‌లో కొత్త పోలీసు క్యాంపు వ్యతిరేక పోరాటం, ఎడ్సమెట్టలో జరిగిన హత్యాకాండ దోషులను అగర్వాల్ కమిషన్ తీర్పుననుసరించి శిక్షించడం, బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వడం, మాకు మీ రోడ్లు, బ్రిడ్జీలు వద్దే వద్దు అనడం సహా ఈనాటి సహాయక పోలీసు కుటుంబాల సమ్మెల వరకు ఎన్నైనా ప్రజా పోరాటాలను ఉదాహరణలు చెప్పుకోవచ్చు. ఈ పోరాటాల వెనుక శ్వేత బీభత్స సల్వాజుడుంకు వ్యతిరేకంగా ప్రజలు అన్ని విధాల తెగించి దానిని ఓడించిన చైతన్యం వారిని అనేక విధాల పోరాటోన్ముఖులను చేస్తుందనడం తప్పుకాదు.

బీజాపుర్ జిల్లాలోని సహాయక పోలీసులకు (వీరంతా సల్వాజుడుం కాలంలో ఎస్‌పీఓలుగా జన్మనెత్తినవారే!) ప్రమోషన్లు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు పలు ఇతర డిమాండ్లతో 10 పోలీస్ స్టేషన్లకు చెందిన దాదాపు 1,000కి పైగా సహాయక పోలీసుల కుటుంబ సభ్యులు 2021 డిసెంబర్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాయపుర్‌లో ధర్నా కొనసాగించారు. తమ జీవిత భాగస్వాములతో అన్ని రకాల చాకిరీ చేయించుకోవడమే కాకుండా, గెరిల్లాలతో యుద్ధంలో తమ వారినే ముందు పెడుతారనీ, వేతనం మాత్రం వారికి ఇచ్చే దాంట్లో సగమైనా ఇవ్వడం లేదని వారు తెలిపారు. ఒక అర్ధసైనికుడికి నెలసరి వేతనం రూ. 30వేల వరకు లభిస్తే సహాయక పోలీసుకు రూ. 16వేలు దాటడం లేదని చెప్పారు. యుద్ధ చర్యలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు దాదాపు రూ. 75 లక్షల వరకు ప్రభుత్వం నుండి అందుతుండగా, సహాయక పోలీసులకు అందులో సగమైనా ముట్టడం లేదనీ, మరణాలలో వీరి సంఖ్యే అధికమనీ మహిళలు వాపోయారు.

ఇందులో రోజుకు రూ. 300 కూలీ రూపంలో డబ్బులు దొరికే గోపనీయ సైనికులు, హోం గార్డుల కుటుంబాలు కూడ పాలుపంచుకున్నాయి. వారిపై రాయపుర్‌లో లాఠీచార్జీ చేయడంతో బీజాపుర్‌లోని సహాయక పోలీసులంతా మనస్థాపానికి లోనై వెంటనే తమ తుపాకులను సమీపంలోని 21 పోలీసు స్టేషన్‌లలో అప్పగించి ధర్నా ప్రారంభించారు. (ఆ సమయంలో కొందరు తమ తుపాకులతో అడవులలోకి వెళ్లడానికి కూడ సాహసిక ప్రయత్నం చేశారు). దానితో ఖంగు తిన్న అధికారులు తక్షణం జోక్యం చేసుకొని నెల రోజులలో సమస్యలను పరిష్కరిస్తామని వారి ధర్నాను విరమింపచేశారు. కానీ నెల దాటినప్పటికీ అధికారుల హామీ అమలుకాకపోవడంతో తిరిగి వారి కుటుంబాలు రోడెక్కాయి. పోలీసుల సమ్మె అంటేనే అది ఉన్నత అధికార వర్గాల గుండెల్లో పరుగులెత్తిస్తుండడంతో వారు పోలీసుల కుటుంబ సభ్యులను భైరంగఢ్ రోడ్డుపైనే నిలిపివేశారు. వారి రాయపుర్ ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. కానీ, వారు అక్కడే రోడ్డుపై కూచోవడంతో జిత్తులమారి జిల్లా ఎస్‌పీ కంలోచన్ కశ్యప్ వెంటనే ప్రత్యక్షమై కొరోనా మూడవ వెల్లువ మధ్య రాయపుర్ వెళ్లడం ప్రాణాపాయం అని హితబోధ చేసి సహాయక పోలీసుల డిమాండ్లన్నీ ప్రభుత్వం ఒప్పుకుందని తెలిపాడు. బీజాపుర్, సుక్మా, దంతెవాడ, నారాయణ్‌పుర్ సహ దేశంలో ఎక్కడ ప్రజలు తమ జీవన్మరణ సమస్యలపై కదలినా కొరోనా పేరుతో అడ్డుకోవడం కొత్త ఎత్తుగడగా మారిందనీ వారంతా సెలవిచ్చి డిమాండ్లను వెంటనే అమలు పర్చాలనీ అల్టిమేటం ఇచ్చి తమ తమ ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ ధర్నాలో మిర్తూర్ స్టేషన్‌లో సహాయక పోలీసుగా పనిచేస్తున్న సుఖ్‌రాం మాడ్వీ కూడ పాల్గొన్నాడు. ఆయన 2007లో ఒకసారి, 2018లో మరోసారి గెరిల్లాల యుద్ధ చర్యలలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనకు 2007లో రూ. 5 వేలు చికిత్సకు ఇచ్చి వాటిని తిరిగి వసూలు చేశారనీ తనకు రావలసిని డబ్బులు ఇతరులు కాజేశారనీ, పోలీసు అధికారులు తన పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారనీ మీడియాకు చెప్పుకొని పోలీసు శాఖలోని అవినీతిని బయటపెట్టాడు. ఇలాంటి కేసులు అనేకం అని అక్కడికి చేరిన కుటుంబీకులు మాట్లాడారు. జిల్లాలో చెలరేగుతున్న ప్రజాపోరాట జ్వాలలతో జ్వలిస్తున్న వారిలో భాగమైన ఆ కుటుంబాలు తమ డిమాండ్ల సాధనకు మళ్లీ మళ్లీ తప్పక పూనుకుంటారనీ, మొత్తం బస్తర్ డివిజన్‌లోని 4వేల మంది సహాయక పోలీసులు ధర్నాకు సిద్ధమవుతారనీ ఆశిద్దాం. ❍

**(36వ పేజీ తరువాయి.....)**

మరోవైపూ ఖాకీలు వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నారు.

అడవులలో విప్లవోద్యమం పెంపొందక ముందు ప్రతీ రాజకీయ నాయకుడు ప్రజలను మభ్య పెట్టి నగరాలకు, రాజధానులకు నడిపించి వారిని నిలువు దోపిడీ చేసినవారే. అలాంటి విధానాలకు కాలం చెల్లిపోయిందనీ ఆదివాసీ ప్రజా ఉద్యమాలు చాటుతున్నావి. మరీ ముఖ్యంగా గత కొద్ది మాసాలుగా వందలు, వేల సంఖ్యలో ఆదివాసులు ఎక్కడ సమస్యను ఎదుర్కొంటుంటే అక్కడే నెలల తరబడిగా రిలే ధర్నాలు కొనసాగిస్తున్నారు. తెలంగాణలోని అనేక జిల్లాలలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పోరాటాలు కొనసాగుతున్నవి. అటవీశాఖ వారి దౌర్జన్యాలను అడ్డుకుంటూ వారికి బుద్ధి చెపుతున్నారు. బస్తర్ డివిజన్‌లోని సిలింగేర్, నాహెూడ్, సింగారం, ఏంపురం, పూస్‌నార్, గొంపాడు, సార్కెన్‌గూడ, ఎడ్స్‌మెట్ట, కడియనార్, బోదిలీ, తాకిలోడ్, వెచ్చఘాట్‌లలో ప్రజా ఉద్యమాలు ప్రజ్వరిల్లుతున్నాయి. గడ్‌చిరోలీలో సుర్జాగఢ్ మైనింగ్ వ్యతిరేక పోరాటం అక్కడి పనులను నిరంతరం అడ్డుకుంటున్నది. ఇలా ప్రతిచోట ప్రజలు ప్రభుత్వ విధానాలకు, పోలీసుల దౌర్జన్యాలకు, అటవీ శాఖ అధికారుల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఆ మార్గాన్నే ఉభయ తెలుగు రాష్ట్రాలలోని మూలవాసులు (గుత్తికోయలు) పోరాడుతారనీ, తమ పైకి దాడులకు వచ్చే అధికారులను గట్టిగా శిక్షించి బుద్ధి చెపుతారనీ తమ భూములు, ఇళ్లను కాపాడుకుంటారనీ క్రాంతి విశ్వసిస్తున్నది. ❍




సూర్జాగడ్ గనులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలు

(52వ పేజీ తరువాయి.....)

పాటలకి రమేష్ డప్పు దరువులు చేస్తూ, 'జజ్జనకరి జనారే' అని డప్పు డాన్సులు చేస్తూ పల్లెల్లో, పట్టణాల్లో విప్లవ స్ఫూర్తిని నింపుతూ ప్రజలని పోరాటాల వైపు నడిపారు. అమరుడు కామ్రేడ్ అక్కిరాజు హరగోపాల్ గుంటూరు జిల్లా ఉద్యమంలో శీనన్నగా వుంటూ జననాట్యమండలి బృందానికి అన్ని విధాలుగా అండదండలిస్తూ దాని అభివృద్ధికి కృషి చేశాడు. అలా ఈ గుంటూరు జిల్లా జననాట్యమండలి బృందం త్వరలోనే దక్షిణ కోస్తా రీజనల్ బృందంగా ఎదిగి దక్షిణ కోస్తా జిల్లాలో, తరువాత రాష్ట్రం అంతటా విప్లవ ప్రభంజనం వీచేలా ఆ బృందం సాంస్కృతికంగా వికసించడానికి, మూడు పువ్వులు, ఆరుకాయలుగా అభివృద్ధి చెందడానికి వీరందరి సమిష్టి కృషి, విప్లవ దీక్ష దోహదం చేశాయి.

కామ్రేడ్ సూర్యంగారు, రాజన్న, శీనన్నల గైడెన్స్‌లో ఈ బృందం క్రమ శిక్షణాయుతంగా వుంటూ, ఎదురైన సమస్యల్ని రాజకీయంగా అర్థం చేసుకుంటూ, అన్యవర్గధోరణులకి వ్యతిరేకంగా పోరాడుతూ సమిష్టి చైతన్యంతో పనిచేసింది. కామ్రేడ్ రమేష్ వారందరి నుండి నేర్చుకుంటూ, వారికి అన్ని విధాలుగా సహకరిస్తూ, నేర్పుతూ ఆ బృందంలో తన వంతుగా ముఖ్యమైన భూమికని నిర్వహించాడు.

దక్షిణ కోస్తా రీజనల్ జననాట్యమండలి బృందం గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో కార్యక్రమాలు ఇచ్చేది. దివాకర్, కుమారిల ఆట, పాటలకి రమేష్ డప్పు దరువుల్ని అద్భుతంగా జోడించి ఆ ముగ్గురు గ్రామ గ్రామాన విప్లవ కుసుమాలని పూయించారు. 'నక్సల్బరి బిడ్డలు' ఒగ్గుకథలో రమేష్ హాస్యగాడిగా తన హావభావాలతో ఎంతో హాస్యాన్ని ఒలికిస్తూ ప్రభుత్వ బూటకపు పథకాల్ని, రెండు నాలుకల ధోరణిని ఎండగట్టేవాడు. గద్దర్, వంగపండు, సంజీవ్, పద్మలతో కలిసి ఈ బృందం, మరి కొందరు కళాకారుల్ని కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. 'రగల్‌జెండా' బ్యాలే ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. రగల్‌జెండా బ్యాలేలో, ఒగ్గుకథల్లో, ప్రదర్శనల్లో అంతటా ప్రోగ్రాం మొదలైన నుండి చివరి వరకు జీవనాడిలా రమేష్ డప్పు దరువులతో ఆ ప్రోగ్రాంలో అంతటా తానై మిళితమయిపోయేవాడు. రగల్‌జెండా బ్యాలేకి తెర వెనుక వుండి పాటలు పాడుతూ, చేతితో దరువేస్తూ, కాలికి మువ్వలు కట్టి మోగిస్తూ తన్మయత్వంతో బ్యాలేకి ప్రాణంపోసేవాడు.

తొలి నాళ్ళ నుండి జననాట్యమండలి ఎన్నో శిక్షణా శిబిరాలని నిర్వహించేది. ఈ బృందం ద.కో.రీజియన్‌లోని జిల్లాల్లో గ్రామాలు తిరిగి వందల మంది కళాకారులకి శిక్షణ ఇచ్చింది. విశ్వ విద్యాలయాల్లో, కాలేజీల్లో, హాస్టళ్ళలో విద్యార్థులకి శిక్షణ ఇచ్చింది. ఈ శిక్షణా తరగతుల్లో రమేష్ డప్పు పాఠాలు చెపుతూ దానిలోని మెళుకువలను ఎంతో ఓపికగా నేర్పేవాడు. గ్రామాల్లోని డప్పు వాయిద్యకారులతో ఎంతో ప్రేమగా వుంటూ వారి నుండి ఎన్నో మెళుకువల్ని నేర్చుకున్నాడు. డప్పుని తయారు చేయటం నుండి నైపుణ్యంగా వాయించటం వరకు ఎంతో శ్రద్ధతో, పట్టుదలతో కృషి చేశాడు. అంతే కాదు, డప్పు వాయించడం గురించి నోట్స్ తయారు చేసి డప్పు శాస్త్రాన్ని రాసి దాని శాస్త్రీయతని చాటాడు. ''డప్పు శాస్త్రాన్ని లిఖించిన ఆది జాంబవంతుడివి'' అని కే.ఎన్.పీ.ఎస్. కార్యకర్త బి.విల్సన్ గారు అన్నట్లు ఆ రంగంలో విశేషమైన కృషి చేసి సమున్నతంగా నిలిచాడు.

జననాట్యమండలిలో పని చేస్తున్న క్రమంలో ఎన్నోసార్లు శత్రు నిర్బంధాల్ని చవిచూశాడు. అరెస్టులయ్యి, లాఠీదెబ్బలు తిన్నాడు. 1984లో ఖమ్మంలో ప్రదర్శన కోసం వెళ్ళినప్పుడు పోలీసులు పట్టుకుని తీవ్ర చిత్రహింసలు పెట్టి చనిపోయే పరిస్థితిలో విడిచి పెట్టారు. డప్పు కొట్టనీయకూడదని చేతి వేళ్ళపై బాగా కొట్టారు. కోలుకున్నాక రాజ్య నిర్బంధాన్ని పరిహసిస్తూ చివరి వరకు ఆ నెప్పిని భరిస్తూనే ఎంతో పట్టుదలతో డప్పు వాయించాడు.

పార్టీ ఆధ్వర్యంలో నడిచే వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర, అఖిల భారత మహాసభలలో జననాట్యమండలి ఇచ్చిన ప్రదర్శనలలో కామ్రేడ్ రమేష్ పాల్గొని వాటిని విజయవంతం చేసేవాడు. 1985 జూలై 17వ తేదీన ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో కారంచేడు గ్రామంలో పీడక కుల దురహంకారులు పీడితులైన దళిత ప్రజలపై దాడి చేసి, హత్యలు చేసి మారణహోమాన్ని సృష్టించారు. దానిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా జననాట్యమండలి బృందం ఆ ప్రాంతంలో 3 నెలల పాటు ప్రజల మధ్య వుండి ప్రచార, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి ధైర్యాన్ని ఇస్తూ అండగా నిలిచింది. సహజంగానే ప్రేమాస్పదుడైన కామ్రేడ్ రమేష్ ఆ ప్రజలల్లో అల్లుకుపోయారు. కారంచేడులో జరిగిన దాడి, దాన్ని ప్రతిఘటిస్తూ జరిగిన కరుడుగట్టిన భూస్వామి చెంచు రామయ్య హత్య నేపథ్యంలో కారంచేడు ఒగ్గుకథని రూపొందించారు. ఈ ఒగ్గుకథ రచనలో దివాకర్, యువకలతో పాటు రమేష్ కూడా ముఖ్య పాత్ర నిర్వహించాడు. కారంచేడు ఒగ్గుకథ ప్రజలల్లో ప్రదర్శించినప్పుడు ప్రజలు ఎంతో ఉత్తేజితులైనారు.

1985లో ఎన్.టీ.ఆర్. ప్రభుత్వం 'ఆటా, మాటా, పాటా బంద్' చేస్తూ బహిరంగ కార్యకలాపాలపై అప్రకటిత నిషేధం అమలు చేసింది. దక్షిణ కోస్తా జననాట్యమండలి బృందం 1985 నుండి 1990 ఫిబ్రవరి వరకు నిర్బంధకాలంలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు రాయలసీమలోని 4జిల్లాలు తిరిగి ప్రజల మధ్య వుంటూ ప్రజా కళారూపాలను అధ్యయనం చేశారు. కొంత మంది కళాకారులకి తర్ఫీదు ఇచ్చి విప్లవానికి సహకరించేలా తీర్చిదిద్దారు. స్థానిక కళారూపాలను నేర్చుకుని, వాటిని విప్లవీకరించారు. ఈ పనిలో దివాకర్, కుమారిలతో కలిసి రమేష్ ఎంతో కృషి చేశాడు. ముఖ్యంగా రమేష్ గ్రామాలలోని డప్పు కళాకారులని జమచేసి డప్పు బృందాలను తయారు చేశాడు. ఈ కాలంలో కొత్తగా రూపొందించిన కళారూపాలను, డప్పు బృందాల విన్యాసాలను 1990లో హైదరాబాద్‌లో, వరంగల్‌లో జరిగిన రైతు కూలి మహాసభల్లోనూ ప్రదర్శించారు. దాదాపు 150 మంది కళాకారులతో

ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని అబ్బుర పరిచాయి.

1987లో రహస్య జీవితంలో వుండగానే జననాట్యమండలి కళాకారులు కలిసి కొన్ని కళారూపాలను వీడియో ప్రోగ్రాంలుగా రికార్డు చేశారు. 'నక్సల్బరిబిడ్డలు' 'రైతుకూలి పోరాటం' ఒగ్గుకథలు అప్పుడు కొత్తగా వచ్చిన పాటలు వీడియో రికార్డింగ్ చేశారు. కొన్ని పాటలు ఆడియో రికార్డింగ్ చేశారు. నిర్బంధంలో సైతం ప్రజల చెంత చేరడానికి ఆడియో, వీడియోలని ఉపయోగించుకోవాలని పార్టీ ఇచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేయటం కోసం కామ్రేడ్ రమేష్ ఈ సాంకేతిక పరమైన విషయాలను నేర్చుకోడానికి ఎంతో కృషి చేశాడు. సినీ కళాకారుల సహకారంతో రికార్డింగ్ సిస్టమ్‌ను అర్థం చేసుకుని, మన కార్యక్రమాల్ని మెరుగ్గా, జనరంజకంగా తయారు చేయడానికి కృషి చేసేవాడు. నిరంతరం తపన చెందేవాడు.



1990లో రాష్ట్రంలో కొద్ది కాలం పాటు ప్రజా సంఘాల కార్యక్రమాలకు కలిగిన వెసులు బాటును జననాట్యమండలి విప్లవోద్యమ ప్రచారానికి విస్తృతంగా వినియోగించుకుంది. అంత వరకు రహస్య జీవితంలో వున్న జననాట్యమండలి కళాకారులందరూ బయటికి వచ్చి బహిరంగ ప్రదర్శనలు ఇచ్చారు. పార్టీ మార్గదర్శకత్వంలో వివిధ ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహించి, ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు అన్నింటిలో కామ్రేడ్ రమేష్ భాగమై ప్రదర్శనలను విజయవంతం చేయడానికి కృషి చేశాడు. విస్తరిస్తున్న ఉద్యమంతో పాటుగా జననాట్యమండలి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ మొదలైన రాష్ట్రాలకు వెళ్ళి ప్రదర్శనలు ఇవ్వటమే కాక, సాంస్కృతిక కృషిని సలిపింది. ఈ కార్యక్రమాలన్నింటిలో కామ్రేడ్ రమేష్ క్రియాశీలకమైన పాత్ర నిర్వహించాడు.

1990ల చివర మళ్ళీ నిర్బంధం మొదలైంది. అయినాగాని జననాట్యమండలి వివిధ పద్ధతుల్లో ప్రజలని అంటిపెట్టుకుని వుంది. ఆంధ్రరాష్ట్ర కమిటీ 1995లో రూపొందించిన సాంస్కృతిక పరస్పెక్టివ్ వెలుగులో జననాట్యమండలి సాయుధ దళాలలో భాగమయ్యింది. కామ్రేడ్ రమేష్ సాయుధ జననాట్యమండలి కళాకారులకి శిక్షణ కొనసాగిస్తూ, మైదాన ప్రాంతాల్లో వున్న అవకాశాలను కూడా వినియోగించుకుని కృషి చేశాడు. ఆడియో క్యాసెట్లు తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలకు అందించేందుకు చేసిన కృషిలో భాగమైయ్యాడు. 1994 ఎన్నికల బూటకత్వాన్ని బయట పెడుతూ వచ్చిన ఒగ్గుకథలు, పాటల ఆడియోలు తయారీలో, ఎన్నికలపై తయారు చేసిన వీడియో తయారీలో భాగం అయ్యాడు.

1999లో చంద్రబాబు బూటకపు పథకాలని ఎండగడుతూ వీడియో నాటకం తయారు చేయాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని నెరవేర్చడానికి ఎంతో కృషి చేశాడు. అంత వరకూ కెమెరా పట్టుకున్న అనుభవం లేకపోయినా, కెమెరాని ఎలా ఉపయోగించాలో నేర్చుకుంటూ ఆ నాటకాన్ని వీడియోగా చిత్రికరించడానికి దివాకర్‌తో కలిసి ఎంతో తపనతో పని చేశాడు.

1997 ఆగస్టులో, ఆనాటికి ఒక డివిజన్‌గా వుండి నేడు ఏ.ఓ.బీ. స్పెషల్ జోన్‌లో భాగంగా వున్న ఈస్ట్ ప్రాంతంలో సాయుధ జననాట్యమండలి బాధ్యునిగా కామ్రేడ్ రమేష్ కిరణ్ పేరుతో బాధ్యతలు చేపట్టాడు. ఏ.ఓ.బీ. ఏర్పాటు తరువాత జననాట్యమండలి 4 డివిజన్ దళాలుగా అభివృద్ధి చెందింది. డివిజనల్ కమిటీ సభ్యుని హోదాలో జననాట్యమండలి బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చాడు. పార్టీ స్పెషల్ జోనల్ సాంస్కృతిక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి దాని కార్యదర్శి బాధ్యతను కామ్రేడ్ రమేష్‌కి ఇచ్చింది. కామ్రేడ్ రమేష్ 1997 నుండి 2004 వరకు ఆ జోన్‌లో ఎంతో కృషి చేసాడు. ఈస్ట్ డివిజన్‌లో కువీ భాష నేర్చుకోడానికి కృషి చేస్తూ అక్కడి స్థానిక కళారూపాలని అధ్యయనం చేశాడు. కువీ భాషలో పాటలు రాశాడు, పాడాడు. జోన్ అంతా తిరిగి జననాట్యమండలి తర్ఫీదుని యిస్తూ తెలుగు, కువ్వి, కోయ భాషల్లో పాటలు, కళారూపాల తయారీల్లో భాగమై నాయకత్వం వహించాడు.

ఆంధ్రరాష్ట్రంలోని సాంస్కృతిక ఉద్యమ పత్రికగా 1998 నుండి 'తుర్పుకనుమ' మొదలైంది. ఆ ప్రతిక నిర్వహణలో మిగిలిన

ప్రాంతాల్లోని రీజినల్ జననాట్యమండలి బృందాలతో కలిసి భాగమైయ్యాడు. 'తుర్పుకనుమ'ను రెగ్యులర్‌గా తేవాలని తపన పడేవాడు. జననాట్యమండలి పాటల పుస్తకాలను ప్రచురించటానికి కూడా కామ్రేడ్ రమేష్ పాటలను సేకరించడానికి ఎంతో కృషి చేశాడు. ముఖ్యంగా ఏ.ఓ.బీ.లో వున్నప్పుడు అక్కడి కువీ పాటలతో పాటల పుస్తకాన్ని ప్రచురించడానికి, కువీ పాటల కేసెట్ తేవడానికి చేసిన కృషి ఎన్నదగినది.

2001లో దండకారణ్యంతో జరిగిన సీ.పీ.ఐ.(ఎమ్.ఎల్) (పీ.డబ్ల్యు) 9వ కాంగ్రెస్ జరిగిన సందర్భంలో జననాట్యమండలి కళాకారుల బృందంతో అక్కడికి వెళ్ళిన కామ్రేడ్ రమేష్ జననాట్యమండలి కళారూపాలతో అక్కడ అందరినీ విప్లవోత్సాహంలో ముంచెత్తాడు. ఆ తరువాత దండకారణ్యంలో వున్న సీ.ఎన్.ఎమ్. కళాకారులకి తర్ఫీదు ఇచ్చి, ఎన్నో మెలుకువలు నేర్పాడు. 2002లో జరిగిన 'అఖిల భారత సాంస్కృతిక కళాశాల'లో భాగమై వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులతో సాంస్కృతిక రంగ అనుభవాలను ఇచ్చి పుచ్చుకున్నాడు. ఆ కార్యశాలలో పార్టీ రూపొందించిన సాంస్కృతిక పేపర్‌పై జరిగిన చర్చలో భాగమై దాన్ని సుసంపన్నం చేయడానికి తన వంతు కృషి చేశాడు.

2004లో పార్టీ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు వెళ్ళిన కాలంలో బహిరంగ కార్యక్రమాల కోసం బహిరంగమయిన కామ్రేడ్ రమేష్ ఆనాటి నుండి అదే రూపంలో కృషి చేస్తున్నాడు. చర్చల సమయంలో ఇతర సాంస్కృతిక సంస్థలతో కలిసి లీగల్ అవకాశాలను ఉపయోగించుకుని విప్లవ ప్రచారాన్ని రాష్ట్రం అంతటా చేయటానికి కృషి చేశాడు.

2005లో నిర్బంధం విరుచుకు పడిన తరువాత కూడా శత్రు నిర్బంధాన్ని, అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటు బహిరంగంగా వుంటూ తన కర్తవ్యాన్ని నిర్వహించాడు. ఎన్నోసార్లు ఎన్.ఐ.ఏ. దాడులు చేసినా వెనక్కి తగ్గలేదు. తుది శ్వాస వరకు అమరులపై పాటలు రాసి, పాడాడు. విప్లవ ప్రచారానికి దొరికిన ప్రతి సందర్భంలో పాటలు పాడాడు. మొత్తంగా కామ్రేడ్ రమేష్ 86కుపైగా పాటలు రాశాడు. వాటిలో 'మీ త్యాగం ఉన్నతమైనది/ అది హిమ శిఖరాల వంటిది', 'ఎర్రసేన దళందే జయం/ప్రజాసేన దళందే జయం' వంటి పాటలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. జననాట్యమండలి కృషిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంలో, ఆధునిక సాంకేతిక పద్ధతులలో నిక్షిప్తం చేయటంలో విశేష కృషి చేశాడు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో కామ్రేడ్ రమేష్ సాంస్కృతిక రంగంలో మరువలేని సేవలు అందించాడు. ఆ ఉద్యమంలో పాల్గొంటూ తెలంగాణా ప్రజల జీవన పరిస్థితుల గురించి, తెలంగాణా పై జరుగుతున్న దోపిడీ పీడనల గురించి కామ్రేడ్ రమేష్ అనేక పాటలు అల్లాడు. తెలంగాణలో వున్న జానపద కళాకారులను పెద్ద ఎత్తున ముందుకు తీసుకునిరావటంలో కామ్రేడ్ రమేష్ కృషి ఎంతో వుంది.

అన్నింటికీ మించి జననాట్యమండలి ఏర్పడి 50సం॥ పూర్తి కావస్తున్న సందర్భంలో త్వరలో విడుదల కానున్న జననాట్యమండలి చరిత్ర రచనలో కామ్రేడ్ రమేష్ కృషి అమూల్యమైనది. 50 ఏళ్ళుగా జననాట్యమండలి కృషిలోని ముఖ్యమైన ప్రదర్శనల్ని, రచనల్ని, ఆడియోలు, వీడియోల్ని భద్రపరిచి చరిత్ర రచనకు అందించాడు. జననాట్యమండలి కళాకారుల అమూల్యమైన అనుభవాలను, అభిప్రాయాలను చరిత్ర రచనలో నిక్షిప్తం అయ్యేలా అందించాడు. జననాట్యమండలి చరిత్ర వెలుగు చూడాలని ఎంతో తపించాడు. జననాట్యమండలి అమరుల చరిత్రల్ని సేకరించి పుస్తకంగా తేవాలని కృషి చేశాడు. కానీ, ఇవి ఇంకా వెలుగు చూడక ముందే తను అందరినీ వదిలి వెళ్ళిపోయాడు. అమరుల సరసన చరిత్రలో నిలిచిపోయాడు.

కామ్రేడ్ రమేష్ వ్యక్తిగత జీవితాన్ని చూస్తే 1983లో జననాట్యమండలి కళాకారిణి కామ్రేడ్ కుమరి, కామ్రేడ్ రమేష్‌లు వివాహం చేసుకున్నారు. ఇద్దరూ కూడా అన్యోన్యంగా వుంటూ సాంస్కృతిక రంగంలో సహ యోధులుగా, సహచరులుగా వుంటూ తమ కర్తవ్యాలను నిర్వహించారు. 1996లో సెరెబ్రల్ మలేరియా జ్వరం వచ్చి కామ్రేడ్ కుమారి అమరురాలయ్యింది. చనిపోయే ముందు కామ్రేడ్ కుమారి చేతిలో చేయి వేసి చివరి వరకూ విప్లవోద్యమంలో కొనసాగుతానని ఇచ్చిన మాటను రమేష్ నిలబెట్టుకున్నాడు. కామ్రేడ్ కుమారి అమరత్వం తన గుండెని పిండేసినా పట్టుదలగా ముందుకే సాగాడు. తన కర్తవ్యాన్ని నెరవేరుస్తున్న క్రమంలో పరిచయం అయిన కామ్రేడ్ జ్యోతితో పార్టీ అంగీకారంతో కామ్రేడ్ రమేష్ వివాహం 2002లో జరిగింది. ఆ ఇద్దరూ కూడా ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ, సహకరించుకుంటూ పార్టీ తమకి అప్పగించిన బాధ్యతల్ని నెరవేర్చడానికి కృషి చేశారు. ఆ క్రమంలోనే అనారోగ్యానికి గురై పోస్ట్‌కరోనా సమస్యతో ఊపిరి తిత్తుల సమస్య వచ్చి గుండె ఆగి అమరుడయ్యాడు. కామ్రేడ్ రమేష్ మరణం సాంస్కృతిక రంగానికి తీరని లోటు. రమేష్ జీవిత భాగస్వామి జ్యోతికి, సాంస్కృతిక కళాకారులకి, సన్నిహితులకి, శ్రేయోభిలాషులకి, పార్టీ శ్రేణులకి ఇది దుఃఖాన్ని కలిగించింది. అలుపెరుగని సాంస్కృతిక యోధునికి 'క్రాంతి' తలవంచి వినమ్రంగా జోహార్లు చెపుతుంది.

విప్లవ కళారంగంలో వుండి పెడ తోవ పట్టిన వారికి భిన్నంగా కామ్రేడ్ రమేష్ విప్లవం పట్ల మొక్కవోని విశ్వాసంతో, ప్రజల విముక్తి పట్ల ఎనలేని నమ్మకంతో చివరి వరకూ నిజమైన ప్రజా కళాకారునిగా కొనసాగాడు. కామ్రేడ్ రమేష్ మరణం విప్లవ సాంస్కృతిక రంగానికి ఎనలేని లోటుని కలిగించింది. అయితే కామ్రేడ్ రమేష్ చేసిన కృషి ఎల్లకాలం విప్లవ సాంస్కృతిక రంగానికి ఒక సజీవ శక్తిగా వుంటుంది. ఈ కృషిని మరింత ముందుకు తీసుకు వెళ్ళడమే నేటి కర్తవ్యం, అదే కామ్రేడ్ రమేష్‌కి అసలైన నివాళి.

జోహార్ కామ్రేడ్ దప్పు రమేష్.

# సుబ్బారావు పాణిగ్రాహి వారసుడు, అలుపెరుగని 4దశాబ్దాల విప్లవ సాంస్కృతిక సేనాని కామ్రేడ్ డప్పు రమేష్‌కు జోహార్లు.

నక్సల్బరీ రాజకీయాలని దేశం నలుదిశలా వెదజల్లి సాంస్కృతిక సేద్యం చేసిన కృషీవలుడు. 50 ఏళ్ళ జననాట్యమండలి ప్రయాణంలో భాగమై 40 ఏళ్ళుగా జననాట్యమండలి చరిత్రలో తనదైన శైలినీ, బాణీని నమోదు చేసిన విశిష్ట కళాకారుడు. పల్లె పల్లె తిరిగి ప్రజల గుండె చప్పుళ్ళు విని దేశంలోని మహానగరాల్లో, పట్టణాల్లో, గ్రామల్లో, కొండకోనల్లో జనం గుండె చప్పుళ్ళు వినండి అని డప్పుల దరువులు మోగిస్తూ ప్రజల మనసులో విప్లవ భేరిని మోగించినవాడు. తను డప్పు వాయిస్తూ పాట పాడటమే కాకుండా, తోటి కళాకారుల పాటలకి డప్పు దరువుతో జీవం పోస్తూ, హాఁ.... హాఁ.... అంటూ వూతం యిస్తూ జననాట్యమండలి ప్రోగ్రాంను మొదటి నుండి చివరి వరకు నడిపించిన గుండె చప్పుడు. పూలలో దారంలా ప్రతి పాటలో డప్పు దరువులతో లీనమై అద్భుతమైన ప్రతిభని చూపిన వాయిద్యకారుడు. నిత్యం తన శరీరంలో భాగమైన డప్పు, తనకి ఇంటి పేరులాగా అయ్యి 'డప్పు రమేష్'గా చిరకాలం అందరి హృదయాల్లో, చరిత్రలో నిలిచిపోయాడు.



కామ్రేడ్ రమేష్ గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అంగలకుర్తి గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబంలో పుట్టిన నిప్పురవ్వ. చినప్పటి నుండి సంగీతాన్ని ఇష్టపడే రమేష్ చర్చిలో పాటలు పాడుతూ, వాయిద్యాలు వాయించాడు. 1980-81లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు రమేష్‌కి జననాట్యమండలి, రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ పరిచయమ్యాయి. చిన్నతనం నుండి దళితుల చితికిన బతుకుల్ని, పీడక కులాల దోపిడీ దౌర్జన్యాలని చూసి లోలోన రగులుతున్న రమేష్‌కి రాడికల్ల రాజకీయాలలో విముక్తి మార్గం కనిపించింది. ప్రజల్ని మతం మత్తులో ముంచే సంగీతాన్ని వ్యతిరేకించి ప్రజలల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించే పోరు పాటలు పాడుతూ ఎర్రజెండాని గుండెకి హత్తుకున్నాడు. నూనూగు మీసాల వయసు నుండి ఆఖరి శ్వాస వరకు నలభైఏళ్ళ సుదీర్ఘ జీవితంలో ఎన్నో ఒడిదుడుకుల్ని, నిర్బంధాల్ని, కష్టాల్ని చవి చూసినా విప్లవోద్యమాన్ని వీడలేదు. విప్లవకర సాంస్కృతికోద్యమానికే అంకితమై జీవించాడు.

కామ్రేడ్ రమేష్ కాలేజీలో విద్యార్థుల సమస్యలపై ఆర్.ఎస్.యూ. ఆధ్వర్యంలో జరిగే ఆందళనా కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. జననాట్యమండలి తెనాలి బృందం ఏర్పడినప్పుడు రమేష్ అందులో భాగమయ్యాడు. విప్లవ రాజకీయాల ప్రచారంలో పాలు పంచుకుంటూ గ్రామాలకి తరలండి క్యాంపెయిన్‌లో పాటయ్యి, డప్పు దరువై ప్రజలని కలిసి విముక్తి మార్గాన్ని చాటాడు. ఆ విప్లవ రాజకీయాలకే తనని అంకితం చేసుకుంటూ డిగ్రీ 3వ సం॥లో చదువును విడిచిపెట్టి పూర్తికాలం కార్యకర్తగా మారాడు. నెల్లూరులో జరిగిన జననాట్యమండలి రాష్ట్ర 2వ శిక్షణా శిబిరంలో విద్యార్థిగా హాజరయ్యి ఎంతో శ్రద్ధగా నేర్చుకున్నాడు.

1983 నుంచి జననాట్యమండలి గుంటూరు జిల్లా బృందంలో వున్నాడు. ఈ బృందాన్ని అమరుడు కామ్రేడ్ సూర్యంగారు (చింతల వెంకటస్వామి) తన రాజకీయ నిర్దేశకత్వంలో ఎంతో క్రమశిక్షణతో, సృజనాత్మకంగా వేలుపట్టి నడిపించారు. ఆ బృందానికి కామ్రేడ్ రాజన్న (యేసు) బాధ్యుడిగా వుండి ఎంతో విప్లవ స్ఫూర్తితో, సమిష్టి చైతన్యంతో బృందాన్ని నడిపిస్తూ పల్లె పల్లెనా విప్లవ రాజకీయాలని మోసుకెళ్ళిన రథ సారథి అయ్యాడు. ఆ బృందంలో రమేష్‌తో పాటు అమరుడు దివాకర్, అమరురాలు కుమారి సభ్యులయ్యారు. కామ్రేడ్ రాజన్న, దివాకర్, కుమారి

(తరువాయి 42వ పేజీలో.....)